ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

31-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 269 పేజీలు: 16 వెల: 6.50




మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు టీమిండియా

# రూ. 5,265 కోట్ల నష్టం

- ప్రాథమిక అంచనాయే ఇంత అధికం..
- మొంథా తుఫాన్ వల్ల వివిధ రంగాల నష్టాన్ని వివరించిన సిఎం చంద్రబాబు
- టెక్నాలజీ సాయంతో ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించాం
- శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుఫాన్‌ను అంచనా వేశాం
- మొదటి రోజునే పరిస్థితిని చక్కదిద్దాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సిఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్ల ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్‌లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సిసి టీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నా మని తెలిపారు.రాష్ట్రంలో తుఫాను,అనంతర పరిస్థితులపై సిఎం చంద్రబాబు గురువారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం (ఆర్టీజిఎస్) ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుఫాన్ నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ

| వివిధ రంగాలకు నష్టం | (రూ. కోట్లలో) |
|---|---|
| వ్యవసాయం | 829 |
| హార్టికల్చర్ | 39 |
| మత్స్యరంగం | 1,270 |
| ఆర్అండ్‌బీ | 2,079 |
| నీటిపారుదలశాఖ | 207 |



35 మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని సిఎం వెల్లడించారు.
నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. ఈతుఫాన్‌వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చుని సిఎం అన్నారు. మొంథా తుఫాన్ బీభత్సాన్ని >>2



## సుప్రీం కొత్త సిజెగా జస్టిస్ సూర్యకాంత్

### రాష్ట్రపతి ముర్ము ఆమోదం

### నవంబరు 24న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నవంబరు 23న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలోనే ఈ నియామకం జరిగింది. కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నవంబరు 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈమేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని కేంద న్యాయ >>2

## ప్రతి రైతును ఆదుకొంటాం

### యుద్ధ ప్రాతిపదికన పంట పరిహారం చెల్లింపు

### 1.16 లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం

### దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు

### పంట నష్టాన్ని పరిశీలించిన డి.సిఎం పవన్



**విజయవాడ, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.38 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, ఇందులో ఒక్క కృష్ణా జిల్లాలోనే 46వేల హెక్టార్లలో నష్టం కలిగిందనీచెప్పారు. ఈజిల్లాలో దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలోని కోడూరులో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నేలకొరిగిన వరి పంట పొలాలను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి దెబ్బ తిన్న వరి పొలాలను పరిశీలించారు. మోకాలు లోతు నీటిలో దిగి పంట నష్టాన్ని >>2



## ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

### చైనాపై సుంకాలు 10శాతం తగ్గింపు

### ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు

**బుసాన్(దక్షిణకొరియా), అక్టోబరు 30:** దక్షిణ కొరియాలోని బుసాన్ వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటలపాటు సాగిన చర్చల్లో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. సమావేశం అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ... చైనాపై టారిఫ్ లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. "జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగింది. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి పదార్థాల రవాణాను అరికట్టేందుకు చైనా అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారు. ఆ నమ్మకంతోనే చైనాపై ఉన్న 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌లను 10 శాతానికి తగ్గిస్తున్నా"అని ఆయన తెలిపారు. దీంతో చైనాపై ఉన్న సుంకాలు 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గనున్నాయని ట్రంప్ వివరించారు. అదే సమయంలో అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా వెంటనే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ తెలిపారు. ఇది అమెరికా రైతులకు పెద్ద ఊరట కలిగించే అంశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య రేర్‌ఎర్త్ >>2

# కల్తీ నెయ్యి కేసులో భారీ కుట్ర!



### 2022లోనే కిలోకు రూ. 25 కమీషన్ డిమాండ్

### ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ఒప్పందంతో పెద్ద మొత్తంలో ముడుపులు

### సుబ్బారెడ్డి పిఎ సంచలన సమాచారం

**తిరుమల, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి సంబంధించి అవసరమైన నెయ్యిసరఫరాలో 2019వ సంవత్సరం నుండి 2024వరకు భారీగా కుట్రలు జరిగాయనేది సిఐబి సిట్ అధికారులు నిగ్గుతేల్చారు.అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కె బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్ధమైంది. అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే ఆ డైరీ నుండి కిలోకు 25రూపాయలు కమీషన్ ఇవ్వాలని అప్పటి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఎ)కడూరు చిన్న అప్పన్న డిమాండ్ చేశాడు. అయితే ఆ సంస్థ యాజమాన్యం నిరాకరించడంతో టిటిడి మార్కెటింగ్ కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణను అప్పన్న పిలిపించుకుని నెయ్యి సరఫరా చేస్తున్న బోలేబాబాడెయిరీ యాజమాన్యంతో సంప్రదించాడు. కానీ అనుకున్న విధంగా కమీషన్‌లకు మొగ్గుచూపలేదు. దీంతో ఆ డైరీపై అనర్హత వేటువేసేలా జిఎంపై అప్పన్న ఒత్తిడి చేశాడు. అప్పన్న ఒత్తిడితో బోలేబాబా కాంట్రాక్ట్ రద్దయ్యి నెల్లూరు జిల్లాలోని ప్రీమియర్ అగ్రిఫుడ్స్ యాజమాన్యం తెరపైకి వచ్చారు. దీంతో కిలో నెయ్యి సరఫరాకు 138 రూపాయలు ఎక్కువగా టెండర్ దక్కించుకుని అప్పన్నకు 50లక్షలు రూపాయలు ముడుపులుగా ఇచ్చిందని సిట్ అధికారులు ఆధారాలతో తేల్చారు. 50లక్షలు ఆయన నుండి ఎవరికి చేరిందనేది ఇప్పుడు టిటిడి వర్గాల నుండి రావాల్సిన సమాధానం. బుధవారం రాత్రి అప్పన్నను రిమాండ్‌కు పంపేముందు ఈ కీలక వాంగ్మూలం రాబట్టారని ఓ పోలీస్ అధికారి సమాచారం. ఇప్పుడు కీలకంగా కల్తీనెయ్యి సరఫరాలో భారీగా కుట్రలు జరిగాయని సిట్ కోర్టుకు సమర్పించిన ఆధారాల్లో పేర్కొంది. వ్యూహాత్మకంగా ఒక పథకం ప్రకారమే నెయ్యిసరఫరాలో కల్తీకూడా జరిగిందనేది సిట్ ఆధారాలు రాబట్టింది. ఇప్పుడు అప్పన్న నుండి రాబట్టిన సమాచారంతో త్వరలోనే టిటిడిలో కొందరు అధికారులు అరెస్టుకానున్నారనేది గుప్పుమంటోంది.
గత ఐదేళ్లలో టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో పాత్రధారులను అరెస్ట్ చేసిన సిబిఐసిట్ తాజాగా సూత్రధారులైన రాజకీయనేతల అరెస్టుకు రంగం సిద్ధంచేసుకొంటోంది. ఈ కేసులో టిటిడి మాజీ ఛైర్మన్ ,రాజ్యసభసభ్యుడు వైవి సుబ్బారెడ్డిని త్వరలోనే విచారణ చేసే అవకాశం ఉంది.ఆయన పిఎను అరెస్ట్‌చేసిన సిట్ అధికారులు నెల్లూరు ఎసిబి కోర్టులో ఎ 24గా ప్రవేశపెట్టారు. గురువారం ఎసిబి న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించారు.ఆ తరువాత ఇప్పుడు ఏం జరగనుందనేది ఉత్కంఠే.గత పదినెలలుగా తీవ్రస్థాయిలో దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు టిటిడికి నెయ్యిసరఫరాకు టెండర్లలో పాల్గొన్న విధానం, ఆపై స్వచ్ఛమైన ఆవునెయ్యిసరఫరా చేయాల్సి ఉండగా పలురకాల నూనెలు కల్తీచేసి పంపడం వంటివి వెలుగుచూశాయి. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరా చేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు >>2



సంగం ఆనకట్ట షట్టర్ల పైన ఆగిపోయిన ఇసుక బోటు

## సంగం బ్యారేజ్‌కు తప్పిన ముప్పు

### చాకచక్యంగా మూడో పడవను ఒడ్డుకుచేర్చిన యంత్రాగం

### కలెక్టర్, ఎస్‌పి కృషిని అభినందించిన మంత్రి లోకేష్

**సంగం (నెల్లూరు), అక్టోబరు 30, ప్రభాతవార్త :** జిల్లాకలెక్టర్ చొరవతో సంగం బ్యారేజికి పెద్ద ముప్పు తప్పింది. సంగం బ్యారేజి వద్దకు లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువు వున్న ఇసుక బోటు సంగం ఆనకట్ట వద్దకు వచ్చి షట్టర్లపైన ఆగిపోయింది. అదే ఆబోటు బ్యారేజిని నీటి వేగంలో వెళ్లి ఢీకొని వుంటే బ్యారేజికి పెద్ద ప్రమాదం జరిగింది ఉండేది. స్దానికులు సంగం ఆనకట్ట షట్టర్లపై ఆగిపోయిన విషయాన్ని అధికారులకు తెలియజేయడంతో మండల స్థాయి అధికారులు వెంటనే జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకి,జిల్లా ఎస్‌పి అజితా వెజండ్లకు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే స్పందించి సంగం బ్యారేజి వద్దకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన చర్యలుతీసుకొని ఎన్‌డిఆర్ఎఫ్,ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను కృష్ణపట్నం పోర్టు గస్తీబృందాన్ని రంగంలోకి దింపారు. 30 టన్నుల బోటును ఒడ్డుకు చేర్చడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ కృషికి ప్రతి ఒక్కరు హ్యాట్సాప్ అన్నారు.

**విద్యాశాఖ మంత్రి లోకేశ్ జిల్లా కలెక్టర్‌కి అభినందనలు**

సంగం బ్యారేజి వద్ద లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువున్న ఇసుక బోటు గేట్లు వరకు రాకుండా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, >>2

## 'పోక్సో' కేసులో 20 యేళ్ల జైలు



నిందితుడు నరేంద్రరెడ్డి

**చిత్తూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసం చేసి పలుమార్లు అత్యాచారంచేసిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10వేల రూపాయల జరిమానాను విధిస్తూ గురువారం చిత్తూరు ఫోక్సో కోర్టు తీర్పువెలువరించింది. పిటిఎం మండలం మద్దయ్యగారిపల్లికి చెందిన పూలా నరేంద్ర రెడ్డి(31) పిటిఎం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని తాను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించాడు. 29 నవంబరు 2023 కంటే ముందే పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికపై పలుమార్లు లైంగికంగా దాడిచేశాడు. ఆపై పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికను పెళ్లి చేసుకోవడం కాదని తేల్చి చెప్పడంతో ఆ మైనర్ బాలిక తాను మోసపోయానని గ్రహించి తండ్రితో కలిసి పిటిఎం పోలీస్ స్టేషన్‌కు వచ్చి 29 నవంబర్ 2023న ఫిర్యాదు చేసింది. అప్పట్లో మదనపల్లి డిఎస్పీ >>2



## ప్రకాశం బ్యారేజ్‌కి పోటెత్తిన వరద

### పరిస్థితిని పరిశీలించిన మంత్రి నిమ్మల

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటితో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకు వరద పోటెత్తింది. గురువారం బ్యారేజీకు 4.20 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉన్నతాధికారులు జారీ చేశారు. అయితే గురువారం సాయంత్రానికి బ్యారేజీ వద్ద వరద నీరు మరింత వచ్చి చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కులకు వరద నీరు చేరే అవకాశం ఉందని అంటున్నారు.పులిచింతల ప్రాజెక్ట్ నుంచి 4 లక్షల 90 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కిందికి విడుదల చేశారు. మరో వైపు తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు, కీసర, వైరా, కట్టలేరు ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణనదిలోకి వచ్చి చేరింది. ఇలా రెండు వైపుల నుంచి వస్తున్న వరద నీటితో ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. ఈ వరద నీటిని కిందికి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహకాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే మొంథా తుపాన్ కారణంగా.. కృష్ణనది పరివాహక ప్రాంతంలోని పలు ప్రాంతాలు వర్షపు >>2

## ప్రతి నెల, ప్రతి నియోజకవర్గంలో ఇక జాబ్ మేళాలు

### శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధ్రువపత్రాల జారీ

### నైపుణ్యాభివృద్ధిపై సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్ తదితరులు

**విజయవాడ అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సిఎం ఆదేశించారు.
నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సిఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.
ఈ సమావేశంలో క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని..స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా... నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయఅంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వంనుంచి ఏలబ్ది పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా నైపుణ్యం పోర్టల్ తీర్చిద్దాలన్నారు. అభ్యర్థులు ఏరంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలని కోరుకుంటున్నారో... ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని >>2



## ముంబయిలో 20 మంది చిన్నారుల కిడ్నాప్ కలకలం

### పోలీస్ కాల్పుల్లో కిడ్నాపర్ హతం

**ముంబయి, అక్టోబరు 30:** దేశ ఆర్థికరాజధాని ముంబయిలో గురువారం ఒక వ్యక్తి సుమారు 20 మంది పిల్లలను స్టూడియోలో నిర్బంధించిన కిడ్నాప్ ఘటన తీవ్ర కలకలం రేపింది. తన డిమాండ్ల కోసం కొందరితో మాట్లాడాలంటూ వీడియో రిలీజ్ చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఆ వ్యక్తి మరణించాడు. >>2

## కేబినెట్ సమావేశం వాయిదా 2లో

## ఛాత్ పూజకు యునెస్కో గుర్తింపు తెస్తాం: ప్రధాని మోడీ 5లో



గురువారం నారా రోహిత్ వివాహానికి హాజరైన సిఎం చంద్రబాబు దంపతులు

# కేబినెట్ సమావేశం వాయిదా

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి కేబినెట్ సమావేశం వాయిదా పడింది. నవంబరు 7 జరుగవలసిన కేబినెట్ భేటీని నవంబరు 10వ తేదీన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు 10వ తేదీకి కేబినెట్ సమావేశం వాయిదా వేస్తూ సిఎస్ కార్యాలయం నోట్ విడుదల చేసింది. మంత్రివర్గ సమావేశం నిర్వహణకు సంబంధించిన మార్పులను గమనించాల్సిందిగా అన్ని శాఖల కార్యదర్శులకు సూచనలు చేసింది. విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల సదస్సుపై మంత్రి వర్గం చర్చించనుంది.

## రోహిత్ పెళ్లికి హాజరైన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**హైదరాబాద్:** గురువారం రాత్రి కుటుంబంతో కలిసి సోదరుడి కుమారుడైన నారా రోహిత్ వివాహ వేడుకకు సిఎం చంద్రబాబు దంపతులు,మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని ద వెన్యూ కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించారు.



భారీ వర్షాలకు నేలకొరిగిన బొప్పాయి చెట్లు

# 5,265 కోట్ల నష్టం

>> ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఓ పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు.గతంలో గుండ్లకమ్మ, పులిచింతలగేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతిని ధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసిం చారు. వారందరికీ అభినందనలు తెలిపారు. టెక్నాలజీ సాయంతో తుఫాన్ ప్రభావంతో కలిగే నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేశాయన్నారు. మొదటి రోజునే పరిస్థితులను చాలా వరకూ చక్కదిద్దాంఅన్నారు. ఎప్పటికప్పుడు తుఫాన్‌పై సమీక్షలు నిర్వహించామన్నారు. అంతర్వేది దగ్గర తీరందాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయిఅన్నారు. శాటి లైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుఫాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. ప్రిపరేషన్, ముందస్తు ప్రణాళికలవల్ల ప్రకృతి వైపరీత్య నష్టాన్ని బాగా తగ్గించామని, వర్షాలు, గాలుల తీవ్రతను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకూ కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందన్నారు. తుఫాను ప్రభావం ఉన్న అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ వినియోగించి నష్టాలను తగ్గించగలిగామన్నారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఎక్కడెక్కడ ప్రవాహాలు పెద్ద ఎత్తున వస్తాయి అనేది అంచనా వేసి ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుఫాన్ కారణంగా దాదాపు రూ.5,265 కోట్ల మేర నష్టం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా, రహదారులు రూ.2079 కోట్లు, విద్యుత్, జలవనరుల విభాగం లో రూ.207 కోట్లు నష్టం జరిగిందన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకు పోయినా పట్టించుకోలేదన్నారు. తుఫాన్ నష్టాలను పూర్తి స్థాయిలో అంచనా వేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. రియల్ టైమ్ లోనే డేటా లేక్ ద్వారా సమాచారం విశ్లేషించి త్వరగా నిర్ణయాలు తీసుకోగలిగా మన్నారు. తుపాను నష్టం తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులుకూడా క్షేత్రస్థాయిలో పర్య టించి ప్రజలకు భరోసా ఇచ్చారు. వారందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను అన్నారు. టెక్నాలజీ వినియోగించి పంట నష్టాలు, ముంపు ప్రాంతాలు తదితర అంశాలను కూడా గుర్తిస్తాం. కాకినాడలో ఈ తుఫాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సిఎం చంద్రబాబు వివరించారు. వారంరోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామ న్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని, అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు.

# కల్తీ నెయ్యి కేసులో భారీ కుట్ర!

>> ఫిర్యాదు చేయడం విదితమే. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి గత ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది గతంలోనే సిట్‌కు అందిన సమాచారం. ఈ పాపంలో ఇదివరకు ఎఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కె బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావ్డాలతోబాటు 15మందివరకు ఉద్యోగులను అరెస్టుచేసిన విషయం విదితమే. ఈ కేసుపై పూర్తిస్థాయిలో నివేదకలు సిబిఐ చీఫ్ సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో తిరిగి దర్యాప్తు ప్రారంభించింది. కల్తీనెయ్యికి సహకరించిన సూత్రధారులను తేల్చాలని ఆదేశించడంతో మళ్లీ రెండురోజులుగా సిబిఐ అధికారులు తిరుపతికి చేరుకుని విచారణ వేగంచేశారు. సిట్ అదుపులో మరో ఐదుమంది టిటిడి ఉద్యోగులు ఉండటం,వారిని విచారణ చేస్తున్నారు.

**ఇక 'మాజీ'ల విచారణ,అరెస్ట్ !**

టిటిడి లడ్డూలకు కల్తీనెయ్యి పెద్దమొత్తంలో సరఫరాచేసిన పాపంలో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. ఇప్పుడు ఆ సమాచారం మేరకు ఢిల్లీ, విశాఖపట్నం,విజయవాడ సిబిఐ అధికారులు డిఎస్పీ స్థాయి అధికారులు ,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావుతో కలసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో రెండవసారి విచారణ చేస్తున్నారు. నెయ్యి కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై ఉన్న నివేదికలతో పోల్చుకుంటున్నారు. ఇప్పుడు అన్నికోణాల్లోనూ సిద్ధమైన సిట్ తాజా అప్పన్న అరెస్ట్‌తో ఇక కీలకమైన గత టిటిడి ధర్మకర్తలమండలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను,టిటిడిలో గతంలో పనిచేసిన ఓ అధికారిని, కొనుగోళ్ల కమిటీలో ఉన్న అధికారులను అరెస్ట్‌చేసేందుకు రంగం సిద్ధమవుతోందనేది సమాచారం. నోటీసులు ఇచ్చి ఈ వారంలో విచారణకు పిలవనున్నారని తెలుస్తోంది. మరీ రానున్న రోజుల్లో మాజీలు అరెస్ట్, కొందరు టిటిడి అధికారుల అరెస్ట్ తప్పదనేది స్పష్టమవుతోంది.

# ప్రతి రైతును ఆదుకొంటాం

>> తెలుసుకున్నారు.ఇతర పంటలను, ధ్వంసమై రోడ్లు,పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు.పంట నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్‌తో నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని పవన్ కళ్యాణ్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పవన్‌కు తమ గోడు విన్పించారు. తడిసిన ధాన్యం,రంగు మారిన ధాన్యం,కొనుగోలు చేయాలని కోరారు.ఇటువంటి ప్రకృతి విపత్తుల సమయంలో కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి కౌలు రైతులకు సాయం అందేలా చూడాలని వేడుకున్నారు. రెండు మూడు రోజుల్లో పంట నష్టం అంచనాలు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని పవన్‌కి కలెక్టర్ బాలాజీ వివరించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం...ఎవరూ ఆందోళన చెందకూడదని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అయితే, ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామని డిప్యూటీ సిఎం పవన్ తెలిపారు. ప్రతి జిల్లా కలెక్టర్,ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నాం. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాం. ఇళ్ళకు వెళ్ళే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ అన్నారు.. మండలి బుద్ధప్రసాద్ చెప్పిన సమస్యలు పరిష్కరిస్తాం. ఆక్వా రైతులు ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. సిఎంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తాం. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదన తెలుసుకున్నారు. అనంతరం కృష్ణా జిల్లా అధికారులు అవనిగడ్డలో తుపాను నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన పరిశీలించారు. ఈసందర్భంగా పవన్ మాట్లాడుతూ 'ప్రభుత్వం ముందస్తు సన్నద్ధత మూలంగా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం. పక్కా ప్రణాళికతో నష్టం తీవ్రతను తగ్గించాం. సిఎం చంద్రబాబు ముందు ముందుచూపు కారణంగానే తగినన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. వీడియో కాన్ఫరెన్సులు, ఆర్టీజీఎస్ ద్వారా 24 గంటలు పరిస్థితులను పర్యవేక్షి స్తూ.. అటు యంత్రాంగాన్ని, ఇటు గ్రామ స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేశాం. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం. ఈ విపత్తులో కౌలు రైతులు కూడా నష్టపోయిన విషయం కూడా సిఎం దృష్టికి తీసుకువెళతాను అన్నారు. తుఫాన్ అనంతర ఉపశమన చర్యలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాం. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సుమారు 274 కిలోమీటర్లమేర రహదారులు దెబ్బతిన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. దెబ్బతిన్న అన్ని రోడ్లను శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించాం. పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతోపాటు అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో సూపర్ శానిటేషన్.. సూపర్ క్లోరినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. 1,583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కాగా, మొత్తం 21,055 మంది సిబ్బందిని పారిశుధ్య నిర్వహణకు వినియోగిస్తున్నాం. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఇబ్బంది ఏర్పటిన చోట్ల ప్రయత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం.

మొంథా ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస శిబిరాల్లో ఉన్న వారికి 25 కేజీల బియ్యాన్ని, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్ ప్యాకెట్, కేజీ ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, కెజి పంచదార కూడా కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. శిబిరాల్లో ఉన్న వారికి ఇళ్లకు వెళ్లే ముందే ఒక్కొక్కరికీ రూ. వెయ్యి చొప్పున ఇస్తున్నాం. తుపాను వల్ల సంభవించిన నష్టంపై ప్రాథమిక నివేదిక రాగానే కేంద్ర సహకారం కోరుతామన్నారు.

## జస్టిస్ సూర్యకాంత్

>> శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ గురువారం ఎక్స్‌లో పోస్టుచేశారు. జస్టిస్ సూర్య కాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నవంబరు 24న బాధ్యతల స్వీకరించనుండగా, 2027 ఫిబ్రవరి 9వరకు సిజెఐగా కొనసాగను న్నారు. నూతన సిజెగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 20 యేళ్ల జైలు

>> ఆధ్వర్యంలో ఈకేసు దర్యాప్తుచేసి చిత్తూరు ఫోక్సో కోర్టులో చార్జ్‌షీటుదాఖలుచేశారు. చిత్తూరు ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.శంకర్‌రావు ఈ కేసు విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు వెల్లడించారు. ఈకేసుకు సంబంధించి నింది తుడు పూలా నరేంద్రరెడ్డిపై నేరారోపణ నిజం కావడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి ఒక లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం తరపున చెల్లించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది.

## వారం - వర్జ్యం

31-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.10.00
ధనిష్ఠ సా.6.45
వర్జ్యం : రా.1.47-3.21
దు.ఉ.8.24-9.10, 2) మ.12.15-1.01
శుభసమయం:ఉ.10.30-11.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అమ్మకాలు, కొనుగోలు, చిట్‌ఫండ్ వ్యవహారాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** ఎదుటివారి మాట సావధానంగా ఆలకించండి. ఆర్థికాంశాలు అనుకూలం.

**మిథునం:** శాంతము వహించడం వలన అనేక లాభాలు కలుగుతాయి.

**కర్కాటకం :**మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది..

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. స్థలాలు కొనుగోలు.

**తుల :** ఇంటి యందు శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఉద్యోగులకు బదిలీలు.

**వృశ్చికం:**సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి

**ధనుస్సు:** పనులు అప్రయత్నంగా పూర్తి చేస్తారు. శుభవార్తలు.

**మకరం:** అందరిలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** తండ్రి ద్వారా ఆస్తి లాభం పొందుతారు. బంధువులకలయిక.

**మీనం :** ఆర్థిక స్థితిగతులు మెరుగైన దిశలో వుంటాయి. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రకాశం బ్యారేజ్‌కి పోటెత్తిన వరద

>> నీటిలో చిక్కుకుపోయాయి. ఆ జాబితాలో గ్రామాలు, పంట పొలాలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో బ్యారేజీ నుంచి దిగువకు నీటికి విడుదల చేసేందుకు ఉన్నతాధికారులతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇక బ్యారేజీ దిగువనున్న లంక గ్రామాల ప్రజలను అధికారులు ఇప్పటికే అప్రమత్తం చేశారు. కృష్ణా నదితోపాటు దాని ఉప నదులకు భారీ వరద నీరు వచ్చి చేరడంతో.. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని భారీ నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీవద్ద నదిలోని వరదనీటి ప్రవాహాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.కృష్ణా డెల్టా పరిధిలో అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షి స్తూ.. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని

# ప్రతి నియోజకవర్గంలో ఇక జాబ్ మేళాలు

>> సీఎం సూచించారు.'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలన్నారు. ఎపి ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఎపిలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ... అలాగా ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పున:శిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

>> (అరుదైన ఖనిజాలు) ఎగుమతులపై కూడా కీలక ఒప్పందం కుదిరింది. ఇకపై చైనా నుంచి అమెరికాకు ఈ అరుదైన ఖనిజాల సరఫరాలో ఎలాంటి ఆటంకం ఉండబోదని ట్రంప్ వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఈ ఎగుమతులు నిరంతరంగా సాగేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ భేటీ సందర్భంగా ట్రంప్, చైనా అధ్యక్షుడిపై ప్రశంసలు కురిపించారు. 'జిన్‌పింగ్ గొప్ప నాయకుడు. ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తా' అని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికాతో కలిసి పనిచేయడానికి చైనా అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో సందర్శించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జిన్‌పింగ్ కూడా అమెరికా పర్యటనకు రావచ్చని ఆయన చెప్పారు. ఈ భేటీతో ఇరు దేశాల మధ్య నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు కొంత సడలే అవకాశం కనిపిస్తోంది. ఇక ఫెంటనిల్ టారిఫ్‌ల తగ్గింపు, రేర్ ఎర్త్ ఎగుమతి ఒప్పందం, సోయాబీన్ కొనుగోళ్ల పునరుద్ధరణతో వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సిఎం దార్శనికతతో తప్పిన ముప్పు

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత మరోసారి నిజమైందని సిఎంవో వర్గాలు వెల్లడించాయి.ఆయన ఎంతో సమయస్ఫూర్తితో అమలులోకి తీసుకుని వచ్చిన టెక్నాలజీ సహాయంతో పెను ప్రమాదాలు తప్పాయి. విపత్తుల నిర్వహణలో డ్రోన్ల వినియోగం కీలకంగా మారింది. అధికార యంత్రాంగం బాధ్యతగా పనిచేస్తుంది. కృష్ణా నదిలో ఎగువ నుంచి కొట్టుకుని వస్తున్న బోటును గుర్తించి విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన స్పందించిన విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపక్ స్వయంగా ఎస్‌డిఆర్ఎఫ్ డ్రోన్ల బృందంతో సమన్వయం చేసుకుని పర్యవేక్షి ంచారు. డ్రోన్లతో తుమ్మలపాలెం వద్ద బోటుని గుర్తించి ఎస్‌డిఆర్ఎఫ్, గజ ఈతగాళ్ల సహాయంతో బోటును ఒడ్డుకు చేర్చి ప్రమాదం తప్పించారు. కృష్ణా నది వరద ఉధృతిలో ప్రకాశం బ్యారేజి గేట్ల దగ్గరకు వచ్చి ఉంటే పెనుముప్పు సంభవించేది.గత సంవత్సరం బుడమేరు వరదల్లో ప్రకాశం బ్యారేజి గేటులో చిక్కుకున్న బోటు తీయడానికి ఎనిమిది రోజులపాటు, అధికార యంత్రాంగం పడిన శ్రమ గుర్తు చేసుకున్నారు.

# చిన్నారుల కిడ్నాప్ కలకలం

>> మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈ సంఘటన జరిగింది. పోవై ప్రాంతంలోని ఆర్ఎ స్టూడియోలో యాక్టింగ్ క్లాసులు జరుగుతుంటాయి. కాగా, రోహిత్ ఆర్య అనే వ్యక్తి ఆ స్టూడియోలో పని చేస్తున్నాడు. అతడికి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నది. గత నాలుగు రోజులుగా రోహిత్ ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. దీంతో గురువారం ఉదయం సుమారు వంద మంది పిల్లలు ఆడిషన్ల కోసం ఆ స్టూడియోకు వచ్చారు. అయితే 80 మంది పిల్లలను అతడు బయటకు వెళ్లనిచ్చాడు. సుమారు 20 మంది పిల్లలను స్టూడియో లోపల ఉంచి నిర్బంధించాడు. దీంతో తమను కాపాడాలంటూ వారు హాహాకారాలు చేశారు. మరోవైపు రోహిత్ ఆర్య ఆ తర్వాత ఒక వీడియో క్లిప్ విడుదల చేశాడు. కొంత మంది వ్యక్తులతో మాట్లాడటం కోసమే పిల్లలను బందీలుగా ఉంచినట్లు తెలిపాడు. తనకు పెద్దగా ఆర్థిక డిమాండ్లు లేవని చెప్పాడు. తన డిమాండ్లు నైతికమైనవని అన్నాడు. పోలీసులు, అధికారులు దూకుడుగా వ్యవహరించవద్దని, తనను రెచ్చగొట్టవద్దని హెచ్చరించాడు. తన డిమాండ్లు నెరవేర్చకపోతే ఆ ప్రాంగణానికి నిప్పు పెడతానని, తనతో పాటు పిల్లలకు హాని జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. కాగా, పిల్లల కిడ్నాప్, నిర్బంధం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్టూడియో ముందు గుమిగూడారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. పిల్లలను కిడ్నాప్ చేసి నిర్బంధించిన రోహిత్ ఆర్యతో మాట్లాడారు. మరోవైపు పిల్లలందరినీ రక్షించి వారి కుటుంబాలకు అప్పగించిన పోలీసులు అరెస్టుచేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో కాల్పులు జరిపాడని, రక్షణ చర్యల్లో భాగంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో తీవ్ర గాయాలు అయిన రోహిత్‌ను ఆసుపత్రికి చేర్చారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. సంఘటనా స్థలంనుంచి ఒక ఎయిర్‌గన్, కొన్ని రసాయనాలు పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. అతడు ఎందుకు ఇలా చేశాడు అన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వ్యక్తి మానసికంగా స్థిరంగా లేడని వెల్లడించారు.

# రాష్ట్ర అధికారిక కార్యక్రమంగా భక్త కనకదాస జయంతి: మంత్రి సవిత

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భక్త కనకదాస జయంతిని రాష్ట్ర అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తామని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రెండు రోజుల్లో జారీ అవుతాయని మంత్రి సవిత తెలిపారు. వచ్చే నెల 8న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించనున్నామని, మంత్రి నారా లోకేష్ హాజరవుతారని చెప్పారు. సామాజిక వేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలోని అసమానతలపైన, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన బిసి వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసినట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గత ప్రభుత్వం బిసి వసతి గృహాలను గాలికి వదిలేసిందన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించక పోగా, కనీసం వసతి గృహాలకు మరమ్మతులు కూడా నిర్వహించలేదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తుందన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

# మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు టీమిండియా

**నవీముంబయి, అక్టోబరు 30:** మహిళల ప్రపంచకప్‌లో భారత్ మహిళా జట్టు ఎనిమిదిసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియాకు చెక్ పెడుతూ రికార్డు లక్ష్యాన్ని మరో ఓవర్ ఉండగానే గెలుపుసాధించింది. భారీ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో చెలరేగగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేశారు. ఆఖర్లో రీచా ఘోష్(26), అమన్‌జోత్ కౌర్(11 నాటౌట్) ఒత్తిడిలోనూ గొప్పగా ఆడటంతో వరల్డ్ కప్ నాకౌట్ చరిత్రలో టీమిండియా అత్యధిక లక్ష్యాన్ని చేదించింది. 5 వికెట్ల తేడాతో కంగారూలను ఓడించిన హర్మన్‌ప్రీత్ సేన ఆదివారం దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో తలపడనుంది. సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో ఫేవరెట్ భారత జట్టు గొప్ప పోరాటపటిమతో ఫైనల్ చేరింది. లీగ్ దశలో న్యూజిలాండ్‌పై భారీ విజయంతో సెమీస్ చేరిన టీమిండియా అదిరే ఆటతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. బౌలర్లు అదేపనిగా పరుగులు సమర్పించుకోవడంతో కంగారూ టీమ్ 339 పరుగుల కష్ట సాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔటయ్యింది. ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(24) దురదృష్టవశాత్తూ వికెట్ కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు క్రీజులో పాతుకుపోయి ప్రత్యర్థి బౌలర్లకు పరీక్ష పెట్టారు. రికార్డు లక్ష్యాన్ని కరిగించి రికార్డు నెలకొల్పింది టీమిండియా. ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా కంగారూలను కంగారెత్తించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 2017 సెమీఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేసింది.

## ప్రభుత్వ జీవోల గోప్యతపై హైకోర్టులో పిల్

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పలు జీవోలను బహిరంగపర్చకుండా గోప్యంగా ఉంచుతోందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. పిల్‌ను విచారించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.

# ఇక రాష్ట్ర పండుగగా సిపి బ్రౌన్ జయంతి

**అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్తబ్యూరో :** తెలుగు సూర్యుడుగా పేరుపొందిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సిపి బ్రౌన్) జయంతిని ఈ యేడాది నుండి ప్రతి నవంబరు 10 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విమలా శాంతి సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ, ఉమ్మిడిశెట్టి సాహితీ ట్రస్ట్, అనంతపురం జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, స్పందనఖి అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి,కవి సమ్మేళనం, మహాబోధి, వేమన విజ్ఞాన కేంద్రం, సాహిత్య భారతి, తెలుగు వెలుగు, తెలుగు భాషా పరిరక్షణ వేదిక, గుర్రం జాషువ సాహిత్య పీఠం మొదలైన సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు ఇంగ్లీషు, ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులు రచించి, వేమన పద్యాలను తొలిసారిగా వెలుగులోకి తెచ్చారు బ్రౌన్. కడపలో ఇప్పుడు ఉన్న సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఒకనాడు బ్రౌన్ నివసించిన స్థలం. ఆంగ్లేయుడు అయిన బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, ప్రాచీన తెలుగు గ్రంథాల రాత సేకరించి, సొంత జీతంలోంచి పండితులకు జీతాలిచ్చి, తాళపత్ర గ్రంథాలను పరిష్కరింపజేసి, ప్రచురించిన గొప్ప వ్యక్తి సిపి బ్రౌన్.1784లో పుట్టి, 1878లో మరణించిన బ్రౌన్ జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతైనా ప్రశంసనీయమని భాషా సాహిత్యవేత్తలు మెచ్చుకున్నారు.

# సంగం బ్యారేజ్‌కు తప్పిన ముప్పు

>> జిల్లా ఎస్‌పి అజితా వెజెండ్లని ఆయన అభినందించారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, ఎస్‌డిఆర్ఫ్ బృందాన్ని, పోలీసులను, ఇరిగేషన్, మండల స్థాయి అధికారులందరికి ప్రశంసలు దక్కాయి. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలను అభినందిస్తు ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, తహసిల్దారు సోమ్లానాయక్, వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. వారి సేవలను అభినందించారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అధికారులను అప్రమత్తం చేసి, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. మొత్తం 30 మంది చొప్పున ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు, 100 మంది పోలీసు సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంగా కృషి చేయడంతో పడవను సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగామని కలెక్టర్ వివరించారు. ప్రవాహ ధాటికి తీసుకురాలేకపోయిన మూడవ పడవను గురువారం ఉదయం చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతున్న సమయంలో 30 టన్నుల పడవ ప్రాజెక్టుకు తగిలితే సంగం బ్యారేజ్ ఉనికే ప్రశ్నార్థకమయ్యేదని కలెక్టర్ అన్నారు. అంతేకాకుండా 85 గేట్లతో 3,85,000 ఎకరాలు ఆయకట్టు భూములను సస్యశ్యామలం చేస్తున్న సంగం బ్యారేజ్‌కు ప్రమాదం జరిగి ఉంటే నీరు వృధాగా పోయి రాబోయే సీజన్ లో రైతులు నష్టపోయేవారన్నారు. అలాగే పొదలకూరు, సంగం గ్రామాలకు మధ్య రాకపోకలు స్తంభించేవని అన్నారు.

31-10Pg3fVS.qxd:31-10Pg3fVS.qxd 1/1/02 7:13 AM Page 1



# తిరుమల సమాచారం

## ఆరురకాల పత్రాలతో పుష్పయాగం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కార్తీకమాసంలో శ్రవణానక్షత్రాన జరిపే పుష్పయాగమహోత్సవం గురువారం మధ్యాహ్నం శాస్త్రోక్తంగా ఆలయంలో చేపట్టారు. సువాసనలు వెదజల్లే 16 రకాల పుష్పాలు, ఆరురకాల పత్రాలతో ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైభవం మరింత ఇనుమడింపజేసింది. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 4గంటల వరకు కల్యాణోత్సవమండపంలో మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి,రోజా,గన్నేరు, మల్లె,ముల్లెలు, కనకాంబరం,తామర, మానుసంపంగి, ఇతరపుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు,కదిరిపచ్చ పత్రాలతో ఉత్సవమూర్తులను అభిషేకించారు. వేదపండితులు రుగ్వేదం, యజుర్వేదం, కృష్ణవేదం, సామవేదం అధర్వణవేదాలను పఠిస్తుండగా 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్పించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్పనివేదన చేశారు. పుష్పయాగానికి 9టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. శ్రీవారి పుష్పయాగ మహోత్సవానికి పుష్పాలు సేకరించిన ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసన్‌ను అభినందించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం పాపవినాశనం మార్గంలోని ఉద్యానవనం నుండి పుష్పాలను భక్తితో ఊరేగింపుగా ఆలయంలోనికి చేర్చారు.

## నవంబర్ 2న ఉగ్ర శ్రీనివాసమూర్తి ఊరేగింపు

**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పవిత్రమైన ద్వాదశి ఘడియల్లో కైశికద్వాదశి ఉత్సవం తిరుమలలో అత్యంత వేడుకగా జరుగుతుంది. 2వతేదీ ఆదివారం వేకువజామున సూర్యోదయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయదేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగి స్తారు. భక్తులకు దర్శనం కల్పిస్తారు. వైష్ణవక్షేత్రాల్లో కైశికద్వాదశి అత్యంత పవిత్రమైనది. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయం నుండి వెలుపలకు వచ్చి ఊరేగింపు ఉంటుంది. మిగిలిన రోజుల్లో మలయప్పస్వామి ఉత్సవమూర్తులు ఊరేగిస్తారు.

## కపిలేశ్వర సన్నిధిలో చండీహోమం ఆరంభం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ప్రముఖ శైవాలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా గురువారం నుండి చండీహోమం చేపడుతున్నారు. ఆలయ అర్చకులు ఉదయం శాస్త్రోక్తంగా ఆలయంలో యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి,నివేదన ,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. నవంబర్ 7వతేదీ వరకు ఈ చండీహోమం జరగనుంది. సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు హోమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేషదీపారాధన చేపట్టారు. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఈ హోమంలో పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్రాల సమన్వయం వల్ల తుఫాన్ భారీ నష్టం తగ్గింది : ఎమ్మెల్యే సిఎం రమేశ్



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ను భారీ వర్షాలతో వణికించిన మొంథాతుఫాన్ ప్రభావాన్ని ముందుచూపుతో ప్రాణనష్టం జరగకుండా, భారీ నష్టం వాటిల్లకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేశారని బిజెపి ఎంఎల్ఎ సిఎం రమేశ్ తెలిపారు. తుఫాన్‌పై ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం, ప్రధాని మోదీ ,ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు సమన్వయంగా పర్యవేక్షించి భారీనష్టాన్ని తగ్గించగలిగారన్నారు. రాష్ట్రంలో అందరికీ మంచి జరుగుతుందని, బాధితులకు నష్టపరిహారం అందుతుందని తెలిపారు. గురువారం ఉదయం సిఎం రమేశ్ కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం: డ్రమ్స్‌శివమణి



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** "సినీనటుడు బాలకృష్ణ నటించిన అఖండ-2"చిత్రానికి నేపథ్య సంగీతం పూర్తిచేసిన తరువాత తిరుమలకు వచ్చానని సంగీత దర్శకుడు శివమణి తెలిపారు. ఏడుకొండలకు చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం సినీ సంగీత దర్శకుడు శివమణి కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## తిరుపతిలో ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ ర్యాలీ

**తిరుపతి,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశ ఉక్కుమనిషి,జాతినిర్మాత సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో బిజెపి నాయకులు ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరితో కలసి ఐక్యంగా కేంద్రప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ సంయుక్తంగా ఈ పాదయాత్ర ర్యాలీని చేపట్టింది. తిరుపతిలో జ్యోతిరావుపూలే విగ్రహం నుండి తుడ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈచారిత్ర ప్రయాణాన్ని చిం స్మరణీయంగా ప్రజలు భావించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేత జల్లిమధుసూదన్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథరెడ్డి, పొనగంటి భాస్కర్,వరప్రసాద్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు,సుబ్రమణ్యం యాదవ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు, కృష్ణ ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత



కృష్ణ ఉపనది ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందుతుంది..**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షి స్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీ శ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీ శ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

వాహనాల రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి కూడా ప్రణాళికలు ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీ శ వివరించారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీ శ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుందోని.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువున, దిగువున ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశామన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు 40లక్షలు ఆర్థికసాయం అందించిన వేమూరి కావేరి ట్రావెల్స్

**కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 30 ప్రభాతవార్త** ఈ నెల 24వ తేదీన చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటన బాధితులకు కావేరి ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు మంత్రి టి.జి భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో బస్సు దుర్ఘటనలో మరణించిన మరియు గాయపడిన వారికి చెక్కు రూపంలో మంత్రికి అందజేశారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

"ape-Procurement Tender Notice"

Tenders are invited from APEPDCL for supply of Cable, Manufacturing and supply of 8.0M/200 Kgs. WL PSCC Poles to Eluru Circle through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in. Phone No.: 0891-2582302, 303, 107. Email: cgm_pmm@apeasternpower.com

Advt-109 Sd/- Chief General Manager /P&MM

## ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ మొంథా చంద్రబాబు తెచ్చిన విపత్తు : జగన్



**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో తుపాను మొంథా చంద్రబాబు తెచ్చిన విపత్తు అని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. బుధవారం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన ఆయన గురువారం పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను వచ్చినందున దిగుబడులు బాగా తగ్గిపోతాయన్నారు. నేలకొరిగిన పంట తిరిగి నిలబడటం కష్టమవుతుంది తెలిపారు. 25 జిల్లాల్లో 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని జగన్ తెలిపారు. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లిందని..1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయన్నారు. రైతులకు పార్టీ పరంగా తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. రైతులకు టీడీపీ ప్రభుత్వం సాయం చేయడం లేదన్నారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇక్రాప్ చేసే వాళ్లమని గుర్తు చేశారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో పని చేసి.. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేదన్నారు. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండటం వల్ల 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలని జగన్ ప్రశ్నించారు.చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయని జగన్ లెక్క చెప్పారు. ఎన్ని విపత్తులు వచ్చినా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోలేదన్నారు. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇక్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్ల వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతు నుంచీ కొనుగోలు చేయలేదన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు యాభై వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదు.

## శ్రీశైలంలో టిటిడి వసతి సముదాయం



అనిల్‌సింఘాల్‌కు మెమొరాండం ఇస్తున్న శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు, టిటిడి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి

**రాజంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోనే ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం, అలాగే శక్తి పీఠం శ్రీశైలం లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం వసతి సముదాయం నిర్మించాలని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ ను కలిసి మెమొరాండం అందజేశారు. టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి రమేష్ నాయుడు గురువారం టిటిడి ఈవో ను కలిశారు. తిరుమల లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ సింఘాల్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మల్లికార్జున స్వామివారి వస్త్రము, ప్రసాదము అందజేశారు. అనంతరం దోర్నాల వద్ద భక్తులకు యాత్రికుల కోసం తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయము, డార్మెటరీ నిర్మించాలని, అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని కోరారు. అందుకు ఈఓ సానుకూలంగా స్పందించి చేస్తామని చెప్పడం జరిగిందనీ రమేష్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. టిటిడి తరఫున టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి ని వెళ్లి పరిశీలించి రావాలని సూచించినట్లు పేర్కొన్నారు.

BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డిఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-12-25) అనకపల్లి - భార్గవి ప్లాజా: PBV8SGL13871198, 13868837, 14107704, 14130697, 14319835, 14320855. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL13229396, 13858208, 13860058, 13924378, 14269763. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL13854488, 13868636, 14090117, 14109487, 14128357, 14185854, 14243365. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL12490693. బాపట్ల - జీ బీ సీ రోడ్; PLN3SGL14263442. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL13891765, 14069004. చిలకలూరిపేట్ - ఎన్‌టీఆర్ సెంటర్; PJU5SGL14313841. చీరాల - సంత బజార్; PEJ9SGL13910855, 13911318, 13981667, 13981359, 14090344, 14251724, 14285132. కడప - భాగ్యనగర్ కాలోనీ; PGA9SGL13942151. (11-12-25): ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL14332874. గుడివాడ - బీజీఎల్; P563SGL14256267, 14332682. గూడూర్; P5N7SGL11077555. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL13853488, 13892227, 14014432, 14177631, 14295358, 14285785, 14334253. గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL13929704. గుంటూర్ - కొత్తపేట; P73FSGL14116529, 14179445, 14332314. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL14203835. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL13930199. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL13966525, 14016371, 14058394, 14055238, 14178007, 14292421, 14335797. (12-12-25) కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL14069101, 14185345, 14286394, 14340455. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL13861954, 14068502. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL14057404, 14172159. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL13976138, 14041272, 14286670. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL14251586, 14275647, 14312168. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL14252065. నరసారావుపేట్ - అరుండేల్ పేట్; PEO2SGL13852828, 14171625, 14313916. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL14092705. నెల్లూర్ - బీజీఎల్; P468SGL13860272, 13944227, 14090220. (15-12-25) నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL13927994, 13964861, 14112444, 14242348. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL12994794, 13270526, 13873372, 13892369, 13930688, 13984733, 14028990, 14067896, 14112476, 14233365. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL11930110, 13887165, 13948462. పీలేరు - కడప రోడ్; PEG3SGL14270217. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL13843327, 14100128. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13841161, 13841781, 13874720, 13869563, 13930862, 13946056, 13968573, 14090806, 14127703, 14128332, 14128110, 14127947, 14243517, 14331829. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL14250031. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13893529, 13886689, 14014014, 14017567, 14049291, 14052909, 14089846, 14127123, 14172171, 14186833, 14200638, 14294793. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL13361051, 14051203, 14175484, 14207823, 14204088, 14220787, 14242102. (16-12-25) శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL14017694, 14312980. శృంగవరపు - కోటా; PBW6SGL13966704, 14251342, 14252712. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL13869696, 14112172, 14205357, 14228189, 14289821, 14313549. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL13877303, 13888718, 13886713, 14181463, 14245614, 14243015, 14338144. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL13981217. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL14243925. తిరుపతి - బీజీఎల్; P442SGL14097264, 14185539. తిరుపతి - కోర్లగుంట; PNB1SGL14136674. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL14118630, 14315552. (17-12-25) తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL14232814, 14220333. తుని - సినిమా రోడ్; PBW9SGL14001902, 14273150. విజయవాడ - అజిత్ సింఘ్ నగర్; PLB9SGL13984335, 13984943, 14246619, 14254196, 14278498. విజయవాడ - భవానీపురం; PMB1SGL14131830, 14183588, 14233559, 14265401. విజయవాడ - చిట్టీ నగర్; PMB3SGL13845738, 14031273, 14256387, 14312504. విజయవాడ - ఏలూర్ రోడ్; PMB2SGL12794290, 13995509, 14107925. విజయవాడ - గురు నానక్ కాలోనీ; PGH4SGL14293379. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL12853932, 12949652, 13237365, 14107923, 14111440, 14218689. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL13993506, 14056518. (18-12-25) విజయవాడ - రామవరపాడు; PMB5SGL13097094, 13890159, 14286014. విజయవాడ - సత్యనారాయణ్‌పురం; PMB4SGL14285417. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL13885961, 13908234, 13960590, 14330778. వైజాగ్ - బీజీఎల్; P408SGL13871062. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL13975248, 13985808, 14069825, 14070757, 14230900. వైజాగ్ - గోపాల్పట్నం; PB91SGL12552004, 12609386, 12689404, 13975722, 13979634, 14030732, 14091510, 14117765, 14130551, 14243541, 14267616. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL14228919, 14268214. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL13926891, 13999120, 14092571, 14242916. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL14138984, 14138173, 14136322, 14138264, 14180583, 14178131, 14311671. (19-12-25) వైజాగ్ - మధురవాడ; PI93SGL13891377, 13947716, 13966892, 13957326, 14132590, 14331141. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL14207253, 14324743, 14339426. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL13861117, 13961390, 13966819, 14013771, 14038557, 14218924. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL14031664, 14337506, 14333260, 14337952. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL14010599, 14071258, 14204482, 14254912, 14272846. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13945615, 14059025, 14078345, 14097101. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL13841027, 13862556, 13860436, 13871007, 13869935, 13928052, 13949856, 14111046, 14185499. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL13960083. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL14049400, 14173165.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## భూ సర్వే ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అప్పగిస్తున్నారని పిల్

### - కొట్టేసిన హైకోర్టు ధర్మాసనం

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భూముల సర్వేలో గ్రామ పంచాయితీ కార్యదర్శులను పక్కన పెడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పూర్తి భాధ్యతలు అప్పగిస్తున్నారంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. సర్వే చేసేటప్పుడు పంచాయితీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహకారం అందిస్తారని, పంచాయితీ కార్యదర్శులను పక్కన పెట్టలేదని రాష్ట్రప్రభుత్వం తరపున అదనపు ఏజీ ఇవన సాంబశివ ప్రతాప్ వాదనలు వినిపించారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పిల్‌ను కొట్టేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ,జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. బీ స్వామిత్వ పథకం కింద నిర్వహించే భూ సర్వేల విషయంలో ఈ ఏడాది సెప్టెంబరు 24న సవరించిన ప్రామాణిక నిరవ్వహణ విధానాలనున (ఎస్ఓపీ) తీసుకొచ్చారన్నారు.

## శాంతియుత అణుశక్తికి అండగా భారత్

### ఐక్యరాజ్యసమితిలో ఎంపి పురందేశ్వరి



**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతియుత అణుశక్తికి భారతదేశం అండగా నిలుస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి అన్నారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) నివేదికపై దేశం తరపున ఆమె మాట్లాడారు. అణు విజ్ఞానం,సాంకేతికతను శాంతియుతంగా, సురక్షితంగా వినియోగించుకోవడంలో ఐఏఈఏ పోషిస్తున్న కీలక పాత్రకు భారత్ తరపున మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. అణుశక్తి వల్ల బహుముఖ ప్రయోజనాలున్నాయని చెప్పారు. స్థిరమైన అభివృద్ధి, ప్రజారోగ్యం,వ్యవసాయం,నీటి నిర్వహణ వంటి రంగాల్లో ఇది కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అణ విద్యుత పరిశోధనల్లో భారతదేశం సాధించిన పురోగతి అసాధారణమైందని వివరించారు. భాగస్వామ్య దేశాలలో అణు నైపుణ్యాన్ని పంచుకోవడం ద్వారా ఐఏఈఏకి భారత్ సహకరిస్తోందన్నారు. ప్రజారోగ్య రంగంలో సాధించిన విజయాన్ని పురందేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం దేశీయంగా అభివృద్ధి చేసినసెల్ థెరపీ ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్ చికిత్సను అందు బాటులోకి తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. ఇది అణు పరిజ్ఞానం మాన వాళికి ఎంతగా ఉపయోగపడుతుందో చెప్పడానికి ఒక నిదర్శనమని అన్నారు. సామర్థ్య పెంపుదల, సాంకేతిక సహకారం వంటి కార్యక్రమాల ద్వారా భాగస్వామ్య దేశాలతో అణుపరిజ్ఞానాన్ని పంచుకుంటూ భారత్ నిరంతరం తోడ్పాటునందిస్తోందని పురందేశ్వరి వెల్లడించారు. శాంతియుత అణుశక్తి వినియోగంలో ప్రపంచదేశాలకు అండగా నిలుస్తామని పునరుద్ఘాటించారు.

## తుఫాన్ దెబ్బకు రాష్ట్రంలో 4,576 కి.మీ మేరకు ధ్వంసమైన రహదారులు

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 4,576 కి.మీ మేర ఆర్ అండ్ బీ రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రకాశం,బాపట్ల,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,కాకినాడ,నెల్లూరు,విశాఖపట్నం,అనకాపల్లి,పశ్చిమగోదావరి,కృష్ణా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో రహదారులు ఎక్కువగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. డివిజన్ల వారీ నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. 302 చోట్ల కల్వర్టులు,వంతెనలు పాడయ్యాయి. 426 చోట్ల రహదారులపై చెట్లు కూలాయి. రహదారులు 28 చోట్ల పూర్తిగా కోతకు గురవగా,120 చోట్ల భారీ గుంతలతో దెబ్బతిన్నాయి. 244 చోట్ల రోడ్లపై నుంచి వర్షపు నీరు ప్రవహించింది. 378 మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గిన రహదారుల తాత్కాలిక మరమ్మత్తులకు రూ.272 కోట్లు,శాశ్వత పనులకు రూ.2440 కోట్లు అవసరమని ఇంజనీర్లు అంచనా వేశారు.

31-10PDg7exHMNWJQE.qxd:31-10PDg7exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి

- పారిశుద్ధ్య పనుల కోసం మొబైల్ బృందాలు
- మంచినీరు సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాను, భారీ వర్షాలు తగ్గాక గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య, తాగునీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. ఎక్కడా ఇబ్బందులు లేకుండా దీనిని సమర్థవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ కార్యక్రమాలను మొదలుపెట్టాలన్నారు. తుపాను ప్రభావం వల్ల పాడైన రోడ్లను ప్రాధాన్య ప్రకారం బాగు చేయాలన్నారు. మొంథా తుపాను అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే మొదలుపెట్టాలని సూచించారు. 1583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. శానిటేషన్ సిబ్బందిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకున్నామని చెప్పారు. 38 చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయనీ, మరో 125 చోట్ల రహదారులకు గుంతలు ఏర్పడ్డాయని వివరించారు. రక్షిత తాగు నీటి పథకాల ట్యాంకులు దగ్గర క్లోరినేషన్ ప్రక్రియ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "తాగు నీటిని అందించే పథకాలకు, నీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయం చూడాలి. ఈ చర్యలు తక్షణమే తీసుకోవాలి. గ్రామాల్లో మొబైల్ శానిటేషన్ బృందాలను సిద్ధంగా ఉంచాలి. 21,055 మంది పారిశుద్ధ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు వెంటనే చర్యలు చేపట్టండి. వాన నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో నీటిని బయటకు పంపించే చర్యలు తీసుకోవాలి. నీరు ఎక్కడ కలుషితం కాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ తరుణంలో దోమల వల్ల వచ్చే వ్యాధులు పెరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో వ్యాధులు రాకుండా అరికట్టాల్సిన బాధ్యత తీసుకోండి. మూడు, నాలుగు రోజుల పాటు పారిశుద్ధ్య నిర్వహణపై పూర్తిగా దీనిపై దృష్టి సారించండి. మళ్లీ సాధారణ పరిస్థితి వచ్చే వరకు గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. దీనిలో ఎక్కడ లోటుపాట్లకు తావు ఉండకూడదు. దెబ్బ తిన్న రహదారుల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి" అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

**తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు**



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని అంచనా వేసామని, ఇందులో ఒక్క కృష్ణా జిల్లాలోనే 46వేల హెక్టార్లలో నష్టం కలిగిందనీ చెప్పారు. ఈ జిల్లాలో దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లా పెనమలూరు, పామర్రు నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కుమార్ రాజాలతో కలసి పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు... మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న కంద, అరటి, వరి పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తు సన్నద్ధత మూలంగా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం. పక్కా ప్రణాళికతో నష్టం తీవ్రతను తగ్గించాం. సుదీర్ఘ పాలనానుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు కారణంగానే తగినన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. వీడియో కాన్ఫరెన్సులు, ఆర్టీజీఎస్ ద్వారా 24 గంటలు పరిస్థితులను పర్యవేక్షి స్తూ.. అటు యంత్రాంగాన్ని, ఇటు గ్రామ స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేశాం. ఈ విపత్తులో కౌలు రైతులు కూడా నష్టపోయారు, వారిని కూడా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పంటలకు రూ.829 కోట్లు, ఉద్యాన రంగంలో రూ.39 కోట్లు, సెరీకల్చర్ రూ.65 కోట్లు, ఆక్వా రంగంలో రూ.1,270 కోట్లు, పశుసంవర్ధక శాఖలో రూ.71 లక్షలు నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని వివరించారు. త్వరలోనే నష్టం అంచనాలను తయారు చేసి కేంద్రానికి పంపిస్తామని స్పష్టం చేశారు. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకూ కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ ప్రభావంతో చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వరి, వాణిజ్య పంటలు విస్తృతంగా నష్టపోయాయని పేర్కొన్నారు. రైతులకు తగిన న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. వ్యవసాయ, హార్టికల్చర్ శాస్త్రవేత్తలను రంగంలోకి దించి, మిగిలిన పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయి సర్వే పూర్తవుతుందని, కేంద్రం సహకారంతో రైతులకు తగిన నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కాలంలో 20 వేల రూపాయల నష్టపరిహారాన్ని 17 వేల రూపాయలకు తగ్గించిందని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నష్టపరిహారాన్ని 20 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామని గుర్తుచేశారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే అధికంగా పరిహారం అందజేస్తున్నామని చెప్పారు. రైతులు మళ్లీ పంటలు వేసేందుకు సిద్ధమైతే విత్తనాలను ప్రభుత్వం అందజేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# నిరంతర పర్యవేక్షణతో ఆస్పత్రుల్లో సత్ఫలితాలు



అమరావతి, అక్టోబరు 30 ప్రభాత వార్త ప్రతినిధి: ప్రభుత్వా సుపత్రుల్లో నిరంతర పర్యవేక్షణ సత్ఫలితాలను ఇస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో గత ఆరు నెలలో ప్రభుత్వాసుపత్రుల పని తీరుపై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది హాజరు, ఓపీ, ఐపీ సేవల్లో పురోగతి కనిపించిందన్నారు. రోగికి ఓపీ సేవలు 42 నిమిషాల నుంచి 26 నిమిషాలకు తగ్గడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతన మూల్యాంకన వ్యవస్థ ద్వారా జిల్లాలకు ర్యాంకులు ఇచ్చామన్నారు. అగ్రస్థానంలో తూర్పుగోదావరి, కడప, తిరుపతి జిల్లాలు ఉండగా.. వెనుకబడి జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు ఉన్నా యని వివరించారు. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు శాతం పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 83శాతం ఉండగా ఇది సెప్టెంబర్‌లో 92శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నర్సులు, పారా మెడికల్ సిబ్బంది 90 శాతానికి పైగా హాజర య్యారన్నారు. అయితే వైద్యుల హాజరు 82 శాతం మాత్రమే ఉండడం పట్ల తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మొత్తం 4 కోట్లకు పైగా ఓపీ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎం పథకాల అమలులో.. తూర్పు గోదావరి, కడప, తిరుపతి జిల్లాలు అగ్రస్థానంలో ఉంటే.. అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడిన జాబితాలో ఉన్నాయని వివరించారు. అసంక్రమిత వ్యాధుల బారిన పడిన వారికి చికిత్సలు అందించడంలో నెలకొన్న లోపాలను సవరించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇక మూల్యాంకన వ్యవస్థల ఫలితాల ఆధారంగా వెల్లడైన లోపాలను సిరిదిద్దు కోవడానికి తగుచర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఉమ్మడి ప.గోదావరి జిల్లాల్లో 48 మండలాలపై ప్రభావం





**ముందస్తు జాగ్రత్తలతో తగ్గిన నష్టం - వరి, ఉద్యానపంటలు నీటిపాలు**

**- తుపాన్ నష్టం ప్రాథమిక అంచనాలు వెల్లడించిన కలెక్టర్లు**

ఏలూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి ఏలూరు జిల్లాలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయడం, ముందస్తు జాగ్రత్త చర్యలతో మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదు. అదేవిధంగా ఆస్థి నష్టాన్ని కూడా గణనీయంగా తగ్గించగలిగాం. జిల్లాలోని 28 మండలాల్లోని 664 గ్రామాలలో తుపాన్ తన ప్రభావం చూపింది. తుపాన్ సమయంలో వీచిన పెనుగాలులు, తీవ్ర వర్షాల కారణంగా జిల్లాలో ఏలూరు జిల్లాలోని 664 గ్రామాలలో, ఏలూరు నగరంతోపాటు 3 పట్టణాలలో రోడ్లు, ఇళ్ళు, విద్యుత్ స్థంబాలు, ఫీడర్లు, సబ్ స్టేషన్లు, కండెక్టర్లు, వ్యవసాయం, ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. తుపాను అనంతరం సహాయక కార్యక్రమాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతీలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు అధికారులు జిల్లా తుపాన్ నష్టాలపై ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం విద్యుత్, రోడ్లు, ఇళ్ళు దెబ్బతిన్న కారణంగా 72.26 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలియజేస్తున్నారు. 18 ఇళ్ళు దెబ్బ తినగా 5.40 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. తుపాన్ సహాయక చర్యల నిమిత్తం జెసిబిలు, చెట్లు కట్ చేసే యంత్రాలను రెవిన్యూ డివిజనల్ కేంద్రాలు, జాతీయ రహదారులపై ఉంచడం జరిగింది. తుపాన్ సమయంలో వీచిన పెనుగాలులకు జిల్లాలో 33 కెవి విద్యుత్ స్తంభాలు, 11 కెవి విద్యుత్ స్తంభాలు 90, విద్యుత్ స్తంభాలు 123 నేల కూలాయి. వాటిని గంట నుండి 2 గంటలలోగా కొత్త స్తంభాలను ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యాన్ని అధికారులు పునరుద్దరించారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నుండి సచివాలయ సిబ్బంది వరకు అధికార యంత్రాంగం సకాలంలో స్పందించడంతో జిల్లాలోని ప్రజలపై తుపాన్ పెను ప్రభావం చూపకుండా ఎదుర్కోగలిగాం.

**పశ్చిమలో...**

మొంథా తుఫాను జిల్లాలోని 20 మండలాలపై ప్రభావం చూపిందని, దీనిలో 91 గ్రామాలు తుఫాను తాకిడికి గురయ్యాయని, 13 గ్రామాలు, 6 పట్టణాలు పెద్ద ఎత్తున నీటి ముంపు గురయ్యాయి అని అధికారులు తెలిపారు. దీని కారణంగా 23,307 మందిపై ప్రభావం పడిందన్నారు. 13,431.83 హెక్టార్లలో వ్యవసాయం, 299.87 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. 93 ఇళ్ళు దెబ్బతిన్నాయని, వీటిలో ఒక పక్క హౌస్, 8 కచ్చా హౌస్‌లు మొత్తం 9 ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని, 66 ఇళ్ళు పాక్షి కంగా దెబ్బతిన్నాయని, వీటిలో 44 పక్క హౌస్‌లు, 52 కచ్చా హౌస్ లు ఉన్నాయన్నారు. ఇవి కాక 18 గుడిసెలు దెబ్బతనడం జరిగిందని, నష్టం అంచనా విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని వినియోగించడం జరిగిందన్నారు. 2 వేల మందికి సంబంధించిన 1,855 ఎకరాల విస్తీర్ణం లోని ఆక్వా చెరువులు నీట మునిగినట్లు తెలిపారు. వీటి నష్టం విలువ సుమారు రూ.2,026.50 లక్షలుగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 58 రహదారులు 278 కిలోమీటర్ల మేర ఉపరితలం దెబ్బతిన్నాయని, ఒక ఆర్ అండ్ బి రహదారికి గండి పడిందని, జిల్లా మొత్తం 688 చెట్లు నేలకూలాగా, ఆర్ అండ్ బి పరిధిలో 52 చెట్లు నేలకూలినట్లు తెలిపారు. ఆరు రహదారులపై నుండి నీరు పొంగి పొర్లిందని, మూడు రహదారుల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగినట్లు తెలిపారు. మొత్తం నష్టం అంచనా విలువ రూ.3,486 లక్షలుగా ఉందన్నారు. వైద్యశాఖ ద్వారా 50 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ శాఖ నష్టాలను వివరిస్తూ 33 కెవి ఫీడర్స్ 55, 11 కెవి ఫీడర్స్ 415, 33/11 కె.వి సబ్ స్టేషన్లు 96, 11 కెవి పోల్స్ 143, ఎల్టి పోల్స్ 39, 11 కెవి కండక్టర్స్ 3 కిలోమీటర్స్, డిటిఆర్స్ 3, వీటి నష్టం అంచనా విలువ సుమారు రూ.84.18 లక్షలుగా ఉందని కలెక్టర్ తెలిపారు.

# జగన్ బహిరంగ చర్చకు రావాలి

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్‌కు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే వ్యవసాయశాఖ తీసుకున్న అభివృద్ధి చర్యలు, కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మంత్రి అచ్చెన్నాయుడు సవాలు విసిరారు. గతంలో విపత్తులు వచ్చినప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వ్యక్తిలా కాకుండా, అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారంటూ అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వాటా భీమా నగదును చెల్లించలేదని స్వయంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పార్లమెంట్‌లో వెల్లడి చేశారని గుర్తు చేశారు. ఇది జగన్ పాలన ఎంత అసమర్థమో చూపించే నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ మాటలు తప్ప రైతులకు మేలు చేసిన పని ఏదీ లేదని విమర్శించారు. పొరుగు రాష్ట్రంలో కూర్చొని వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడటం కాదని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.

# కమ్మ, కాపుల మధ్య చిచ్చుకు జగన్ కుట్ర



సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), అక్టోబరు 30 ప్రభాతవార్త: రాష్ట్రంలో కమ్మ, కాపుల మధ్య చిచ్చుపెట్టేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్న సంఘటనను బూతద్దంలో చూపి శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పత్తిపాడు నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులతో శేషమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆ సంఘటనను సైతం వైకాపా నాయకులు రాజకీయం చేయడం శోచనీయమన్నారు. తుఫాన్ వలన ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా, జానీబాబు, తోట శ్రీనివాసరావు, అమరేశ్వర రావు, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



విజయవాడ, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి: అన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంఘం, ఏపీ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి, వాసవీ ఫౌండేషన్, ఐవీఎఫ్ ప్రతినిధులు ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలోని వైశ్యులను ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి అనే పేర్లతో సంభోదిస్తున్నారని, వారందరినీ ఆర్యవైశ్యులుగా ప్రభుత్వం గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ అభివృద్ధి చెందేలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే నన్నారు. అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పారేపల్లి డూండీ రాకేశ్, భగవాన్ నారాయణ, చిన్ని రామసత్యనారాయణ, కె.రజనీ, తల్లం సత్యనారాయణ, వీవీకే నర్సింహారావు, కోనా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా నమ్మించి

# ఆర్థిక సాయం పేరుతో వల

విజయవాడ, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి: మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని వాట్సప్ డీపీగా పెట్టుకుని, టీడీపీ ఎన్నారై కన్వీనర్ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాలోని మరో ఇద్దరు సభ్యులను ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో బుధవారం నిందితులైన గుత్తికొండ సాయి శ్రీనాథ్ (ఏ2), చిత్తడి తల సుమంత్‌ను (ఏ3) అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన కొండూరి రాజేశ్‌ను ఈ ఏడాది జనవరి 5న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ ముఠా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 9 కేసుల్లో రూ.54.34 లక్షలు కొల్లగొట్టినట్లు అధికారులు తెలిపారు. నిందితులు రాజేశ్, సాయి శ్రీనాథ్, సుమంత్ ఒక ముఠాగా ఏర్పడి సైబర్ మోసాలకు పాల్పడ్డారు. వీరుఎక్స్ (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాల్లో హెల్ప్‌లోకేష్, హెల్ప్ పవన్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో పోస్టులు పెట్టి, వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం అవసరమైన వారి వివరాలు సేకరించేవారు. అనంతరం అమెరికా నంబర్‌లా కనిపించే వర్చువల్ నంబర్‌తో బాధితులకు వాట్సప్‌లో సందేశాలు పంపేవారు. కొండూరి రాజేశ్ తనను తాను టీడీపీ ఎన్నారై కన్వీనర్‌గా పరిచయం చేసుకుని, మంత్రి లోకేశ్ ఫొటోను తన వాట్సప్ డీపీగా పెట్టుకునేవాడు. వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని నమ్మించి, నకిలీ బ్యాంకు క్రెడిట్ రసీదులు పంపి డబ్బు పంపినట్లు నమ్మించేవాడు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకు మేనేజర్లమని ఫోన్లు చేసి, విదేశాల నుంచి వచ్చిన ఆ డబ్బు వారి ఖాతాలో జమ కావాలంటే 4 శాతం రెమిటెన్స్ ఛార్జీలు చెల్లించాలని చెప్పేవారు. వారి మాటలు నమ్మిన బాధితులు, నిందితులు చెప్పిన బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేవారు. ఈ మోసాలపై ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కి మొత్తం 16 ఫిర్యాదులు అందాయి. ప్రధాన నిందితుడు కొండూరి రాజేశ్ జనవరిలో అరెస్ట్ కావడానికి ముందు గోవా, అండమాన్, ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా నేపాల్‌కు పారిపోయాడు. అక్కడి నుంచే నేరాలకు పాల్పడ్డాడు. ఆ తర్వాత పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, 15 రోజుల పాటు రెక్కీ నిర్వహించి అతడిని అరెస్ట్ చేశారు. రాజేశ్ అరెస్ట్ కావడంతో సాయి శ్రీనాథ్, సుమంత్ ఫోన్లు, సిమ్‌కార్డులు మార్చేసి పరారయ్యారు.



# స్వదేశీ ఉత్పత్తులను వాడండి

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ ఉత్పత్తులను వాడడం అలవాటు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. పివి కెకె ఇంజనీరింగ్ కళాశాలలో బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాధవ్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళాశాల చైర్మన్ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, వంశీ హాజరయ్యారు. పివి కెకె ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్థానికంగా మనం ఉత్పత్తి చేసే పంటలు, వస్తువులు వాటిని వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరత్‌కుమార్ రెడ్డి, వంశీధర్, అనంతపురం జిల్లా బిజెపి నాయకులు లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల పిపిపి విధానంపై హైకోర్టు వ్యాఖ్య దురదృష్టకరం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: మెడికల్ కళాశాలల పిపిపి విధానంపై దాఖలైన పిల్ విచారణ సమయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్య దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. పిపిపి విధానంలోకి పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకువచ్చే టెండర్ ప్రక్రియను ఆపాలని హైకోర్టులో పిల్ విచారణకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు వ్యాఖ్యానించడం దురదృష్టకరమని తెలిపారు. ఇప్పటి వరకూ న్యాయస్థానాలు అనుసరిస్తున్న సహజ న్యాయ సూత్రాలకు హైకోర్టు వ్యాఖ్య విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకి విరుద్ధంగా ఉంటే జోక్యం చేసుకోకుండా కోర్టులు దూరంగా ఎలా ఉండగలవని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చి ప్రైవేటుపరం చేయడం రాజ్యాంగానికి లోబడి ఉన్నదా లేదా అన్నది పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ప్రాథమిక హక్కులకు భంగకరమని, ప్రభుత్వ నిర్ణయం సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తుందని వివరించారు. ఈ విషయంలో ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని ప్రజాప్రయోజ నాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్ర శబరిమలైలో ఘనంగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ




**వేదమంత్రాలతో ప్రారంభమైన కోటి బిల్వార్చన..**

**18 రోజులు పాటు నిరంతరంగా పూజా కార్యక్రమాలు**

శంఖవరం, అక్టోబరు 30 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం సిద్ధివారిపాలెం గ్రామంలో వెలసిన ఆంధ్ర శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో కోటి బిల్వార్చన మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి బిల్వార్చన మహోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని గురు వారం తెల్లవారుజామునే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి గణపతి పూజ, ఏక వార అభిషేకం, హోమాలు, 18 మెట్ల పూజ, మహాభిషేకాలు, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగాయని, ఉదయం 8 గంటలకు శంఖవరం గ్రామానికి చెందిన గురుస్వాములు పర్వత సుభాష్, పర్వత చంటిబాబు చేతుల మీదుగా కోటి బిల్వార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని. మధ్యాహ్నం 12 గంటలకు జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కోన బాబ్జి, శ్రీను, స్వాములు ఆధ్వర్యంలో వ్యవస్థాపక ధర్మకర్త శ్రీనివాసరావు చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచారణ ల మధ్య 18 మెట్ల పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి హారతి సమర్పించిన అనంతరం ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగనుంది. సాయంత్రం నాలుగు గంటలకు ఆలయ ప్రాంగణంలోని కుసుమంచి సత్య శ్రీనివాసరావు కొండపై శంఖవరం గ్రామానికి చెందిన బోండా నాగేశ్వరావు కుటుంబ సభ్యులు సహకారంతో 7 అడుగుల ఎత్తు గల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి విగ్రహంను ఇదే వేదికపై హనుమంతుడు విగ్రహాల ప్రతిష్ఠాపనలు ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి.. ఈ కార్యక్రమాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో దీపాలంకరణలు, పుష్పాలతో ముస్తాబు, సంగీత భజన కార్యక్రమాలు, అన్నదాన ఏర్పాట్లు భక్తులను ఆహ్లాదపరచనున్నాయి. అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# అణు జలాంతర్గామి డ్రోన్ పరీక్ష విజయవంతం


## - రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 30:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన పోసిడాన్ మానవరహిత అండర్‌వాటర్ వెహికిల్ (అణుజలాంతర్గామి డ్రోన్)ను విజయవంతంగా పరీక్షి ంచినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. ఆ వెహికల్‌ను జలాంతర్గామి నుంచి బూస్టర్ ఇంజిన్ సాయంతో విజయవంతంగా పరీక్షి ంచినట్లు చెప్పారు. మంగళవారం అణ్వాయుధ టార్పిడో పరీక్ష జరిగినట్లు పుతిన్ పేర్కొన్నారు. పోసిడాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం కలిగిన టార్పిడోగా చెబుతున్నారు. అయితే సముద్ర గర్భంలో ఆ టార్పిడో ఆటోమెటిక్‌గా న్యూక్లియర్ ప్రొపల్సన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేస్తుందని పుతిన్ తెలిపారు. మాస్కోలో మిలిటరీ ఆస్పత్రి సందర్శించిన పుతిన్, అక్కడ మీడియాతో మాట్లాడుతూ... ఇలాంటి ఆయుధం మరొకటి లేదన్నారు. పోసిడాన్‌ను అడ్డగించే విధానం ఏదీ లేదన్నారు. తమ వద్ద ఉన్న ఖండాంతర క్షి పణి సర్మత్ కన్నా బెటర్‌గా పోసిడాన్ తన సామర్థ్యాన్ని చాటినట్లు పుతిన్ వెల్లడించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బురెవిస్నిక్ క్షి పణిని కూడా ఇటీవల రష్యా పరీక్షి ంచిన విషయం తెలిసిందే.

# అమెరికాలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు

## అధ్యక్షుడు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. అణ్వాయుద్ధ పరీక్షలు తిరిగి ప్రారంభించాలని తాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. రష్యా, చైనాలు తమ అణ్వాయుధ కార్యక్రమాలను విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'ప్రపంచంలోని ఇతర దేశాల కంటే యుఎస్ ఎక్కువ అణ్వాయుధాలు కలిగి ఉంది. నా మొదటి పదవీ కాలంలోనే దీన్ని సాధించాం. దీనికి విపరీతమైన విధ్వంసకర శక్తి ఉన్నందున నేను ఇది చేయడానికి ఇష్టపడలేదు. కానీ.. ఇప్పుడు వేరే మార్గం లేదు. అణ్వాయుధ కార్యక్రమాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. చైనా మూడో స్థానంలో ఉంది. ఐదేళ్లలోపు అవి సమానంగా ఉంటాయి. ఇతర దేశాలు దీని కార్యక్రమాలు విస్తరిస్తున్నందున.. మన అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించాలని నేను యుద్ధ శాఖను ఆదేశించాను. ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభమవుతుంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. రష్యా తన ఆయుధ ఉత్పత్తిని విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల కీలక ఆయుధ నియంత్రణ ఒప్పందాల నుంచి వైదొలగి.. అధునాతన అణు సామర్థ్యాలను విస్తరిస్తోంది. అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ 'పోసిడాన్'ను విజయవంతంగా పరీక్షించిన సంగతి తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో బీజింగ్ కూడా ఈన ఆయుధ సంపత్తిని విస్తరిస్తోంది. మరో ఐదేళ్లలోపు చైనా అణు సామర్థ్యాలు.. అమెరికా, రష్యాకు సమాన స్థాయికి చేరుకోగవని యుఎస్ నిఘా వర్గాలు ఇటీవల హెచ్చరించాయి. మరోవైపు.. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీకి కొన్ని గంటల ముందు ట్రంప్ అణుపరీక్షల గురించి ప్రకటన చేయడం గమనార్హం. ట్రంప్ ఆదేశాల గురించి పెంటగాన్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# స్నేహితురాలి ఇంట్లో మహిళా డిఎస్పీ చోరీ!



**భోపాల్, అక్టోబరు 30:** మధ్యప్రదేశ్‌లో ఓ మహిళా పోలీసు ఆఫీసర్ దొంగతనానికి పాల్పడింది. ఈ ఘటన బోపాల్‌లోని జహంగిరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. తన స్నేహితురాలి ఇంట్లోనే ఆమె నగదు ఎత్తుకెల్లింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ పోలీసు శాఖలో తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో కల్పనా రఘువంవీ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే స్నేహితురాలి ఇంటికి వెళ్లి అక్కడ నుంచి రెండు లక్షల నగదు, మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లిందామె. ఈ ఘటనలో ఆ మహిళా డీఎస్పీపై కేసు నమోదు చేశారు. డీఎస్పీ కల్పనపై ఆమె స్నేహితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి స్నానానికి వెళ్లిన సమయంలో దొంగతనం జరిగినట్లు ఆమె చెప్పింది. స్నానం చేసేందుకు బాత్రూంకు వెళ్లిన సమయంలో డీఎస్పీ కల్పన వచ్చిన క్యాష్, సెల్‌ఫోన్ తీసుకెళ్లిందన్నారు. నగదు, ఫోన్ మిస్ కావడంతో సీసీటీవీ పరిశీలిస్తే ఆ సమయంలో డీఎస్పీ కల్పన వచ్చి వెళ్లినట్లు కనిపించింది. చేతుల్లో కరెన్సీ కట్టలు ఉన్న దృశ్యాలు కనిపించాయి. దీంతో షాకైన ఆ మహిళ పోలీసు స్టేషన్‌కు వెళ్లి డీఎస్పీ కల్పనపై ఫిర్యాదు చేసింది. సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా రఘువంశీపై చోరీ కేసు పెట్టారు.

# కుమార్తెమరణించిన బాధలో ఉన్నా లంచాలు ఇవ్వాల్సి వచ్చింది

## ఓ మాజీ సిఎఫ్ఓ ఆవేదన!

**బెంగళూరు, అక్టోబర్ 30:** లంచాలు ఇచ్చి తాను ఎంతగానో విసిగిపోయానని, కుమార్తె మరణించిన బాధలో ఉన్నా ఎవరూ కనికరం చూపలేదని బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి నెట్టింట్లో షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో సిఎఫ్ఓ విధులు నిర్వర్తించినట్లు తన పోస్ట్‌లో పేర్కొన్న ఆయన లింక్డిన్‌లో ఆ పోస్టు షేర్ చేశారు. దాని ప్రకారం బెంగళూరు చెందిన కె.శివకుమార్ 34 ఏళ్ల కుమార్తె అక్షయ మెదడుల్లో రక్తస్రావం కారణంగా సెప్టెంబర్‌లో ప్రాణాలు కోల్పోయారు. తన కుమార్తె బిటెక్, ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబిఎ పూర్తి చేశారని వెల్లడించారు. ఆమె గోల్డ్‌మన్ శాక్స్‌లో కూడా పనిచేశారు. కూతురు మరణించిన తర్వాత లాంఛనాలు పూర్తిచేసి, సంబంధిత పత్రాలు పొందేందుకు అంబులెన్స్ ఆపరేటర్లు, పోలీసు అధికారులు, శ్మశానవాటిక సిబ్బంది, స్థానిక యంత్రాంగానికి చెందిన ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరికి లంచం ఇవ్వాల్సి వచ్చిందని వెల్లడించారు. నా బిడ్డ మృతదేహాన్ని తరలించడానికి అంబులెన్స్ డ్రైవర్ రూ.3 వేలు వసూలు చేశాడు. ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళితే బహిరంగంగానే నగదు డిమాండ్ చేశారు. ఉన్న ఒక్కగానొక్క బిడ్డ చనిపోయి నేనుంటే అలాంటి తండ్రిపట్ల వారు ఎలాంటి కనికరం చూపలేదు. నా దగ్గర డబ్బు ఉంది. ఇచ్చాను. కానీ పేదవాళ్ల పరిస్థితి ఏంటి? ఇలా డబ్బు వసూలు చేసినప్పుడు తమకు ఒక కుటుంబం ఉందన్న ఆలోచన వారికి రాదా? అంతేగాక మరణ ధృవీకరణపత్రం కోసం నేను ఇబ్బంది పడాల్సి వచ్చింది. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని, సిబ్బంది ఎవరూ లేరని అయిదురోజుల పాటు తిప్పి పంపారు. అధికారిక రుసుం కంటే ఎక్కువ మొత్తం చెల్లించిన తరువాత బెంగళూరు మహానగర పాలక సీనియర్ సిబ్బంది దానిని జారీ చేశారు. నారాయణమూర్తి, అజీజ్ ప్రేమ్‌జీ, కిరణ్ మజుందార్ షా వంటి బిలియనీర్లు ఈ నగరాన్ని కాపాడగలరా? అని ఆ తండ్రి ఉద్వేగానికి గురయ్యారు. అయితే ఆ తర్వాత తన పోస్ట్‌ను ఆయన తొలగించారు. అయినప్పటికీ ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ పోస్టు తమ దృష్టికి వచ్చిన వెంటనే బెంగళూరు వైట్‌ఫీల్డ్ పోలీస్ స్టేషన్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించారు. ఈ కేసులో లంచం ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా అనిచుత ప్రవర్తనను పోలీస్ శాఖ సహించదని పేర్కొన్నారు.



# ఛాత్ పూజకు యునెస్కో గుర్తింపు తెస్తాం

ఆర్‌జెడి- కాంగ్రెస్ బంధాన్ని '5కె'గా అభివర్ణన

ఆ పార్టీలది ఆటవిక పాలన, అభివృద్ధి ఉండదు

ముజఫర్‌పూర్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ

**ముజఫర్‌పూర్, అక్టోబరు 30:** కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు దశాబ్దాలపాటు బీహార్‌ను పాలించారు, కానీ అభివృద్ధి చేయలేదు. కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చారయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోపణలు గుపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్ల, నూనె లాంటిదని విమర్శించారు. గురువారంనాడు ముజఫర్‌పూర్ లో నిర్వహించిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఆర్‌జెడి- కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. ఓట్ల కోసం ఛాత్ ఉత్సవాన్ని కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు అవమానిస్తున్నాయి. ఛాత్ పూజను డ్రామాగా పేర్కొన్నాయని, ఈ అవమానాన్ని బీహార్ ప్రజలు ఎన్నేళ్లయినా మర్చిపోరని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బీహారీ ప్రజలు గొప్పగా జరుపుకునే ఛాట్ పూజకు యునెస్కో వారసత్వ సంపద గుర్తింపు తీసుకురానున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. "ఛఠ్ పూజ తర్వాత ఇది నా మొదటి బీహార్ పర్యటన. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ పండుగు భక్తికి మాత్రమే కాదు. సమానత్వానికి నిలయం. ఛఠ్ పాటలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించనుంది. పోటీ విజేతను ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఏడాది ఛఠ్ పండు గకు ముందు విజేతలను గుర్తిస్తారు. ఛఠ్ పూజ సంప్రదాయాలను యువత పాటల ద్వారా పెద్ద నుంచి నేర్చుకుంటారు. దానిని దృష్టిలో పెట్టుకుని బహుళ కళాకారులతో కలిసి మేం ఈ ఛఠ్ పాటల పోటీని నిర్వహిస్తాం. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రజలు పోటీ పడటానికి అవకాశం లభిస్తుంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. "బీహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్‌డిఏ, బిజెపికి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బీహార్ చాలా అవసరం" అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు ఎక్కడ ఉంటే అక్కడ ఆటవిక రాజ్యం వస్తుందని, ఎక్కడైతే ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీల దుష్పరిపాలన ఉంటుందో అక్కడ అభివృద్ధి జాడ కనిపించదని అన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో అక్కడ సామాజిక న్యాయం జరగదని చెప్పారు. పేదల హక్కులు దోచుకుంటారని, కొన్ని కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాంటి వ్యక్తులు బీహార్‌కు ఎప్పటికీ మంచి చేయలేరని ఆరోపించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి కూటమి పాలన ఐదు 'కే' పదాల్లో చెప్పొచ్చు. కట్టా (నాటు తుపాకీలు), క్రూరతా(క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్(అవినీతి)" అని ప్రధాని మోడీ ఆరోపణలు గుప్పించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి పార్టీల నేతలు బయటకు కలిసి ఉన్నట్లు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకుంటారు. బీహార్‌లో ఆర్‌జెడి పాలనలో 35వేల నుంచి 40వేల కిడ్నాప్‌లు జరిగాయి. ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో నేటి యువత ఊహించలేరు. ఏడుస్తూ, బాధపడుతూ ఉన్న తల్లిదండ్రుల బాధలు అప్పట్లో ఆర్‌జెడికి ఏమాత్రం పట్టనట్టు ఉండేవి. నేటికీ కూడా ప్రజల సంతోషం లేదా దుఃఖం గురించి ఎలాంటి ఆందోళన లేదు" అని ప్రధాని మోడీ మండిపడ్డారు. రైల్వేను లూటీ చేసినవాళ్లు.. బీహార్ ప్రాంతాన్ని ఎలా డెవలప్ చేస్తారని అన్నారు. బీహార్‌లో జంగిల్‌రాజ్ నడిచిందని, షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారని ఆరోపించారు.

# వర్క్ పర్మిట్ల ఆటోమేటిక్ రెన్యువల్ రద్దు

## వేలాది మంది భారతీయ ఉద్యోగులపై పిడుగు!



**వాషింగ్టన్, అక్టోబరు 30:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వలసదారుల పని అనుమతులను ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేసే విధానానికి ముగింపు పలికింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ఈ మేరకు ప్రకటన చేసింది. దీంతో వేలాది మంది విదేశీయులు ముఖ్యంగా భారతీయులు తమ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 'అక్టోబరు 30 లేదా ఆ తర్వాత నుంచి వర్క్ పర్మిట్లను (ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్) పునరుద్ధరించుకునేందుకు దరఖాస్తు చేసుకునే వలసదారులకు ఇకపై ఆటోమేటిక్ రెన్యువల్ ఉండదు. అయితే ఈ తేదీ కంటే ముందు పని అనుమతులను పొడిగించుకున్న వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు' అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ ప్రకటనలో వెల్లడించింది. ప్రజా భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు తెలిపింది. గతంలో బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వలసదారులు తమ వర్క్ పర్మిట్ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా 540 రోజుల వరకు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు వీలుండేది. ఈ విధానానికి ముగింపు పలుకుతూ తాజాగా ట్రంప్ సర్కారు కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. పని అనుమతుల పొడిగింపు కోసం వలసదారులు ముందుగానే దరఖాస్తు చేస్తు కోవాలని అగ్రరాజ్య అధికారులు స్పష్టం చేశారు. 'ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ల (ఇఏడి) రెన్యువల్ కోసం దరఖాస్తులను వలసదారులు ఎంత ఆలస్యం చేస్తే వారికి అంత నష్టం. తాత్కాలికంగా పని అనుమతులను కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే వర్క్ పర్మిట్ల గడువు ముగియ డానికి 180 రోజుల ముందే రెన్యువల్ కోసం దరఖాస్తులు సమర్పిస్తే మంచిది' అని యుఎస్‌సిఐఎస్ సూచించింది. అమెరికాలో ఉద్యోగం అవకాశం మాత్రమేనని, వలసదారుల హక్కు కాదని యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసెఫ్ అన్నారు. ఏమిటీ ఇఏడి? ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇఏడి) అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాల వ్యవధి వరకు అమెరికాలో పనిచేసేందుకు అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలసదారులు అమెరికాలో ఉద్యోగం చేసుకు నేందుకు అనుమతులు లభిస్తాయి. అయితే, గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం పొందిన వారు ఈ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

# బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్త అరెస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30:** ప్రముఖ అణు పరిశోధనా విభాగం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్తగా చలామని అవుతున్న అక్తర్ కుతుబుద్దీన్ హుస్సేనీ ఇటీవల అరెస్టయ్యాడు. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడి వద్ద అణు కార్యక్రమాలకు సంబంధించిన కీలకమైన డేటాతో పాటు 14 మ్యాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో సున్నితమైన సమాచారం ఏదైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నామన్నారు. గతవారం ముంబయిలో అరెస్టయిన అక్తర్ నుంచి అనేక నకిలీ పాస్‌పోర్టులు, ఆధార్, పాన్‌కార్డులు గుర్తించారు. వీటితో పాటు బార్క్‌కు సంబంధించిన రెండు నకిలీ ఐడి కార్డులు కనుగొన్నారు. ఇతడు కొన్ని నెలలుగా అనేక అంతర్జాతీయ కాల్స్ చేశాడని, ఆ రికార్డులను పరిశీలిస్తున్నామన్నారు. న్యూక్లియర్ డేటాకు సంబంధించి అక్తర్‌కు పలు విదేశీ నెట్‌వర్క్‌లతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. జంషెడ్‌పుర్ నివాసి అయిన అక్తర్ నకిలీ పాస్‌పోర్టుతో కొంతకాలం దుబాయ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత అతడు అక్కడ బహిష్కరణకు గురయ్యాడని వెల్లడించారు. ఈ క్రమంలో నకిలీ పాస్‌పోర్టులు ఉపయోగించి దుబాయ్, ఇరాన్ వంటి ఇతర దేశాల్లోనూ ప్రయాణించినట్లు గుర్తించారు. ఇరానియన్ గూఢచారులతో జరిగిన ఓ ఒప్పందం ద్వారా వచ్చిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడి పెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గూఢచర్యానికి పాల్పడుతూ నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతున్న ఆరోపణపై అక్తర్ సోదరుడు మహమ్మద్ అదిల్ హుస్సైనీని కూడా ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

# ట్రంప్‌ను ఎదుర్కొనే ధైర్యం మోడీకి లేదు

రెండేళ్లలో బీహార్‌లో ఎన్డీయే చేసిందేమీ లేదు

ఓటు చోరీతోనే కేంద్రంలో అధికారంలోకొచ్చింది

నలంద ఎన్నికల సభలో రాహుల్ ఆరోపణలు



**నలంద, అక్టోబరు 30:** "భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తన వల్లే ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు చాలాసార్లు పేర్కొన్నారు. కానీ, మన ప్రధానమంత్రి మోడీకి ఆయనను ఎదుర్కొనే ధైర్యం లేదు" అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నలందలో నిర్వహించిన ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, కనీస ఆరోగ్య మౌలిక సదుపాయాలకు కరువైన ప్రాంతంగా మారిందన్నారు. 20ఏళ్ల ఎన్‌డిఏ పాలనలో బీహార్‌లో చేసిందేమీ లేదని, పెద్దలకు, పారిశ్రామిక వేత్తలకు భూములు, రాయితీలు, ప్రోత్సాహకాలిచ్చారు అంటూ ఆరోపణలు గుప్పించారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఏ ఓటు చోరీ ద్వారా విజయం సాధించిందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. బీహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, అది రైతులు, కార్మికులు, దళితులు, బలహీన వర్గాల ప్రభుత్వం అవుతుందని, అన్ని వర్గాల ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, ప్రపంచంలోనే అత్యుత్తమ విశ్వ విద్యాలయం నలందలో వస్తుందని హామీనిచ్చారు.

# సంక్షిప్తంగా..

## లావ్రే మ్యూజియం చోరీకేసులో అయిదుగురి అరెస్ట్



**ప్యారిస్, అక్టోబరు 30:** ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ట్ మ్యూజియం లావ్రేలో భారీ చోరీ కేసులో తాజాగా ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. మ్యూజియంలోని అపోలో గ్యాలరీ నుంచి దాదాపు 102 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలను దొంగలు అపహరించారు. ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా నివేదించింది. ఇప్పటికే ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. దోపిడీలో తమ ప్రమేయం ఉందని నిందితులు అంగీకరించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా తెలిపారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రసిద్ధి చెందిన లూవ్రా మ్యూజియంలో ఈనెల 19న భారీ చోరీ జరిగింది. మోనాలిసా లాంటి కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను అపహరించారు.

## నటుడు ప్రభు, అమెరికా కాన్సులేట్‌లకు బాంబు బెదరింపులు



**చెన్నై, అక్టోబరు 30:** చెన్నైలో మరోసారి బాంబు కలకలం రేగింది. ప్రముఖ నటుడు ప్రభు నివాసంతో పాటు, అమెరికా రాయబార కార్యాలయానికి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్‌తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి వచ్చిన ఓ ఈమెయిల్‌లో ఈ బెదిరింపులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెన్నైలోని అన్నా ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న అమెరికా కాన్సులేట్‌లో, ఆ తర్వాత నటుడు ప్రభు ఇంట్లో బాంబు పేలుతుందని దుండగులు హెచ్చరించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే చెన్నై పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్స్‌తో రంగంలోకి దిగారు. అమెరికా కాన్సులేట్ భవనం, నటుడు ప్రభు నివాసం వద్ద భద్రత కట్టుదిట్టం చేసారు.

## అయోధ్య రామమందిరానికి రూ.3 వేల కోట్ల విరాళాలు

**అయోధ్య, అక్టోబరు 30:** అయోధ్య రామమందిరం నిర్మాణం కోసం ప్రజలు రూ.3 వేల కోట్లకుపైగా విరాళాలు ఇచ్చినట్లు రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఆలయ ప్రాజెక్టు మొత్తం ఖర్చు దాదాపు రూ.1,800 కోట్లని.. ఇప్పటి వరకూ రూ.1,500 కోట్ల బిల్లులు చెల్లించినట్లు వెల్లడించారు. 2022లో నిర్మాణం కోసం విరాళాలు ప్రకటించినప్పటి నుంచి ఈ మొత్తం వచ్చినట్లు తెలిపారు. నవంబరు 25న ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు దాతలందరినీ ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు. ఆరోజు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరిస్తారని వివరించారు. దాదాపు 8 వేల మందికిపైగా ఆహ్వానితులు ఇందులో పాల్గొంటారని ఆయన చెప్పారు.

## నవంబరు 1నుంచి అయ్యప్ప దర్శనాల ఆన్‌లైన్ బుకింగ్



**పతనంతిట్ట, అక్టోబరు 30:** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగుస్తుంది. ఇందు కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు ప్రకటించిది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు. మండల సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బోర్డు సమీక్షా సమావేశం నిర్వహించింది. పంబ వద్ద భారీ పందిరిని నిర్మించనున్నారు.

## గ్లోబల్ సెక్యూరిటీ హాబ్‌గా భారత్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** భారత్ వేగంగా గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ హాబ్‌గా అవతరిస్తోందని, ఈ రంగంలో 400కు పైగా స్టార్టప్‌లు, 6.5 లక్షల మంది నైపుణ్యం కలిగిన నిపుణులతో దేశ సైబర్ భద్రతా పరిశ్రమ 20 బిలియన్ డాలర్ల స్థాయికి చేరిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు చెందిన సెర్ట్‌ఇన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ బహల్ తెలిపారు. ఐరోపా సమాఖ్య దేశాల నుంచి వచ్చిన బృందంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఆవిష్కర్తలు థ్రెట్ డిటెక్షన్ సైబర్ ఫోరెన్సిక్స్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థల వంటి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారని, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని నిర్మించడంలో ఇది కీలకమని ఆయన వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదన్నారు.

# దక్షిణ, ఈశాన్య భారత్‌పై దావూద్ గ్యాంగ్ ఫోకస్!



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** దావూద్ ఇబ్రహీంకు చెందిన డ్రగ్స్ సిండికేట్‌పై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్ని నెలలుగా మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న ఈ నెట్‌వర్క్‌పై ఎన్‌సీబీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. డానిష్ చిక్నా, మహమ్మద్ సలీం షేక్ వంటి కీలక సభ్యుల అరెస్టులతో డీగ్యాంగ్ భారీగా దెబ్బతింది. దీంతో నష్టాల నుంచి గట్టెక్కేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ సిండికేట్ ఇప్పుడు కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. ఇంటెలిజెన్స్ ఏజెన్సీల కథనం ప్రకారం, ఇప్పటివరకు మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలే కేంద్రంగా పనిచేసిన దావూద్ నెట్‌వర్క్.. ఇప్పుడు దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మహారాష్ట్రలో నిఘా తీవ్రతరం కావడంతో అక్కడి నుంచి దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో కార్యకలాపాల కేంద్రాన్ని మార్చాలని డీసిండికేట్ నిర్ణయించింది. ప్రస్తుతం భారత డ్రగ్స్ మార్కెట్ బాధ్యతలను ఐఎస్ఐ ఏజెంట్, దావూద్ అనుచరుడైన హాజీ సలీం చూసుకుంటున్నాడు. గతంలో దావూద్ కుడిభుజంగా ఉన్న ఛోటా షకీల్ కొంతకాలంగా తెరమరుగు కావడంతో సలీం ప్రాధాన్యత పెరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలను దావూద్ సోదరుడు అనీస్ ఇబ్రహీం పర్యవేక్షిస్తుండగా, భారత్‌లో కార్యకలాపాలు మొత్తం సలీం చేతుల మీదుగానే సాగుతున్నాయి. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం, శ్రీలంక మార్గం ద్వారా తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు భారీగా డ్రగ్స్ చేరవేసి, అక్కడి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు భూమార్గంలో సరఫరా చేయాలని డీసిండికేట్ ప్లాన్ చేస్తోంది. ఇప్పటివరకు దేశం నుంచి విదేశాలకు డ్రగ్స్ పంపేందుకు దక్షిణాది ప్రాంతాన్ని వాడుకున్న ఈ ముఠా, ఇప్పుడు దేశంలోకి డ్రగ్స్ తెచ్చేందుకు ఇదే మార్గాన్ని ఎంచుకుంది.

# జాతీయ విపత్తుగా గుర్తించాలి



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంపై ప్రధాని మోడీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉత్తరాదిన ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని, మొంథా తుపాన్ ధాటికి జనజీవనం అల్లకల్లోలం అయితే తమకేం పట్టనట్లు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో మూడో సారి గద్దెనెక్కిన మోడీ, ఆపద సమయంలో మొహం చాటేసి మరోసారి తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. మొంథా తుపాన్ రైతన్నకు అపార నష్టాన్ని, తీరని శోకాన్ని మిగిల్చిందని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా నీట మునిగాయని, ఖరీఫ్ సీజన్‌లో సాగైన పంటల్లో 30 శాతం పనికి రాకుండా పోయాయని, 10 లక్షల మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది రాష్ట్ర రైతాంగానికి సంభవించిన మహా విపత్తు అని, రూ.20 వేల కోట్లకు పైగానే రైతులకు అపార నష్టం జరిగిందని వివరించారు. మొంథా తుపాన్‌ను జాతీయ విపత్తుగా వెంటనే ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రళయం మిగిల్చిన నష్టం అంచనాకు ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపాలని కోరారు. అంచనా నివేదికలొచ్చే లోపు రాష్ట్రానికి తక్షణ సహాయం కింద రూ.10 వేల కోట్లు మోడీ ప్రకటించాలన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విజ్ఞప్తి చేశారు.




# 13న బ్రాహ్మణుల మెగా జాబ్ మేళా

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: గుంటూరులో డిసెంబర్ 13వ తారీఖున నిర్వహించే మెగా జాబు మేళ బ్రోచర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలోని బిజెపి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నలుమూలలలో ఉన్నటువంటి నిరుద్యోగ బ్రాహ్మణ యువతీ యువకులకు ఇది ఒక గొప్ప అవకాశం అని, ఈ మెగా జాబు మేళాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ ఆలూరు లక్ష్మినరసింహ శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు సి.వి మురళీధర్, ప్రధాన కార్యదర్శి కరణం రామసుబ్బారావు, నార్పల మారుతి నరసింహం, కొనకంచి మురళి, రాష్ట్ర మహిళా విభాగం నేత దాక్షాయిని, సంకేపల్లి సత్యనారాయణ శర్మ, ఏసిఎస్ ప్రసాద్, రిటైర్డ్ డిఎస్పి శేషశయనం, పోలేపల్లి నాగభూషణం, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగజ్యోతి దుర్గ, లక్ష్మినరసమ్మ, కరణం చంద్రకాంత్, సంపత్‌లు పాల్గొన్నారు.




## పాపంపేట వివాదంలో మంత్రి కేశవ్

# ఎందుకు మాట్లాడలేదు?

### సిపిఎం నేత రాంభూపాల్ డిమాండ్

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో శోత్రియం భూముల వివాదంలో రాజకీయ నాయకులకు పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్న విధంగా తయారైందని సిపిఎం నేత రాంభూపాల్ పేర్కొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఈ వివాదంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. పాపంపేట బాధితులను భూకబ్జా దారుల నుంచి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద సీఎం నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. శోత్రియం భూముల కబ్జాదారుల నుంచి పాపంపేట వాసులను కాపాడాలని వారికి భద్రత కల్పించాలని డిమాండ్‌తో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నేత రాంభూపాల్ మాట్లాడుతూ మొత్తం 932 ఎకరాల్లో ఉన్న శోత్రియం భూముల వ్యవహారంలో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 15వేల కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి వేల కోట్లు సంపాదిద్దామన్న ఆలోచన వెనుక రాజకీయ నాయకుల కుట్రలు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్న వారు, ప్రతిపక్షంలో ఉన్నవారు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ఈ వివాదాన్ని మరింత దూరం తీసుకెళ్తున్నారన్నారు. దీనిపై ప్రజలు పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నా జిల్లాలో ఉన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎందుకు దీని గురించి మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వేల మందికి సంబంధించిన విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. వెంటనే ఇక్కడ భూకబ్జాదారుల నుంచి పాపంపేట వాసులను కాపాడాలని వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# భగవద్గీతను అవమాన పరచలేదు

### - హిందువుల మనోభావాలు దెబ్బతిని ఉంటే అందరికీ క్షమాపణలు - టిటిడి పాలకమండలి సభ్యుడు ఎంఎస్ రాజు

గుంటూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: 'భగవద్గీత'ను అవమానపరిచినట్లు వైసీపీ, అనుకూల సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాలను ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యుడు ఎంఎస్ రాజు ఖండించారు. తాను హిందువునని, రాజ్యాంగం వలనే దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఎంఎస్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... గత రెండు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుకూల సోసిల్ మీడియా, మరికొన్ని యూట్యూబ్ చానల్స్‌లో తాను 'భగవద్గీత'ను అవమాన, అగౌరవ పరిచినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తాను ఎక్కడా కూడా భగవద్గీతను గానీ, ఇతర మత గ్రంథాలను కించపరిచినట్లు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేవలం డా.బిఆర్ అంబేడ్కర్ గొప్పతనం, భారత రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం మాత్రమే చేశానన్నారు. భగవద్గీత, ఖురాన్ వంటి మహా గ్రంథాల వలన దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు. కానీ రాజ్యాంగం వలన దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయి అని మాత్రమే తెలియజేయడం జరిగింది తప్ప ఎక్కడా భగవద్గీతను అవమానపరిచే వ్యాఖ్యలు చేయలేదన్నారు. భగవద్గీతను తాను కించపరిచానని మీ మనోభావాలు దెబ్బతిని ఉంటే నేను ఒక హిందూ సోదరుడిగా మీకు క్షమాపణలు కోరుతున్నానని ఎంఎస్‌రాజు తెలిపారు.

# గాలి ఊడ్చేసింది...

## అన్నదాత వెన్నువిరిచిన మొంథా తుపాన్



# వాన ముంచేసింది!

### పొంగిన వాగులు, దెబ్బతిన్న పంటలు
### గుండ్లకమ్మ వరదలతో పొలాలు, ఊళ్ళు జలమయం

ఒంగోలు, అక్టోబరు 30 ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమను ఒక తుపాన్ తుడిచిపెట్టేసింది. రైతుల ఆశలను నిర్దాక్షిణ్యంగా చిరిమేసింది. ఖర్చు కొండంత, రాబడి గోరంతగా మారిన పరిస్థితుల్లో ఇప్పటికే వాన పోటుతో అనేక సార్లు దెబ్బతిన్న రైతు పరిమితికి మించి పెట్టుబడులు పెట్టి పంటను కాపాడుకుంటున్న వేళ మొంథా తుపాన్ నిలువనా ముంచేసింది. వరి, పొగాకు, పత్తి, మిరప, బొప్పాయి సహా అనేక పంటలు నీటిలో తేలి యాడుతున్న దృశ్యాలను చూసి రైతు కడుపు తరుక్కుపోతుంది. వరి నేల కొరిగింది. తీతకు సిద్ధంగా ఉన్న పత్తి తడిచిపోయింది. మిరప, పొగాకు చేలు చెరువుల్లా మారిపోయాయి. అరటి, బొప్పాయి చెట్లు నిలువునా కూలిపోయాయి. పసుపు, కంద, కూరగాయల పందిళ్లు.. ఏ పంట చూసినా కన్నీటి వేదనే. అప్పులు ఎలా తీర్చాలన్న ఆందోళన... కొత్త పంటకు పెట్టుబడి ఎలా అన్న బెంగతో తల్లడిల్లిపోతున్నారు. మొంథా తుపాన్ ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేసింది. మొంథా తుపాన్ నాగులుప్పలపాడు మండలంలోని అనేక గ్రామాలను ముంచేసింది. గుండ్లకమ్మ జలాశయం నుండి 1,50,000కి క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు తోడవడంతో మండలంలోని అనేక గ్రామాలు ముంపు గురయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయాలతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు నీటిలోనే మునిగిపోయాయి. రైతులు సాగు చేపట్టిన నారుమళ్ళు, కూరగాయ పంటలు, మిరప, పశుగ్రాసం పంటలు పూర్తిగా నీటిలో మునిగి పోయాయి. ప్రాణ నష్టం లేకపోయినా ఆస్తి నష్టం ఎక్కువగా సంభవించింది. అనేక గ్రామాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గుండ్లకమ్మ సమీపంలోని మద్దిరాలపాడు, చదలవాడ, ఉప్పలపాడు, చేగురుపాడు, నాగులప్పలపాడు, ఉప్పుగుండూరు, తిమ్మసముద్రం, ఈదుముడి, ముప్పాళ్ళ, మద్దిరాల గ్రామాలతో పాటు లోతట్టు ఉన్న ఓవన్నపాలెం, మాచవరం, రాపర్ల, చవటపాలెం గ్రామాల్లో పత్తి పంట పూర్తిగా పోయింది. సోమ, మంగళ వారాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఒంగోలు- కర్నూలు, చెన్నై- కలకత్తా, ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారుల పైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. ఒంగోలు నగరపాలక సంస్థకు రూ.10.5 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.



మొత్తం 26 రహదారులు, 4 కిలోమీటర్ల కాలువలు, 350 వీధిదీపాలు దెబ్బ తిన్నాయి. లైలా తుపాన్ తరువాత ఇదే పెద్దదని, సుమారు 15ఏళ్ల కిందట లైలా తుపాన్ సమయంలో రికార్డు స్థాయిలో వరద నీరు చేరింది. ప్రస్తుతం ఒక్క రోజులోనే 29.5 సెంమీ వర్షపాతం కురవడంతో ఒంగోలు నగరం జలమయమైంది. నగరానికి ఆనుకుని ఉన్న చెరువులు, అలుగులు పారడంతో వరద నీరు చుట్టుముట్టింది. మొంథా తుపాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా వీచిన ఈదురు గాలులకు పలు చోట విద్యుత్ స్తంభాలు నేలకు వరగా మరికొన్ని చోట్ల పరివర్తకాలు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. మరో 35 విద్యుత్ పరివర్తకాలు, 216 స్తంభాలు, 22 కిలోమీటర్ల మేర తీగలు దెబ్బతిన్నాయి. తుపాన్ కారణంగా రూ.38లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. జిల్లాలో మొత్తం 799 సాగునీటి చెరువులు ఉండగా, 105 చెరువులు పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్నాయి. తుపాన్ ప్రభావం తో కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుకు భారీ వరద నీరు వచ్చి చేరింది. 14గేట్లు తెరిచి ప్రాజెక్టు నుంచి లక్షా 50 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదిలిపెట్టారు. ఒక్క సారిగా అన్ని గేట్లు ఎత్తడంతో పలు గ్రామాల్లోకి వరద నీరు చేరింది. మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు, నందిపాడు, కొలచనకోట, వెల్లంపల్లి, మల్లవరం, తెల్లపాడు, రాచవారిపాలెం, కీర్తిపాడు, నాగన్నపాలెం గ్రామాల్లోకి గుండ్లకమ్మ నీరు చేరింది. కొలచనకోట ఎస్సీ కాలనీలోకి వరద నీరు చేరడంతో ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. నాగులుప్పలపాడు మండలంలో చదలవాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి నీరు వెళ్ళడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రకాశం జిల్లా రైతాంగాన్ని తీవ్రంగా మొంథా తపాన్ దెబ్బతీసింది. పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 10274 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతిన్నాయి. 870.18 హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టపోయాయి. ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నివేదిక పంపినట్లు సమాచారం.

# కూటమి ప్రజాప్రతినిధులే ఓ మాఫియా

### - మద్యం, ఇసుక దందాలు... ఆపై భూకబ్జాలు - రైతాంగం గురించి పట్టించుకోవట్లేదు - వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులే మాఫియాగా తయారై పేదల బియ్యం, మద్యం, ఇసుక దందాలతోపాటు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత నిరాదరణకు గురవుతున్న రంగం వ్యవసాయ రంగమని పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో రెండు ఖరీఫ్‌లు, ఒక రబీ సీజన్ ముగిసి మరో రబీ సీజన్ ప్రారంభమైందన్నారు. అయితే ప్రతి సీజన్‌లోనూ విత్తనాలు లేక ఎరువులు అందక పండిన పంటకు గిట్టుబాటు ధరలేక నష్టపోయిన పంటకు బీమా రాక రైతులు నిరాదరణకు గురవుతున్నారన్నారు. రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా విత్తన పంపిణీ చేయకపోగా ఇప్పుడు రైతుల రిజిస్ట్రేషన్ చేస్తామంటుండటం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తు మంత్రి పయ్యావుల కేశవ్ డిపిఆర్‌సి సమావేశంలోనే ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని చెప్పినా నేటికీ ఆచరణలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో గిట్టుబాటు ధరలేక టమోట పంటను మాత్రమే పారబోసే వారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఉద్యాన పంటలను కూడా గిట్టుబాటు ధరలేక రోడ్డుపై పారవేసే పరిస్థితి తొలిసారి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు టిడిపికి చెందిన రాయదుర్గం ఎమ్మెల్యే గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ ఆ శాఖ మంత్రికి లేఖ రాయడం జిల్లాలోని రైతుల దయనీయ




పరిస్థితిని తెలియజేస్తోందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే గతంలో లాగ రైతుల ఆత్మహత్యలు, రైతుల వలసలు తప్పవన్న ఆందోళన వ్యక్తం అవుతోందన్నారు. జిల్లా కలెక్టర్ కాని, జిల్లా ఎస్పీ కానీ బాధితులకు భరోసా ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు ఏర్పాటు చేసి పగలు రాత్రిళ్లు లేకుండా అమ్మకాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజా ప్రతినిధుల భూ కబ్జాలు, దౌర్జన్యాలపై కలిసి వచ్చే పార్టీలపై వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఆయన హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, వైసిపి నగర ఉపాధ్యక్షులు రమణారెడ్డి పాల్గొన్నారు.

# దళిత ఆదివాసీలపై హింసను నివారించేందుకు కృషి

గన్నవరం(కృష్ణా), అక్టోబరు 30 ప్రభాతవార్త: దళిత ఆదివాసీ స్త్రీలు, బాలికలపై జరుగుతున్న హింస, లైంగిక వేధింపులను నివారించేందుకు అందరూ కృషిచేయాలని జ్యూరీ సభ్యులు కోరారు. దళితశక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ ఆధ్వర్యంలో విజయవాడలోని ఒప్రయివేటు హోటల్‌లో దళిత ఆదివాసీలపై హింసకు సంబందించిన బాధితులు, సాక్షులతో లీగల్‌క్లినిక్ నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ భైరా కోటేశ్వరావు, సిఐడి నుండి ఐపిఎస్ అధికారి కె.శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, మాజీ సమాచారకమీషనర్ అంబటి సుబ్బారావు, ఎస్సీ అసోసియేషన్ కార్యదర్శి రత్నప్రదీప్, హైకోర్టు న్యాయవాది అభిజులు ఈసమావేశానికి జ్యూరీసభ్యులుగా ఉన్నారు. ఈసందర్భంగా మొత్తం 33 కేసులలో అత్యాచారాలు, ప్రేమపేరుతో లైంగిక వేదింపులు, కులదూషణ తదితర సంఘటనల్లో బాధితులైన తమపై జరిగిన అన్యాయాలను జ్యూరీసభ్యులకు విన్నవించారు. ఈసందర్భంగా జ్యూరీసభ్యులు మాట్లాడుతూ బాధితులకు పరిహారం అందించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు అందరూ కలసికట్టుగా కృషిచేయాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీల విషయంపై సాంఘీకసంక్షేమశాఖా మంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

## కాపులకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**కాపు పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు**

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త: కాపు, బలిజ, ఒంటరి కులాల వారికి 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాపు పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, కన్వీనర్ రావి శ్రీనివాస్‌లు కోరారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. బిసి, ఓసిలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా జనాభా లెక్కల్లో దామాషా ప్రకారం తమకు రిజర్వేషన్లు ఇవ్వాలని ఈ లేఖలో వారు కోరారు. పాలకులు తల్లిదండ్రుల పాత్ర పోషించి దశాబ్దాలుగా తమకు జరుగుతున్న సామాజిక అన్యాయాన్ని నివారించి స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో, నామినేటెడ్ వర్కులు తదితరాల్లో 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.



అత్తి వరదుని మూల స్థానంలో ప్రతిష్ఠించిన దృశ్యం

# అత్తి వరదునికి షోడశాభిషేకాలు

శ్రీకాళహస్తి, అక్టోబరు 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న వైష్ణవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం నత్తనడకన సాగుతుంది. ఏడాదిలో పూర్తి చేయాలని చేపట్టిన నిర్మాణం వివిధ కారణాలతో పూర్తి కాలేదు. దాంతో బాలాలయంలో ఏర్పాటు చేసిన స్వామి చిత్రపటం స్థానంలో 'అత్తి కొయ్యతో' తయారు చేసిన వరదరాజ స్వామి విగ్రహానికి జలాధివాసం పూర్తి చేసిన తరువాత గురువారం శుద్ధి చేయటానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. మూల స్థానంలో ప్రతిష్ఠించామని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. స్వామి వారిని చిత్రపటం నుంచి దారు విగ్రహంలోకి ఆవాహనకు వేద మంత్రాలతో అభిషేకాలు, హోమాలు నిర్వహించామన్నారు. శుద్ధి చేసిన విగ్రహాన్ని మూల స్థానంలో ప్రతిష్ఠించామని తెలిపారు. శుక్రవారం విగ్రహానికి 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద కుమార్ హాజరు కాగా ఆలయ డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి హాజరయ్యారు.



# రైల్వే సీనియర్ డిపిఓగా యం.బాలమురళీధర్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త: అవినీతి, అక్రమాలకు, అవకతవకలకు తావులేకుండా కార్మిక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తానని సీనియర్ డిపిఓ ఎం.బాలమురళీధర్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న క్యాప్రిల్ అరోరా దీర్ఘకాలంగా సెలవులపై ఉండటంతో ప్రస్తుతం జోనల్ ప్రధాన కేంద్రంలో పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిపిఓగా పనిచేస్తున్న యం.బాలమురళీధర్‌కు గుంతకల్లు సీనియర్ డిపిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు.

## విద్యుత్ లైన్లకు నేటి నుంచి

# కరెంట్ సరఫరా

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త: బెంగళూరు-సికింద్రాబాద్- న్యూఢిల్లీ ప్రధాన రైలు మార్గంలో సత్యసాయి జిల్లాలో పూర్తి అయిన విద్యుత్ రైలు మార్గానికి నేటి (ఈనెల 31 శుక్రవారం) నుంచి నిరంతరంగా విద్యుత్ సరఫరా లైవ్ (సజీవంగా) ఉంటుందని రైల్వే అధికారా వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్ యలహంక, ధర్మవరం సెక్షన్ మక్కాజిపల్లి, నాగసముద్రం, ధర్మవరం స్టేషన్‌ల మధ్య ఇటీవల విద్యుదీకరణ పూర్తి అయింది. తాజాగా ఈ సెక్షన్‌లలో పూర్తైన 25 వేల కిలోవాల్టుల విద్యుత్ రైలుమార్గానికి అందుబాటులో తెచ్చినందున రైల్వే సిబ్బంది, ప్రజలు, రోడ్డు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచించారు.

# లింగాల మున్నేటి కాజ్‌వేపై ఉధృతంగా వరద ప్రవాహం

### - రాకపోకలు నిలిపివేసిన అధికారులు - వరద తీరుతెన్నులను పరిశీలించిన మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, ఎంపి శివనాథ్, కెడిసిసి చైర్మన్, ఎంఎల్‌ఏ



జగ్గయ్యపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త: మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణా ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తెలంగాణా నుండి ప్రవహిస్తున్న మునేరు ఉగ్రరూపంలో పరుగులు తీస్తోంది. ఆంధ్రప్రదేశ్- తెలంగాణా రాష్ట్రాలకు సరిహద్దు మండలంగా వున్న ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి పరిధిలోని లింగాల వద్ద శిధిలావస్థలోవున్న మునేటి కాజ్‌వేపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ఈరహదారిని అధికారులు మూసివేశారు. బుధవారం రాత్రి నుండి మునేటి వరద అంతకంతకు పెరిగిపోతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో ఇక్కడ దృష్టిసారించింది. అలాగే ఇక్కడకు సమీపంలోని పెనుగంచిప్రోలులో కూడా తిరుపతమ్మతల్లి వారధిని తాకి పైనుండి నీరు ప్రవహి స్తుండటంతో ఇక్కడ కూడా పెనుగంచిప్రోలు, శనగపాడు, ముచ్చింతాల మార్గంలో వాహ నాల రాకపోకలను ఆపివేశారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, విజయవాడ ఎంపి కేసినేని శివనాథ్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ రాజగోపాల్, సిటి కమిషనర్ రామ కృష్ణ, ఆర్‌డిఓ బాలకృష్ణ, సబ్ డివిజన్ పోలీసు అధికారి తిలక్, సిఐ పి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అర్ధరాత్రి వరకు ఎంఎల్‌ఏ రాజగోపాల్ లింగాల మునేటి కాజ్‌వేకు చిట్యాల వైపు అధికారులతో కలిసి వరద పరిస్థితులను సమీక్షించారు. గురువారం ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జగ్గయ్యపేట ప్రాంతానికి విచ్చేసి మునేటి వరదను పరిశీలించారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాసాలకు తరలించండి : మంత్రి సత్యకుమార్‌యాదవ్

మునేటి వరదల కారణంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని నిరంతరం సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. గురువారం రాత్రి లింగాల కాజ్‌వే ముంపు ప్రాంతాన్ని ఎంపి శివనాథ్, కెడిసిసి చైర్మన్ రఘురామ్, ఎంఎల్‌ఏ రాజగోపాల్‌తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పశువులు వరద ప్రవాహాల్లో కొట్టుకుపోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



కాగా గురువారం ఉదయం ఎంఎల్‌ఏ రాజగోపాల్ పోలంపల్లి మునేటి డ్యామ్‌ను ఆయకట్టు రైతులతో కలిసి పరిశీలించారు. డ్యామ్ పైభాగంలో చిన్నబుంగ పడి కాల్వలోకి నీరు చేరుతున్న ప్రమాదాన్ని గమనించిన స్థానిక టిడిపి నాయకులు రైతులతో కలిసి ట్రాక్టర్లు, జెసిబిలతో మట్టి తోలించి బుంగ పూడ్చటం అభినందనీయమన్నారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ గౌరవరం గ్రామంలో వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిం చారు. వరదల వల్ల వాటిల్లిన నష్టాల గురించి మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు రఘురామ్‌కు విన్నవించారు. ప్రభుత్వపరంగా అవసరమైన సాయం అందించేందుకు కృషిచేస్తానని రఘురామ్ భరోసా ఇచ్చారు.

Tera page-8.30.10.25.qxd:Tera page-8.30.10.25.qxd 1/1/02 6:05 AM Page 1



# తార



# హై వోల్టేజ్ డ్రామా ప్రేక్షకుల్ని సర్ ప్రైజ్ చేస్తుంది
## డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్




**నేషనల్ క్రష్** రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. నేను కాలేజ్ లో ఉన్నప్పుడు చూసిన ఒక ఇన్సిడెంట్ ఆధారంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కథ రాశాను. అప్పట్లో వచ్చిన ఓ పాట కూడా నన్ను ఈ కథ రాసేందుకు ఇన్స్ పైర్ చేసింది. ఇలా టైమ్ ఉన్నప్పుడు కొన్ని స్క్రిప్ట్స్ చేసుకున్నాను. ఆహా వాళ్లు మాకొక ప్రాజెక్ట్ చేయండి అని అడిగారు. వారికి "ది గర్ల్ ఫ్రెండ్" కథ పంపాను. నేను, రశ్మిక, గీతా ఆర్ట్స్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాల్సి ఉండేది. "ది గర్ల్ ఫ్రెండ్" కథను అల్లు అరవింద్ గారు చదివి దీంట్లో సినిమాకు కావాల్సిన కంటెంట్ ఉంది. ఓటీటీకి వద్దు సినిమానే చేద్దామని అన్నారు. రశ్మిక, మా కాంబోలో ముందు అనుకున్న కథ పక్కనపెట్టి ఈ కథనే సినిమాగా మొదలుపెట్టాం.

రశ్మికకు స్క్రిప్ట్ పంపినప్పుడు చదివి చెప్తానంది. రెండు రోజుల్లోనే స్క్రిప్ట్ మొత్తం కంప్లీట్ గా చదివి కాల్ చేసింది.

ఈ మూవీ మనం వెంటనే చేస్తున్నాం, ఇలాంటి కథ ఆడియెన్స్ కు చెప్పాలి, ఒక అమ్మాయిగా నేను ఈ కథకు చాలా కనెక్ట్ అయ్యాను, బయట ఉన్న అమ్మాయిలు అందరికీ నేను ఇచ్చే బిగ్ హగ్ ఈ సినిమా అని చెప్పింది. నేను ఏ కథ రాసినా నా స్నేహితులు సమంత, వెన్నెల కిషోర్, అడివి శేష్, డైరెక్టర్ సుజీత్..ఇలా కొంతమందికి పంపిస్తుంటా. అలా "ది గర్ల్ ఫ్రెండ్" కథ కూడా పంపాను. సమంతను ఈ సినిమాలో హీరోయిన్‌గా అనుకున్నారనే వార్తలూ వచ్చాయి. సమంత ఈ స్క్రిప్ట్ చదివాక, నేను కాదు మరొక హీరోయిన్ అయితేనే ఈ మూవీకి బాగుంటారని సజెషన్ ఇచ్చింది. టీజర్, ట్రైలర్ లో ఆడియెన్స్ ను కావాలనే మిస్ డైరెక్ట్ చేశాం. మెయిన్ కంటెంట్ థియేటర్ లో చూస్తేనే ఎంజాయ్ చేస్తారు. మీకు ట్రైలర్ లో ఉన్న హై వోల్టేజ్ ఇంటెన్స్ డ్రామానే సెకండాఫ్ లో ఉంటుంది. ఈ డ్రామా సర్ ప్రైజ్ చేస్తుంది. ఒక జంట లైఫ్ లో ఇలా జరిగింది అనేది నాకు తెలిసిన పద్ధతిలో చూపించాను. అంతే కానీ ఎలాంటి సందేశాలు, నీతులు చెప్పలేదు. సినిమా చూసి ఆడియెన్స్ ఆలోచించుకుంటారనే నమ్మకం ఉంది. రశ్మిక యానిమల్ సినిమా రిలీజై వందల కోట్ల రూపాయల వసూళ్లు సాధిస్తున్నప్పుడు నాకు కొంచెం భయమేసింది. రశ్మికను ఇంత రియలిస్టిక్ గా చూపిస్తున్నాం, అక్కడేమో యానిమల్ ఆడియెన్స్ మీద మరో ఇంప్రెషన్ వేస్తోంది అని అనుకున్నా. రశ్మికకు నా సందేహం తెలిసి, ఈ కథకు మీరు నన్ను ఇలాగే స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయాలి. రియలిస్టిగానే నా క్యారెక్టర్ కనిపించాలి అని సపోర్ట్ చేసింది. మనం వుమెన్ సెంట్రిక్ మూవీస్ అని పిలుస్తుంటాం కానీ ఆ ముద్ర పోయేందుకు ఇంకా చాలా టైమ్ పడుతుంది. ఈ కథలో హీరో హీరోయిన్ ఇద్దరి పాత్రలకు ఇంపార్టెన్స్ ఉంటుంది. హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో కథను చూపిస్తున్నాం.

"ది గర్ల్ ఫ్రెండ్" మూవీలోని విక్రమ్ క్యారెక్టర్ కోసం సెర్చ్ చేశాను. ఈ అబ్బాయి కాలేజ్ లో అడుగుపెట్టగానే చాలామంది అమ్మాయిలు ఇష్టపడతారు అనేలా కనిపించాలి అనుకున్నా. దసరా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో దీక్షిత్ ను చూసి ఇతను విక్రమ్ క్యారెక్టర్ కు బాగుంటాడు అనిపించింది. మూవీలో హీరో హీరోయిన్స్ పీజీ స్టూడెంట్స్. ఒక లెక్టరర్ రోల్ ఉంది. ఆ క్యారెక్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేస్తే బాగుంటుంది అనిపించింది. ఆయనను అప్రోచ్ అయితే వద్దు, నన్ను స్క్రీన్ మీద చూడగానే ఆడియెన్స్ నవ్వుతారు అని రిజెక్ట్ చేశారు. చివరకు ఆ రోల్ నేనేచేయాల్సి వచ్చింది. అనూ ఇమ్మాన్యుయేల్ కూడా తన క్యారెక్టర్ కు పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వాహాబ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన మ్యూజిక్ తో మూవీలోని ఫీల్ మరింత పెరిగింది. తనతో వర్క్ చేసిన ఎక్స్ పీరియన్స్ బాగుంది. నా లైఫ్ లో నేను చూసినవి, చదివినవి, తెలుసుకున్న ఇన్సిడెంట్స్ నుంచి ఇన్స్ పైర్ అయి కథ రాస్తుంటాను. దర్శకుడిగా నాకొక తరహా, ఒక ముద్ర ఉండాలని ఎప్పుడూ కోరుకోలేదు. నేను కొన్ని మూవీస్ చేశాక అందులో నా తరహా విలువలు, నమ్మకాలు చూసి ఆడియెన్స్ కు రాహుల్ డైరెక్షన్ లో ఇలాంటి సెన్సిబిలిటీస్ ఉన్నాయి.



## ఇంకా వెయిటింగ్‌లోనే..

**ఉప్పెన** భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన ఆతర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు ఈ3 సినిమాలు అమ్మడికి మంచి బజ్ తీసుకు రాగా ఇక ఆ తర్వాత చేసిన ప్రతి సినిమా గ్రాఫ్ పడిపోయేలా చేసింది కానీ అమ్మడికి ఏమాత్రం వర్క్ అవుట్ అవ్వలేదు. చివరగా మనమే అంటూ శర్వానంద్‌తో ఒక అటెంప్ట్ చేసింది. అది కూడా ఆడియన్స్‌ని ఏమాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. బేబమ్మగా పాపులారిటీ తెచ్చుకున్నా కూడా కృతికి అసలు ఛాన్స్ లు రావట్లేదు. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. అమ్మడు తమిళ్ లో ప్రయత్నాలు.. ఐతే తెలుగులో ఎలాగు అవకాశాలు లేవని అమ్మడు తమిళ్ లో తన ప్రయత్నాలు మొదలు పెట్టింది. రవి మోహన్ తో జినీ సినిమా ఏడాది క్రితమే చేసినా అది ఇంకా రిలీజ్ కాలేదు. డిసెంబర్ లో ఆ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరోపక్క యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె అంటూ మరో సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా అసలైతే ఈ దీవాళికి రిలీజ్ అవ్వాల్సింది కానీ డ్యూడ్ రిలీజ్ ఉండటం వల్ల ప్రదీప్ ఎల్.ఐ.కె వాయిదా పడింది.ప్రదీప్ డ్యూడ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి కృతి శెట్టి ఎల్.ఐ.కె మీద తన హోప్స్ అన్ని పెట్టుకుంది. అంతేకాదు ప్రదీప్ సినిమాలు తెలుగులోకూడామంచి బజ్ ఏర్పరచుకుంటున్నాయి. గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్.. ఈమధ్య సోషల్ మీడియా ఫోటో షూట్స్ లో కూడా తన స్కిన్ షోతో ఎట్రాక్ చేస్తుంది. ఫోటో షూట్స్ వల్ల ఛాన్స్ లు వస్తాయా అన్నది కన్ఫర్మ్ గా చెప్పడం కష్టం కానీ ఆడియన్స్ కి తన గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్ మాత్రం చాలా మంది హీరోయిన్స్ కి బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఎల్.ఐ.కె, జినీ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లోనే రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నాయి. ఈ రెండు సినిమాలు సక్సెస్ ఐతే కోలీవుడ్ లో అయినా బిజీ అవ్వాలని చూస్తుంది కృతి శెట్టి. ఐతే పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న టాలీవుడ్ మీదే కృతి ఫస్ట్ ఫోకస్ చేస్తుందని తెలుస్తుంది. ఐతే ఉప్పెన హిట్ తర్వాత వచ్చిన ప్రతి ఛాన్స్‌ని కాదనకుండా చేసిన అమ్మడు ఆ టైం లోనే కాస్త ఆచి తూచి స్టోరీస్ ఎంపిక చేసుకుని ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేద్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ హనుమాన్ తర్వాత తన సినిమా టిక్‌యూనివర్స్‌ని ఆ సినిమా తోనే అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

# 130 యేళ్ల వేడుకలో రష్మిక షో ..

**రశ్మిక మందన్న** ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు స్వరోవ్స్కి కార్యక్రమంలో పాల్గొంది. లాస్ ఏంజిల్స్‌లో స్వరోవ్స్కి నిర్వహించిన మాస్టర్స్ ఆఫ్ లైఫ్ లో రష్మిక మెరిసింది. 130 ఏళ్ల అసాధారణ డిజైనర్ మోడల్స్‌ను ఈ కార్యక్రమంలో సదరు సంస్థ ప్రదర్శించింది. ఎంతో మంది సినీ ప్రముఖులు, మోడల్స్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మన నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రష్మిక ధరించిన ఔట్ ఫిట్, ఆమె ధరించిన ఆభరణాలు ఆకట్టుకున్నాయి. మోడల్‌గా రష్మిక మరోసారి ఆకట్టుకుంది అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ వస్తున్నారు. రష్మిక మందన్న బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్... బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్ ధరించిన రష్మిక మందన్న దానికి తగ్గట్లుగా నెక్ డైమండ్ చౌకర్ ను ధరించడం ద్వారా మరింత అందంగా కనిపిస్తుంది. ఆమె మేకోవర్ సైతం సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండటంతో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగానే రష్మిక మందన్న అందమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందమైన ఫోటోలతో అలరిస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రష్మిక మందన్న ట్రెండీ లుక్ మెప్పించే విధంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉండటం వల్లే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా రష్మిక వెలుగు వెలుగుతోంది అంటూ సినీ విశ్లేషకులు సైతం సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్నారు. రష్మిక సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నా ఇలాంటి కార్యక్రమాలకు హాజరు కావడం ద్వారా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. ఛావా సినిమాతో బ్లాక్ బస్టర్ విజయం... ఇక రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాది ఇప్పటికే ఛావా, సికిందర్, కుబేరా, థామా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలోని రష్మిక మందన్న పాత్రకు మంచి మార్కులు దక్కాయి. బాలీవుడ్‌లోనూ ఈమె క్రేజ్ మరింతగా పెరిగే విధంగా ఛావా సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. వరుస విజయాలతో ఏకంగా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. కానీ ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. అయినా కూడా బాలీవుడ్‌లో రష్మిక మందన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. సోషల్ మీడియాలోనూ ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి, ఆమె స్టార్‌డం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో రష్మిక... ఇటీవల రష్మిక థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో రూపొందిన థామా సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను భయపెట్టలేక పోయింది. అయితే రష్మిక పాత్రకు, ఆమె నటకు మంచి మార్కులు దక్కాయి. హర్రర్ సినిమాల్లోనూ రష్మిక నటించగలదు అని థామా సినిమా నిరూపించింది. ఇక మరో లేడీ ఓరియంటెడ్ మూవీ ది గర్ల్ ఫ్రెండ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రష్మిక మందన్న రెడీగా ఉంది. ఇదే ఏడాదిలో ఆ సినిమా కూడా రాబోతుంది. వచ్చే నెలలో విడుదల కాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ట్రైలర్‌కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో పాటు, మంచి పాత్రలో రష్మిక కనిపించబోతుంది అనే నమ్మకం, విశ్వాసం కలిగించింది.

# 'అరుంధతి' రీమేక్ కోసం
## తెలుగు హీరోయిన్ ఫైనల్ అయ్యిందా?

**ఇండియన్** సినిమా దగ్గర హారర్ థ్రిల్లర్




సినిమాలు ఒకింత తక్కువే. కామెడీ కలిపేసి ఇప్పుడు వస్తున్నాయి కానీ ప్రాపర్ హారర్ సినిమాల లిస్ట్ లో మాత్రం తక్కువే కనిపిస్తాయి. అలాంటి తక్కువ సినిమాల్లో కూడా డెఫినెట్‌గా ఉండే సినిమా అందులో మన తెలుగు సినిమా.అరుంధతి" కూడా ఒకటి. మరి ఈ సినిమాకి రీమేక్ కోసం తెలుగు బ్యూటీ శ్రీలీల లాక్ అయినట్టు వచ్చిన టాక్ వైరల్ అవుతుంది.అదేంటి ఆల్రెడీ తెలుగు సినిమా మళ్లీ తెలుగు హీరోయిన్ తో రీమేక్ అను కుంటున్నారా? ఇది తెలుగు లో కాదు హిందీలో సినిమాకి అట. హిందీలో ఎప్పుడు నుంచో పలువురు స్టార్ హీరోయిన్స్ తో అరుంధతి రీమేక్ కి ప్లాన్స్ జరిగాయి. కాని అది ఫైనల్ గా శ్రీలీల వరకు వచ్చింది అంటూ కొత్త రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకూ నిజం ఉంది అనేది కాలమే నిర్ణయించాలి.

# నవంబర్ 21న ముందుకు రానున్న 'అగ్లీ'

**నందు,** అవిక గోర్ జంటగా నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్న రొమాంటిక్ థ్రిల్లర్ 'అగ్లీ స్టోరీ'నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో రానున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.నటీనటులు : నందు, అవికాగోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్రా నయన్

బ్యానర్ : రియా జియా ప్రొడక్షన్స్

ప్రొద్యుసర్ : సుభాషిని, కొండా లక్ష్మణ్

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్

సహ నిర్మాతలు : రాజ్ నాగ్, అశ్విని శ్రీకృష్ణ

కెమెరా: శ్రీసాయికుమార్ దారా

, ఎడిటింగ్ : శ్రీకాంత్ పట్నాయక్

: సంగీతం: శ్రవణ్ భరద్వాజ్

ఆర్ట్ డైరెక్టర్ : విఠల్ కోసనం,



పి ఆర్ ఓ: మధు వి ఆర్. డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం.


# రాకింగ్‌స్టార్ యుష్ హీరోగా 'టాక్సిక్'



**మార్చి 19,** 2026లో రాకింగ్ స్టార్ యష్ భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్': ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ రిలీజ్.. రూమర్స్‌కి చెక్ పెట్టిన మేకర్స్‌రాకింగ్ స్టార్ యశ్ హీరో గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టాక్సిక్ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి విడుదల తేదీపై క్లారిటీ తీసుకున్నారు.'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్ సినిమా రిలీజ్ డేట్‌పై వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు. సినిమా రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని ప్రకటించారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్‌లో భాగంగా విఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో వైపు యష్ ముంబైలో రామాయణ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. టాక్సిక్ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ వర్క్ ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతుందని తెలియ జేశారు.ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాక్సిక్ మూవీ మార్చి 19, 2026లో విడుదలవుతుందని పేర్కొంది. మెయిన్ ఫెస్టివల్స్ సీజన్ సందర్భంగా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్ రిలీజ్ కానుంది. గుడి పడ్వా, ఉగాది సహా ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలు ఒకేసారి వస్తున్నాయి.

వీటితో పాటు ఈద్ పండుగ ఉండటం వల్ల ఈ రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర సినిమా భారీ ప్రభావం చూపనుంది. కెజియఫ్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తోన్న సినిమా'టాక్సిక్': ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది.దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.రీజువి ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా ఒకేసారి విడుదలవుతూ ఈ పండుగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు సిద్ధమవుతోంది .

# 'మహా కాళి' ఫస్ట్‌లుక్



**ఇలా** ఆ యూని వర్స్ లో భాగంగా తెరకెక్కిస్తున్న లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో చిత్రమే "మహా కాళి".దర్శకు రాలుపూజాకొల్లూరు తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ ఇంకా మహా కాళీగా ఎవరు కనిపిస్తారు అనేది రివీల్ చేసారు. ఒక ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో కన్నడ నటి రీసెంట్‌గా కింగ్డమ్‌లో కనిపించిన నటి భూమి శెట్టి నటిస్తున్నట్టు రివీల్ చేశారు.దీనితో ఈ సాలిడ్ అప్డేట్ సోషల్ మీడియాని టేకోవర్ చేసింది. ఇక ఈ సినిమా పనులు శరవేగంగా కొనసాగుతుండగా త్వరలోనే మరిన్ని డీటెయిల్స్ బయటకి రానున్నాయి.

# నవంబర్ 1, 2 తేదీల్లో సినిమాటికా ఎక్స్‌పో

## పి.జి. విందా, మేనేజింగ్ డైరెక్టర్

**సినిమా** అనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేది సాంకేతికత, సృజనాత్మకత, మరియు కొత్త ఆవిష్కరణలు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ బీ।దిదిలో నవంబర్ 1-2 తేదీలలో జరిగే ఈ సినిమాటికా ఎక్స్పో 2025" ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను నేను, వ సినిక క్రియేటర్స్ కౌన్సిల్‌ఖి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, ।..సహకారంతో నిర్వహిస్తున్నాము. ఈ 3వ ఎడిషన్‌లో ఫుజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, .., వర్చువల్ ప్రొడక్షన్, తి। ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాప్‌లు నెట్‌వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ ....." ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మ్‌టెక్ ఎక్స్పోగా చిసినిమాటికా" గుర్తింపు పొందింది. 2024లో వర్చువల్



ప్రొడక్షన్ మరియు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది. 2025లో మన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు'హాలీవుడ్ టు హైదరాబాద్" కాన్సెప్ట్‌తో భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం...."

ఈ నినాదం కేవలం మాట కాదు, మన దిశను నిర్వచించే దారి. ఇది ఒక ఎక్స్పో కాదు. ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి.

## ఆసియా యూత్ గేమ్స్ బాక్సింగ్‌లో
# ఖుషీ, అహానా, చంద్రికకు గోల్డ్

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025లో భారత మహిళా బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. బహ్రెయిన్‌లోని మనామాలో గురువారం జరిగిన 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో మూడు బంగారు పతకాలను గెలుచుకున్నారు. అలాగే బాలుర 50 కేజీల బాక్సింగ్ ఈవెంట్‌లో లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్‌ఖోంగ్‌బామ్ రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. ఖుషీ చంద్ (46



కిలోలు), అహానా శర్మ (50 కిలోలు), మరియు చంద్రిక పూజారి (54 కిలోలు) తమ తమ ఫైనల్స్‌లో ఆధిపత్యం చెలాయించి గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నారు. ఖుషీ మరియు చంద్రిక తమ చైనీస్ (41) మరియు ఉజ్బెకిస్తానీ (50) ప్రత్యర్థులపై అద్భుతమైన విజయాలు సాధించగా, అహానా మూడు స్టాండింగ్ కౌంట్‌లతో ఉత్తర కొరియా బాక్సర్‌పై మొదటి రౌండ్ ఆర్ఎస్‌సి విజయాన్ని సాధించింది. బాలుర విభాగంలో, భారతదేశపు ఏకైకఫైనలిస్ట్ లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్ ఖోంగ్‌బామ్ కజకిస్తాన్‌కు చెందిన జుమగలి నూర్మాఖాన్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోయి రజత పతకంతో సంతృప్తి చెందాడు. ఇక బీచ్ రెజ్లింగ్ మరియు జూడో వంటి ఇతర క్రీడలలో కూడా భారత్‌కు పతక అవకాశాలు ఉన్నాయి. బీచ్ రెజ్లింగ్‌లో ఇప్పటికే ఐదుగురు అథ్లెట్లు సెమీఫైనల్‌కు చేరుకోగా, ముగ్గురు భారతీయ జూడోకాస్ కూడా సెమీస్‌కు చేరుకున్నారు.

## తొలి అనధికారిక టెస్ట్‌లో..
# భారత్‌పై దక్షిణాఫ్రికా పైచేయి

**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్ తొలి రోజు దక్షిణాఫ్రికా పై చేయిగా నిలిచింది. బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా గురువారం జరిగిన మొదటి రోజు ప్రోటీస్ జట్టు డే వన్ ఆట ముగిసే సమయానికి 85.2 ఓవర్లఓ 9 వికెట్లు నష్టానికి 299 పరుగులు చేసింది. క్రీజులో షెపో మోరెకి (4), కుషేే సెలె (0) ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో జోర్డాన్ హర్మ్‌మాన్ (71), హంజా (66), రుబిన్ హెర్మాన్ (54) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ మార్క్వ అకెర్మాన్ (18) పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. భారత్ బౌర్లలో ముంబై స్పిన్నర్ తనీష్ కొటియన్ 4 వికెట్లుతో సత్తా చాటగా, మానవ్ సుత్తర్ 2, అన్షుల్ కాంబోస్, ఖాలీల్ అహ్మద్ తలా వికెట్ సాధించారు. కాగా ఇండియా జట్టుకు సీనియర్ వికెట్‌కీపర్, బ్యాటర్ పంత్ నాయకత్వం వహిస్తు



న్నాడు.గాయం నుండి పూర్తి గా కోలుకోవడంతో భారత్ తరపున దక్షిణాఫ్రికాతో జరిగే అనధికారిక మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం లభించింది. ఇక రెండో అనధికారిక టెస్ట్‌లో కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ వంటి సీనియర్ ప్లేయర్లు కూడా ఆడనున్నారు.




# ప్రీక్వార్టర్ ఫైనల్‌కు శ్రీవల్లి, సహజ

**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్‌లో శ్రీవల్లి, సహజ దూసుకుపోతున్నారు. 2025 డబ్ల్యూటిఎ 250 చెన్నై ఓపెన్‌లో భారత స్టార్లు సహజ యమలపల్లి మరియు శ్రీవల్లి భమిడిపాటి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. గురువారం ఈ చెన్నై ఓపెన్‌లో సహజా 6-4, 6-2తో ఇండోనేషియాకు చెందిన ప్రిస్కా నుగ్రోహోపై విజయం సాధించింది. అదే సమయంలో శ్రీవల్లి 6-1, 6-4తో తోటి దేశస్థుడు, 16 ఏళ్ల మాయ రాజేశ్వర న్‌ను ఓడించింది. 2006 బెంగళూరు ఓపెన్ ఇద్దరు భారతీయులు సింగిల్స్ డబ్ల్యూటిఎ టూర్ ఈవెంట్‌లో రెండవ రౌండ్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. మొత్తం భారతదేశంతో జరిగిన పోరులో, శ్రీవల్లి తొలి సెట్‌లో తన యువ స్వదేశీయురాలిపై విజయం సాధించింది. రెండు బ్రేక్‌లను మార్చిన తర్వాత దాన్ని సులభంగా గెలుచుకుంది. రెండవ సెట్‌లో, ఇద్దరు ఆటగాళ్లు సర్వ్ పట్టుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు, కానీ శ్రీవల్లి చివరికి 6-4తో గెలిచింది, మూడుసార్లు బ్రేక్ చేయబడిన మాయ కంటే ఒక బ్రేక్ తక్కువగా సాధించింది. తదుపరి జరిగే రెండో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 7వ సీడ్ కింబర్లీ బిరెల్‌తో తలపడనున్న శ్రీవల్లి ఇప్పుడు కష్టతరమైన సవాల్‌ను ఎదుర్కోనుంది. మరోవైపు, సహజా రెండవ రౌండ్‌లో టాప్ 100 ర్యాంక్‌లో ఉన్న క్రీడాకారిణితో తలపడుతోంది. ప్రపంచ ర్యాంక్‌లో 78వ స్థానంలో ఉన్న క్రొయేషియాకు చెందిన మూడవ సీడ్ డోనా వెకిక్‌ను ఎదుర్కొంటోంది. ఇక డబుల్స్ విభాగంలో కూడా భారతదేశం బలమైన ప్రదర్శన ఇచ్చింది. ఇద్దరు భారతీయ జంటలు రియా భాటియా మరియు రుతుజా భోసాలే, మాయా రాజేశ్వరన్ మరియు వైష్ణవి అడ్కర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

## వన్డే వరల్డ్ కప్‌కు..
# టీమిండియాలో నో ప్లేస్
### 15 మంది ఆటగాళ్లు ఫిక్స్.. భారత్ జట్టులో సిరాజ్, జైస్వాల్ ఔట్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచ కప్ 2027 దక్షిణాఫ్రికాలో జరగనుంది. ఈ ప్రపంచ కప్ కోసం జట్లు ఇప్ప టికే సన్నాహాలు ప్రారంభించాయి. భారత్ కూడా జట్టు కూర్పును దాదాపు ఖరారు చేసుకుంటూ వన్డే ప్రపంచ కప్‌కు సిద్ధమవుతోంది. ఇందుకు గాను వన్డే ప్రపంచ కప్ కోసం టీమిండియాలో 15 మంది సభ్యుల జట్టును ఖరారు చేశారు. అయితే మహమ్మద్ సిరాజ్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను పక్కన పెట్టనున్నట్లు సమాచారం. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ళు కూడా 2027 వన్డే ప్రపంచ కప్‌లోకి తీసుకుంటున్నారు. అందుకే ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో ఇద్దరికీ అవకాశం కల్పించారు. రోహిత్ శర్మ జట్టులో ఉండే అవకాశం ఉన్నందున యశస్వి స్థానం కష్టం. అందువల్ల, జైస్వా ల్ స్థానం దక్కించుకోవడం కష్టం. హర్షిత్ రాణా జట్టులో స్థిరంగా ఉండటం వల్ల మహ్మద్ సిరాజ్ స్థానం కూడా కష్టం. ఇక జట్టులో స్థానం పొందేవారిపై ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ కోసం భారత జట్టుకు శుభ్‌మన్



గిల్ నాయకత్వం వహించనున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లను జట్టులో చేర్చేందుకు సెలక్టర్ల కమిటీ నిర్ణయం తీసుకుంది. అదనంగా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు జట్టులో చోటు సంపాదించడంతో బలాబలాలను బేరీజు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2027 వన్డే ప్రపంచ కప్‌నకు ప్రాబబుల్ భారత జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, మహమ్మద్ షమీ ఉన్నారు.

## కెనడియన్ మహిళల ఓపెన్‌లో
# సెమీఫైనల్‌లో అనాహత్ ఓటమి

**న్యూఢిల్లీ:** భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ కెనడియన్ ఉమెన్స్ ఓపెన్‌లో సెమీఫైనల్‌లోనే నిష్క్రమించింది. పిఎస్ఎ స్క్వాష్ టూర్‌లో ఇప్పటివరకు ఆమె అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో 17 ఏళ్ల అనహత్ టాప్20 ఆటగాళ్లపై రెండు విజయాలతో మొదటిసారి పిఎస్ఎ సిల్వర్‌టైర్



టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే తాజాగా జరిగిన సెమీఫైనల్లో, ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాల్గవ సీడ్ జార్జినా కెన్నెడీ చేతిలో 5-11, 8-11, 10-12 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్స్‌లో అగ్రస్థానంలో ఉన్న క్రీడాకారిణిపై ఆమె తన తొలి విజయాన్ని నమోదు చేసింది. అక్కడ ఆమె బెల్జియంకు చెందిన ప్రపంచ నం.7 టిన్నే గిలిస్‌ను వరుస గేమ్‌లలో ఓడించింది. ప్రపంచంలో 43వ ర్యాంక్‌లో ఉన్న అనహత్ ఇప్పుడు ప్రపంచ టాప్20 ర్యాంకింగ్స్ వైపు పెద్ద అడుగులు వేస్తోంది. ఆమె ఇప్పుడు నవంబర్ రెండవ వారంలో జరిగే చైనా ఓపెన్ 2025లో పోటీపడుతుంది. ఇది గోల్డ్‌టైర్ టోర్నమెంట్, కెనడియన్ ఓపెన్ కంటే ఒక లెవెల్ పైన ఉంటుంది. అనహత్ ఈజిప్ట్‌కు చెందిన ప్రపంచ 16వ ర్యాంకర్ సనా ఇబ్రహీంతో తన మొదటి రౌండ్ మ్యాచ్‌తో ప్రారంభించనుంది.

## ఉద్యోగుల తొలగింపుకోసం
# బిలియన్ల కొద్దీ డాలర్ల ఖర్చు




### కార్పొరేట్ ఐటి దిగ్గజాల్లో బ్రాండ్ ఇమేజ్‌కోసం తాపత్రయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రపంచ ఐటీ దిగ్గజాలు ఉద్యోగులను తొలగించేందుకే బిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు చేస్తున్నాయి. సివరెన్స్ ప్యాకేజీలు, ఇతర ప్రయోజనాల రూపంలో భారీ మొత్తాలను చెల్లిస్తున్నాయి. ఇది చూడ్డానికి వింతగా అనిపించినా, దీని వెనుక ఒక పక్కా వ్యాపార వ్యూహం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపడం, ఏఐ యుగానికి అనుగుణంగా కంపెనీలను పునర్వ్యవస్థీక రించడమే ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు కారణం. భారీ మొత్తంలో సెవరెన్స్ ప్యాకేజీలు ఇవ్వడం వల్ల కంపెనీలకు స్వల్పకాలంలో ఆర్థిక భారం పడినప్పటికీ, దీర్ఘకాలంలో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. "భారీగా సెవరెన్స్ ప్యాకేజీ ఇవ్వడం వల్ల కంపెనీ బ్రాండ్ విలువ దెబ్బతినకుండా ఉంటుంది. న్యాయపరమైన చిక్కులు తలెత్తవు. భవిష్యత్తులో జీతాల భారం తగ్గి, కంపెనీ ఆర్థిక నిర్మాణం మెరుగుపడుతుంది" అని ఎంబ్రేస్ కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు శ్రుతి స్వరూప్ వివరించారు.

టెక్నాలజీ రంగంలో కంపెనీ ప్రతిష్ఠ అనేది నియామకాలకు, కస్టమర్ల నమ్మకానికి చాలా కీలకమని, అందుకే ప్రతికూల ప్రచారాన్ని నివారించేందుకు కంపెనీలు ఇలాంటి ఖరీదైన మార్గాలను ఎంచుకుంటాయని ఆమె తెలిపారు. భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కూడా ఇటీవల ఏఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణలో భాగంగా 20,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందుకోసం సెవరెన్స్ ప్యాకేజీల కింద ఒకేసారి రూ. 1,135 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది.

ఈ ప్యాకేజీలో మూడు నెలల నోటీస్ పీరియడ్ జీతంతో పాటు, అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు వేతనం, ముందస్తు పదవీ విరమణ అవకాశాలు వంటివి ఉన్నాయి. మరోవైపు, గ్లోబల్ టెక్ దిగ్గజం యాక్సెంచర్ గత మూడేళ్లలో సెవరెన్స్ ప్యాకేజీల కోసం ఏకంగా 2 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసింది.

ఆటోమేషన్ దిశగా కంపెనీని మార్చడంలో భాగంగానే ఈ చర్యలు తీసు కుంటున్నట్లు సంస్థ సిఇఒ జూలీ స్వీట్ తెలిపారు. ఇదే బాటలో ఆల్ఫాబెట్ (గూగుల్) 12,000 మంది ఉద్యోగుల తొలగింపునకు బిలియన్ డాలర్లు, మెటా బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేశాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్ వంటి కంపెనీలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రస్తుత లేఆఫ్‌లు కేవలం ఖర్చు తగ్గించుకోవడానికి సంబంధించినవి కాదని, ఏఐ టెక్నాలజీకి అనుగుణంగా వర్క్‌ఫోర్స్‌ను మార్చడంలో భాగమని నిపుణులు చెబుతున్నారు. ఏఐ చేయగల పనుల నుంచి ఉద్యోగులను తొలగించి, ఆ పెట్టుబడిని ఇతర రంగాల్లో పెడుతున్నారు. అందుకే ఈ సెవరెన్స్ ప్యాకేజీలను కంపెనీలు పరివర్తన ఖర్చుగా చూస్తున్నాయని గ్రేట్ లేక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విభవ్ సింగ్ పేర్కొన్నారు.

వాణిజ్యం

# గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ రాబడులు రూ.8.80 లక్షలకోట్లు!



**కాలిఫోర్నియా, అక్టోబరు 30:** టెక్ దిగ్గజం,గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చరిత్ర సృష్టించింది. తన చరిత్రలో తొలిసారిగా ఒకే త్రైమాసికంలో 100 బిలియన్ డాలర్ల సుమారు రూ.8.80 లక్షల కోట్లు ఆదాయాన్ని సాధించి సరికొత్త రికార్డు నమోదు చేసింది. సెర్చ్, క్లౌడ్, యూట్యూబ్ సహా అన్ని కీలక విభాగాల్లోనూ బలమైన రెండంకెల వృద్ధిని సాధించడం వల్లే ఇది సాధ్యమైందని ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. కంపెనీ 2025 మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సుందర్ పిచాయ్ ఈ వివరాలను తెలిపారు. జెమినీ యాప్ నెలవారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 650 మిలియన్లు దాటింది. గత త్రైమాసికంతో పోలిస్తే జెమినీపై వచ్చే ప్రశ్నలు మూడు రెట్లు పెరిగాయని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ కంపెనీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. క్లౌడ్ విభాగం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, ఏఐ ఆధారిత ఆదాయం దీనికి ముఖ్య కారణమని పిచాయ్ అన్నారు. క్లౌడ్ బ్యాక్‌లాగ్ గత క్వార్టర్‌తో పోలిస్తే 46 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 300 మిలియన్ల మార్కును దాటిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 భాషల్లో ప్రారంభించిన ఏఐ మోడ్‌కు రోజూ 75 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారని, ఇది సెర్చ్ ప్రశ్నల పెరుగుదలకు దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు. గూగుల్ సర్వీసెస్ ఆదాయం ఈ త్రైమాసికంలో 14 శాతం వృద్ధితో 87 బిలియన్ డాలర్లకు చేరిందని గూగుల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ తెలిపారు. సెర్చ్, యూట్యూబ్ విభాగాల్లో నమోదైన వృద్ధి దీనికి కారణమని చెప్పారు. గూగుల్ సెర్చ్ ఆదాయం 15 శాతం పెరగ్గా, రిటైల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు ప్రధాన పాత్ర పోషించాయని వివరించారు. యూట్యూబ్ ప్రకటనల ఆదాయం కూడా 15 శాతం పెరిగింది. ఏఐ ఓవర్‌వ్యూస్, ఏఐ మోడ్ వంటి కొత్త ఫీచర్లపై పెడుతున్న పెట్టుబడులు వాణిజ్య పరమైన ప్రశ్నలను పెంచి, ఆదాయాన్ని ఆర్జించడానికి మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాయని ఆయన అన్నారు.

## భారత్‌కు రానున్న
# సత్య నాదెళ్ల



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల త్వరలో భారత్ పర్యటనకు వస్తున్నారు. ఆయన డిసెంబర్‌లో ఢిల్లీ, ముంబయితో పాటు బెంగళూరు నగరాలను సందర్శిస్తారు. ప్రభుత్వ అధికారులు, మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఉద్యోగులను కలుస్తారని తెలుస్తోంది. సత్య నాదెళ్ల తన పర్య టనలో ముఖ్యమైన అనేక ఏఐ సంబంధిత సమావేశాల్లో ప్రసంగిస్తారని కంపెనీ చెపుతోంది. కంపెనీ అధికారికంగా ఆయన పర్యటనను ధ్రువీక రించనప్పటికీ ఈపర్యటన మైక్రోసాఫ్ట్‌కు వ్యూహాత్మకంగా కీలకమైందిగా భావిస్తున్నారు. భారత్‌అమెరికా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ఇటీవల రెండు దేశాలు విభేదాలను పక్కనపెట్టి సాంకేతిక భాగస్వామ్యంపై దృష్టి సారిస్తున్నాయి. మరో వైపు భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా యాప్‌లు, సేవలను ప్రోత్సహిస్తున్నది. జోహో కార్పొరేషన్ వంటి భారతీయ కంపెనీలు మైక్రో సాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలకు ప్రత్యామ్నాయంగా నిలువబోతున్నాయి. ఇదిలా ఉండగా సత్య నాదెళ్ల ఈ యేడాది జనవరిలోనూ భారతలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. దేశంలో ఏఐ రంగంలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టాలనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ ప్రకటించారు. ఈ పర్యటన ఆయన దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశలో మరో ముందడుగుగా భావి స్తున్నారు. భారత్‌లో ఏఐ రంగంలో పోటీ వేగంగా పెరుగుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రాబోయే ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని గూగుల్ ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మద్దతు ఉన్న ఓపెన్ ఏఐ భారతీయ వినియోగదారులకు చాట్‌జీపీటీ గో ఏడాది ఫ్రీ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రకటించింది.

## అమ్మకాల ఒత్తిళ్లతో ఈక్విటీ
## సూచీల లాభాలకు బ్రేక్

**ముంబయి, అక్టోబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగి శాయి. అమ్మకాలతో ఒత్తిడితో మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌లో పోలిస్తే స్వల్ప నష్టాలతో మొదలైన మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. గురు వారం ఉదయం సెన్సెక్స్ 84,



750.90 పాయింట్లవద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,906.95 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్ అత్యల్పంగా 84,312.65 పాయింట్లకు పడిపోయింది. చివరకు 592.67 పాయింట్లు తగ్గి 84,404.46 వద్ద ముగిసింది. నిఫ్టీ176.05 పాయింట్లు తగ్గి 25,877.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,808 షేర్లు రాణించగా 2,167 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ ఒక్కొక్కటి 0.1 శాతం పడిపోయాయి. హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా స్టాక్స్ భారీగా నష్టపోయాయి. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ 0.81 శాతం పడిపోయింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతంతగ్గాయి. ఐటి, ఎఫ్ఎంసిజి, ఆటోరంగాల షేర్లు స్వల్ప నష్టాలను చవిచూశాయి. రియాల్టీమాత్రమే స్వల్పంగా లాభపడింది. 0.13 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్, గ్యాస్ సూచీలు స్వల్పంగా దిగజారాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో కోల్ ఇండియా, లార్సెన్, భారత్ ఎలక్ట్రికల్స్, హిందాల్కో, నెస్లే, మారుతి సుజుకీ, టిఎంపీవీ, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, సిప్లా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతి ఎయిర్‌టెల్, ఇంటర్‌గ్లోబ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ నష్టపోయాయి.

# మలేసియాలో రేజర్‌పే యుపిఐ చెల్లింపులకు ఓకే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపిఐ విదేశాలకు విస్తరిస్తోంది. ఫిన్‌టెక్ సంస్థ రేజర్‌పే, త్వరలోనే మలేషియాలో భారత పర్యాటకులు యూపిఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చని గురువారం ప్రకటించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్‌తో రేజర్‌పేకు చెందిన మలేషియా సంస్థ కర్లెక్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 వేదికగా ఈ ఒప్పందం ఖరారైంది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, మలేషియా పర్యటనకు వెళ్లే లక్షలాది మంది భారత పర్యాటకులు అంతర్జాతీయ కార్డులు లేదా కరెన్సీ మార్పిడి వంటి ఇబ్బందులు లేకుండా తమకు అలవాటైన యూపిఐ యాప్స్ ద్వారానే సులభంగా, సురక్షితంగా చెల్లింపులు చేయవచ్చు. ఇది భారత యూపిఐ సేవలను ప్రపంచవ్యాప్తం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. గతేడాది 10 లక్షల మందికి పైగా భారత పర్యాటకులు మలేషియాను సందర్శించి, రూ.110 బిలియన్లకు పైగా ఖర్చు చేశారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 71.7 శాతం అధికం. ఇరు దేశాల మధ్య




పెరుగుతున్న పర్యాటకుల రాకపోకల నేపథ్యంలో సులభమైన, ఖర్చు లేని చెల్లింపుల అవసరాన్ని ఈ ఒప్పందం తీర్చనుంది. ఈ ఒప్పందం ప్రకారం మలేషియాలోని వ్యాపారులు రేజర్‌పే కర్లెక్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా యూపిఐ చెల్లింపులను తీసుకోవచ్చు. వారికి చెల్లింపులు స్థానిక కరెన్సీ అయిన రింగిట్ రూపంలో జమ అవుతాయి. భారత్‌లో యూపిఐ చెల్లింపుల వ్యవస్థ ఎంతగా విజయవంతమైందో తెలిసిందే. గత సెప్టెంబర్ నెలలోనే దాదాపు 20 బిలియన్ల లావాదేవీలు నమోదయ్యాయి. ఈ బలమైన వ్యవస్థతో అనుసంధానం కావడం వల్ల మలేషియా వ్యాపారులు కూడా ప్రయోజనం పొందనున్నారు. ఈ ఒప్పందంపై రేజర్‌పే మేనేజింగ్ డైరెక్టర్, సహ వ్యవస్థాపకుడు శశాంక్ కుమార్ మాట్లాడుతూ భారత్‌లో చెల్లింపుల తీరును యూపిఐ పూర్తిగా మార్చేసింది. ఆవిష్కరణ, సమ్మిళిత వృద్ధి కలిస్తే ఎలాంటి అద్భుతాలు చేయవచ్చో నిరూపించింది. ఇప్పుడు కర్లెక్ ద్వారా అదే స్ఫూర్తిని మలేషియాకు తీసుకెళ్తున్నాం. ఆసియాలో సరిహద్దుల్లేని ఫిన్‌టెక్ భవిష్యత్తును నిర్మించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగని పేర్కొన్నారు.

## రూ.6632కోట్లకు 'గ్రో' ఐపిఒ!

**ముంబయి, అక్టోబరు 30:** స్టాక్‌బ్రోకింగ్ సంస్థ గ్రో మాతృసంస్థ అయిన బిలి యన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ ఐపిఒకు వచ్చేస్తోంది. వచ్చేనెల 4నుంచి ప్రారంభం అయి ఏడోతేదీ ముగుస్తుంది. ఐపిఒద్వారా 6632 కోట్లు సమీకరిం చాలని నిర్ణయించింది. ఇష్యూధరల శ్రేణిని రూ.95-100గా నిర్ణయించింది. రూ.61,700కోట్ల విలువలువద్ద కంపెనీ పబ్లిక్‌ఇష్యూ చేపట్టింది. అంతకు ముందు వచ్చేనెల 3వ తేదీ యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ విండో తెరుస్తుంది. నవంబరు 12న స్టాక్ మార్కెట్‌లో లిస్ట్అవుతుంది. ఇష్యూలో భాగంగా 75శాతంషేర్లు అర్హతకలిగిన సంస్థాగత ఇన్వెస్టర్లకు 15శాతం, నాన్ ఇన్‌స్టిట్యూ షనల్ ఇన్వెస్టర్లు, పదిశాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. తాజా ఇష్యూ రూపంలో రూ.1060 కోట్లు సమీకరిస్తుంది. ఆఫర్‌ఫర్‌సేల్ క్రింద 55.72 కోట్లు రాబడుతుంది. ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు తమతమ వాటాలు విక్రయిస్తారు. కంపెనీ ప్రమోటర్లు లలిత్‌కేసరి, హర్షజైన్; నీరజ్‌సింగ్, ఇషాన్ బన్సాల్ ఒక్కో మిలియన్‌షేర్లను విక్రయిస్తారు. పీక్ 15,పార్టనర్స్ ఇన్వెస్ట్‌మెంట్స్, వైసి హోల్డింగ్స్ 2, ర్యాబిట్ క్యాపిటల్5, జిడబ్ల్యు-ఇ, రిబ్బిట్ ఆపర్చునిటీ, ఇంటర్నెట్‌ఫండ్-6. సిటిఇ లిమిటెడ్, కాఫ్‌మన్ ఫెలోస్ ఫండ్ ఎల్పీ సంస్థలు తమ వాటాలను విక్రయిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 31, అక్టోబర్ 2025




## గడువులోగా మాస్టర్ ప్లాన్ రహదారులు పూర్తి చేయాలి

**వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాటిని గడువులోగా పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ చైర్మన్ 10వ పేజీలో

## విపత్తు కన్నా ముందే నిర్వాసితులకు అండగా నిలిచాం..

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు తదితరులు

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ నేపథ్యంలో సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 28 నుంచి రేషన్ బియ్యం పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని.. దీన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రజలకు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. విడుదల చేశారు. మొంథా తుపాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని మండల్లో స్టాక్ పాయింట్లు (ఎంఎల్ఎస్), చౌకధరల దుకాణాల్లో బియ్యం నిల్వలు అందుబాటులో ఉంచామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 46 లక్షల రేషన్ కార్డుదారులు, 29 వేల రేషన్ డిపోలు ఉండగా... కేవలం 9.77 శాతం లబ్దిదారులు మాత్రమే రేషన్ తీసుకున్నారు. రేషన్ పంపిణీలో అసంతృప్తి ఉన్న వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫిర్యాదు చేయాలని... మిగిలిన కార్డు లబ్ధిదారులు రేషన్ పొందాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుందన్నారు. తుపాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ వంటనూనె, ఉల్లి, బంగాళదుంప, పంచదార కిలో చొప్పున ప్రభుత్వం అందజేస్తోంది. కుటుంబానికి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాం. మత్స్యకారులకు అయితే 50 కేజీల బియ్యం అదనంగా అందజేస్తున్నాం. గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా అరకొరగా కాకుండా పూర్తి స్థాయిలో నిర్వాసితులకు న్యాయం చేస్తున్నాం. ఇంత పెద్ద తుపాన్ వచ్చినా ఎలాంటి ప్రాణ నష్టం 10వ పేజీలో

## ఇండియా మారిటైం వీక్-2025లో

# విశాఖ పోర్టుకు రూ.39,216 కోట్ల పెట్టుబడులు

## ఒప్పందాలపై విశాఖపట్నం పోర్టు సంతకాలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ముంబై వేదికగా అక్టోబర్ 27 నుండి 31 వరకు జరుగుతున్న ఇండియా మారిటైం వీక్-2025తో విశాఖ పోర్టు ఆథారిటీ (వీపీఏ)కు రూ.39,216 కోట్ల విలువైన పెట్టుబడులు లభించాయి. వీటికి సంబంధించిన కొన్ని ఒప్పందాలపై విశాఖ పోర్టు సంతకాలు చేసింది. మరికొన్ని ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి వుంది. ముంబై వేదికగా జరుగుతున్న ఇండియా మారిటైం వీక్-2025 భారత దేశ సముద్ర రంగ సామర్థ్యాన్ని, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రతిబింబించే ప్రధాన వేదికగా నిలుస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ వేడుకలో 100కి పైగా దేశాల ప్రతినిధులు పాలుపంచుకుంటున్నారు. పోర్టుల్లో మౌలిక సదుపాయాలు, షిప్ బిల్డింగ్, అంతర్గత జలమార్గాలు మరియు గ్రీన్ షిప్పింగ్ వంటి రంగాల్లో భారత్‌ను అంతర్జాతీయ నౌకాయాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్చలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి దుగ్గరాజపట్నం లో మెజర్ పోర్టు కమ్ షిప్ బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం రూ.29,662 కోట్ల విలువైన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఇది భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి బలాన్ని చేకూర్చుతుంది. ఈ కార్యక్రమంలో సాంకేతిక అంశాలపై చర్చించేందుకు హెచ్‌డీ కొరియన్ షిప్‌బిల్డర్స్ ఆఫ్షోర్ ఇంజినీర్స్ 10వ పేజీలో





## అదే దూకుడు..!

# క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం

**బెట్టింగ్ ముఠా సహాయకులు అరెస్టు**





10లో

## 'గ్రేటర్'కు ఫిర్యాదుల తాకిడి..!

**ఫిర్యాదుల్లో అత్యధికం టౌన్ ప్లానింగ్‌వే.. -ఆ ఫిర్యాదులు కూడా చోటా రాజకీయ నేతలు, మీడియా(అత్యధికులు నకిలీలే) ముసుగులోనివేనట -బెంబేలెత్తిపోతున్న అధికారులు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జీవీఎంసీకి ఫిర్యాదుల తాకిడి అధికమవుతోంది. వారానికి రెండు పర్యాయాలు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)', 'టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం' నిర్వహిస్తున్నప్పటికీ.. ఫిర్యాదులు మాత్రం అధికంగా వస్తున్నట్టు తెలుస్తోంది. ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)'కు దాదాపు 100 మేర వరకూ ఫిర్యాదులొస్తుండగా... ప్రతి శుక్రవారం నిర్వహించే 'టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం'కు మాత్రం 40 మేర ఫిర్యాదులు అందుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ఫిర్యాదుల్లో మాత్రం టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించినవే అత్యధికం. ప్రతి సోమవారం నిర్వహించే 'గ్రీవెన్స్'లో ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, యూసీడీ, హార్టికల్చర్ విభాగాలకు 40 శాతం మేర ఫిర్యాదుల వస్తుండగా.. ఒక్క టౌన్ ప్లానింగ్‌కు మాత్రం 60 శాతం మేర ఫిర్యాదులు అందుతాయని లెక్కలు 10వ పేజీలో

## శ్రీ కనకమహాలక్ష్మి దేవాలయంలో రాట మహోత్సవంకు ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆహ్వానం

**ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ఈవో**



10లో

## శారదా నది మధ్యలో చిక్కుకున్న కుటుంబాన్ని రక్షించిన అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

**కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యవేక్షణలో వేగవంతమైన ఆపరేషన్**



10లో

## విశాఖ డీసీపీ-1గా జగదీష్ అడహాళ్లి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్రంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆపరేషన్ ఓఎస్డిగా ఉన్న జగదీష్ అడహాళ్లి ను విశాఖ సిటీ శాంతి భద్రతల డీసీపీ-1గా బదిలీ చేశారు.. ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఏఎస్పి గా పంకజ్ కుమార్ మీనా ను బదిలీ చేశారు..



## షాడో నేతగా రూపాంతరం.. వసూళ్లలో 'మహా' దిట్ట..!

**'గ్రేటర్'లో 'దండుడు' కోసం చక్రం తిప్పుతున్న కీలక వ్యక్తి పీఏ! -బిల్లుల్లో కమీషన్లు, అక్రమ భవనాల నిర్మాణాలకు వసూళ్లు.. -ప్రతి పనికి ఓ రేటు.. టెండర్లలోనూ అదే తంతు.. -బెంబేలెత్తిపోతున్న కాంట్రాక్టర్లు, అధికారులు, 'గ్రేటర్' ప్రతినిధులు**

10లో

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

'గ్రేటర్'లో షాడో నేతగా ఓ ప్రయివేటు పీఏ అవతరించాడు.. అన్ని పనులను తాన్కె నడిపిస్తున్నాడు. 'గ్రేటర్' రాజకీయ బాస్ పీఏగా వుంటున్న ఆయనే కౌన్సిల్ అజెండా.. స్టాండిరగ్ కమిటీ అజెండా అంశాల ఆమోదం కోసం దొడ్డిదారి దండేస్తున్నారట. దీపం ఉన్నప్పుడే ఇల్లు 10వ పేజీలో

## తునిపాలెం గ్రామం వద్ద పల్లెగెడ్డలో బాలిక గల్లంతు

10లో

## వ్యాపార రంగంలో మకుటం లేని మహారాజు స్వర్గీయ చందన మోహనరావు

## సంస్మరణ సభలో ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు -హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు







10లో

## గడువులోగా మాస్టర్ ప్లాన్ రహదారులు పూర్తి చేయాలి

9వ పేజీ తరువాయి ..

ఎంవి ప్రణవ్ గోపాల్ అధికారుల ను ఆదేశించారు. గురువారం వీఎంఆర్డీఏ కార్యాలయంలోనితన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన 7 ప్రధాన రహదారుల పురోగతిని ప్రతీ 15 రోజులకు ఒకసారి సమీక్షించటం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కైలాసగిరిపై నిర్మాణంలో ఉన్న త్రిశూల్ ప్రాజెక్ట్ పనులు కూడా జనవరి నెలాఖరుకి పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. వుడా పార్క్ ఆవరణలో స్కేట్ బోర్డ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ప్రణాళిక విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తుల గడువు వచ్చే ఏడాది జనవరి 23 వరకు పెంచిందని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా మారిటైం వీక్-2025లో

9వ పేజీ తరువాయి ..

లిమిటెడ్ ప్రతినిధులు, పోర్ట్, ఏపీ ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. మెకాన్ ఇండియాతో పోర్ట్ రూ.3,000 కోట్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆధునిక స్టాక్‌యార్డులు మరియు రైల్వే సైడిరగ్స్ అభివృద్ధిపై దృష్టి సారిస్తారు. ఎన్‌బీసీసీతో రూ.500 కోట్ల విలువైన ఒప్పందం ద్వారా హార్బర్ పార్క్‌లో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టింది. హడ్కోతో రూ.487.38 కోట్ల విలువైన మరో ఒప్పందం ద్వారా కార్గో బర్తల యాంత్రీకరణ, ఆధునీకరణ, పర్యావరణ హిత సాంకేతికతల అమలుకు అడుగులు వేస్తోంది. పోర్టు ప్రాంగణంలో అంతర్గత ఫ్లైఓవర్లు నిర్మించడానికి రైల్ వికాస్ నిలిమిటెడ్‌తో రూ.535 కోట్లతో మరో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇండియా మేరిటైమ్ వీక్ సందర్భంగా, పోర్ట్ తన సమగ్ర ల్యాండ్ మోనిటైజేషన్ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. దీని ద్వారా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరింత వేగవంతమవుతాయి. ఇండియా మేరిటైమ్ వీక్–2025లో విశాఖపట్నం పోర్ట్ రూ.39,216 కోట్లకు పైగా ఒప్పందాలను కుదుర్చుకొని విలువైన పెట్టుబడులను ఆకర్షించాయి. ఇవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, ఉపాధి సృష్టికి దోహదం చేయడమే కాకుండా, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, మారిటైమ్ ఇండియా విజన్–2030, జీరో పొల్యూషన్ 2070 లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఇండియా మేరిటైమ్ వీక్–2025 దేశ సముద్ర వారసత్వాన్ని బలోపేతం చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్టను మరింత పెంచింది.

## విపత్తు కన్నా ముందే ..

9వ పేజీ తరువాయి ..

జరగకుండా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముందు చూపులో బయటపడ్డాం. మొంథా తుపాన్ పై చంద్రబాబు తీసుకున్న చర్యలను పక్క రాష్ట్రాల నాయకులు ప్రశంసిస్తుంటే... వైసీపీ నాయకులు మాత్రం శవాలు దొరుకుతాయారా రాజకీయం చేద్దామా అని కాచుకూర్చున్నారు. తుపాన్ సాయంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. పంట నష్టాన్ని కూడా అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకుంటాం. తుపాన్ సమయంలో టీడీపీ కార్యకర్తలు కూడా వర్షాలను లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. నిర్వాసితులను తరలించడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.

## శ్రీ కనకమహాలక్ష్మి దేవాలయంలో..

9వ పేజీ తరువాయి ..

నగరంలోని బురుజుపేట, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వచ్చే నెలలో జరిగే మార్గశిర మాస మహోత్సవములు సందర్భంగా వచ్చే నెల ఒకటవ తేదీన జరిగే రాట మహోత్సవ వేడుకకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి గురువారం ఆలయ ఈవో శోభారాణి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వచ్చే నెల ఒకటవ తేదీన ఉదయం 10 గంటలకు ఈ వేడుక జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, మునిపెన్నడూ లేని విధంగా అమ్మవారి మార్గశిర మాస మహోత్సవములో ఘనంగా జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఆనందకుమార్, ఈఈ రమణ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శారదా నది మధ్యలో చిక్కుకున్న కుటుంబాన్ని

అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

"మొంథా" తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామం పరిసర ప్రాంతాలలో శారదా నది జలాశయం ఉధృతంగా ప్రవహించింది. ఈ క్రమంలో జలాశయం మధ్యలోని పామ్ ఆయిల్ తోటల వద్ద ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ం కె. ప్రసాద్ (35), సువార్త (32), చందు (14)ం నీటిలో చిక్కుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు అగ్నిమాపక శాఖ మరియు రాష్ట్ర విపత్తుల స్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) సంయుక్తంగా గురువారం ఉదయం వేగవంతమైన రక్షణ చర్యలు చేపట్టింది. అగ్నిమాపక శకటంతో ప్రమాదస్థలానికి చేరుకున్న బృందాలు, స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేసి శారద నది మధ్యలో చిక్కుకున్న ముగ్గురిని సురక్షితంగా రక్షించాయి. రక్షించబడిన వారిని అనంతరం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరామర్శించి, దిమిలి ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సాహసోపేత రక్షణ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వెంకట రమణ, యలమంచిలి అగ్నిమాపక అధికారి డి. రాంబాబు, పరవాడ డి.ఎస్.పి. విశ్వ స్వరూప్, రాష్ట్ర విపత్తుల స్పందన దళం సభ్యులు పాల్గొన్నారు.

## అదే దూకుడు..!

( విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)

విశాఖ నగర సైబర్ క్రైమ్ పోలీసులు దూకుడు పెంచారు.. నేరస్తులు ఎక్కడున్నా కనిపెట్టి కటకటాల వెనక్కు నెడుతున్నారు.. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి ఆ ముఠా కార్యకలాపాలకు చెక్కు పెడుతున్నారు.. తాజాగా క్రికెట్ బెట్టింగ్ ముఠా సహాయకులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు.. క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇది వరకే కొంత మంది ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన సంగతి తెలిసిందే.. తాజాగా లోతయిన దర్యాప్తు లో బాగం గా మరో ఇద్దరు ముద్దాయిలను అత్యంత సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యం గా పట్టుకొని రిమాండ్ కి తరలించారు..వివరాల్లోకి వెళ్తే అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసే ప్రక్రియ లో భాగంగా విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్చేంజ్ 666 అనే అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందింది.. దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తు సమయంలో అదిక లాభాల ఆశతో అదే యాప్‌లో నిరంతరం బెట్టింగ్ ఆడుతూ, ఇతరులకు కూడా ఈ బెట్టింగ్ విధానం చెప్పి, వారికి క్రికెట్ బెట్టింగ్ ఆడటానికి అవసరమైన లింక్స్, ఐడీలు ఇచ్చి, వాటి ద్వారా ఇతరులను క్రికెట్ బెట్టింగ్‌లో ఆడించేవారిగా నిర్ధారించుకొని ముద్దాయిల అయినటువంటి అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలానికి చెందిన పెయ్యిల త్రినాథ్(23), కసిరెడ్డి బాల సంజీవరావు (39)అనే ఇద్దరు వ్యక్తులను పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అరెస్టు చేసి వారి నుండి బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగించిన సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు . అనంతరం వారిని కోర్టుకు తరలించారు.. ఈ మేరకు న్యాయస్థానం నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది..ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకిల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. వారిని ,బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాళ్ళను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని తెలిపారు..

## నూతన జంటకు డాక్టర్ కందుల ఆశీర్వాదం

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

నూతన జంటకు దగ్గరుండి పెళ్లి చేసి వారికి తన ఆశీర్వాదాలు అందజేశారు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు. బౌదర రోడ్డు రోడ్డు శివాలయంలో భీమ్ నగర్ కు చెందిన భరత్, సీతమ్మధార ప్రాంతానికి చెందిన ప్రీతి కర్నల్ జంట కు డాక్టర్ కందుల నాగరాజు దగ్గరుండి వివాహం జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన జంటకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అలాగే సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని ఆయన ఆశీర్వదించారు. 32వ వార్డు పరిధిలోని విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోగల ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహాయ సహకారాలతో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఒక ప్రజా ప్రతినిధి గానే కాకుండా సంఘ సేవకులుగా కూడా కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో భాగంగానే ఈ నూతన జంటకు తన సమక్షంలో వివాహం జరిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన, కందుల కృష్ణ, వరద శ్రీను, బాబుల్ శ్రీను, సిపిఐ బుజ్జి, అప్పారావు, జానకి, శ్రీదేవి, కోదండమ్మ, రమణమ్మ, రేణుక, కుమారి, తదితరులు పాల్గొన్నారు.




## వ్యాపార రంగంలో మకుటం లేని మహారాజు స్వర్గీయ చందన మోహనరావు

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

వ్యాపార రంగంలో మకుటం లేని మహారాజు స్వర్గీయ చందన మోహనరావు అని ఏపీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. చందన బ్రదర్స్ వ్యవస్థాపకులు, సేవా తత్పరుడు, వస్త్ర, బంగారం వ్యాపారంలో రెండు ఉభయ రాష్ట్రాల్లో పేరొందిన వ్యక్తి స్వర్గీయ చందన మోహనరావు సంస్మరణ సభ గురువారం విశాఖలోని దసపల్లా హోటల్లో నిర్వహించారు. ఐదు దశాబ్దాల పాటు ఎన్నో నాలుగు రాష్ట్రాల్లో 45కుపైగా బ్రాంచీల్ని తెరిచి ఎంతో మందికి ఉపాధి కల్పించిన మహానుభావుడు చందన మోహనరావు మనమధ్య లేకపోవడం బాధా కరమన్నారు. ఆయన ఆశయాల్ని మోహనరావు అల్లుడు, సీఎంఆర్ వ్యవ స్థాపకులు మావూరి వెంకట రమణ కొనసాగించాలని స్పీకర్ ఆకాంక్షించారు. హాల్ మార్క్ బంగారంతో పాటు పలు రకాల స్కీంలతో వినియోగదారుల్ని ఆకట్టుకున్న చందన మోహనరావు సేవల్ని మరువలేనివన్నారు. కార్యక్రమంలో మావూరి వెంకటరమణ, కుటుంబ సభ్యులతో కలిసి చందన మోహనరావు చిత్ర పటానికి స్పీకర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, ప్రభుత్వ విప్ గణబాబు, వుడా చైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మాజీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కంకటాల మల్లిక్, 'లీడర్' సంపాదకులు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి, మావూరి బాలాజీ, తాళ్లూరి పూర్ణచంద్రరావు, తుమ్మిడి బాబీ, పేర్ల సాంబమూర్తి తదితరులు పాల్గొని చందన మోహనరావు సేవల్ని కొనియాడుతూ.. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

## 'గ్రేటర్'కు ఫిర్యాదుల తాకిడి..!

9వ పేజీ తరువాయి ..

చెబుతున్నాయి. ఇక ప్రతి శుక్రవారం నిర్వహించే 'టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం'లో మాత్రం కేవలం ఒక్క టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించినవే వస్తాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చే ఫిర్యాదుల్లో దాదాపు 80 శాతం ఫిర్యాదులు మాత్రం మీడియా ప్రతినిధులుగా చెప్పుకుంటున్న కొంతమంది నుంచి, చోటా రాజకీయ నేతలుగా చెలామణి అవుతున్న కొందరు నుంచి వస్తుండడంతో అధికారులు బెంబేలెత్తిపోతున్నారు. ఏ ఫిర్యాదు చూసినా.. అక్రమ భవన నిర్మాణాలకు సంబంధించినవే కావడం విశేషం.

### 'బేరం' కుదరకపోతే ఫిర్యాదే..!

కొందరు చోటా నేతలకు.. మీడియా పేరు చెప్పుకుంటున్న(మీడియాలో లేకపోయినప్పటికీ కూడా) కొందరికి అక్రమ భవన నిర్మాణాలు కనకవర్షం కురిపిస్తోంది. నేరుగా ఆ భవనాల వద్దకు వెళ్లడం.. నేరుగా బెదిరింపులకు పాల్పడడం.. అడిగిన సొమ్ములివ్వకపోతే.. ఫిర్యాదులు పేరిట భవన నిర్మాణదారులను బెంబేలెత్తించడం జీవీఎంసీలో పరిపాటిగా మారిపోయింది. ఓ విధంగా చెప్పాలంటే.. ప్రతి సోమవారం.. ప్రతి శుక్రవారం నేరుగా వచ్చి మీడియా అని పరిచయం చేసుకొని.. ఫిర్యాదులివ్వడం చూస్తున్న అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అక్రమ భవనాలపై ఫిర్యాదు అనేది సమీప ప్రాంతానికి చెందినవాడో.. వార్డు పరిధిలో వాడే అయితే మంచిదే.. అసలు వార్డుకు సంబంధం లేకుండా జోన్ 1లో జరిగే కట్టడాలపై జోన్ 6కి చెందిన వారివ్వడం... జోన్ 3లో జరిగే కట్టడాలపై అనకాపల్లి జోన్‌కు చెందిన వారివ్వడం చూస్తుంటే.. ఫిర్యాదులు పేరిట బ్లాక్ మెయిల్ చేస్తున్నారనే వాదన లేకపోలేదు. మీడియా నుంచి వచ్చామంటూ చెప్పుకుంటున్న కొందరు ఏ మీడియాలో చేస్తున్నారనేది వారికి తెలియకపోవడం మరింత విడ్డూరం. ఈ రూట్‌లో వెళ్తే సొమ్ము చేసుకోవచ్చుననే అంశం ఒక్కటే వారి మదిలో వుంటున్నదని.. అదే వారికి తెలుసునంటూ సాక్షాత్తు అధికారులు ఆరోపిస్తున్నారు.

## షాడో నేతగా రూపాంతరం..

9వ పేజీ తరువాయి ..

చక్కబెట్టుకోవాలన్న సామెత చక్కగా పాటిస్తూ, రెండు చేతుల దండిగా దండుకుంటున్న ఆ పి ఏ వైఖరి పై జీవీఎంసీ లో అందరూ తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. 'గ్రేటర్' రాజకీయ బాస్ సరైన విషయ పరిజ్ఞానం లేకపోవడం, స్వతహాగా ఆస్తిపరుడు కావడంతో, వసూళ్లు, అక్రమాలపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఈ అంశమే ఆ ప్రయివేటు పీఏకు బాగా కలిసొచ్చినట్టు తెలుస్తోంది. దీనిని ఆసరాగా చేసుకొని.. సార్ చెప్పారంటూ అన్నింటికీ కూడా అందరికి తలో చేయి వేసి, రెండు జేబులు నింపేసుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పండగ అదే.. ఏ పండగైనా సరే ఆ ప్రయివేటు పీఏ రూ.లక్షలు దండేస్తాడట. ఇందులో 'గ్రేటర్' ప్రతినిధులతో పాటు మీడియా సైతం సొమ్ములివ్వాలంటూ అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి తెగ దండేస్తుంటాడనే ఆరోపణలు వున్నాయి. ఇటీవల జరిగిన దసరా సందర్భంగా బాగానే దండేశాడనే విమర్శలున్నాయి. స్థాయి సంఘం తో పాటు కౌన్సిల్లో అజెండాలు ఆమోదం పొందాలంటే ఆ పీఏను కలవాల్సిందే.. చేయి తడపాల్సిందే.. 'గ్రేటర్' ఉద్యోగులెవరికైనా నచ్చిన సీటు కోసం బదిలీ కావాలనుకుంటే.. ఆ పీఏను ప్రసన్నం చేసుకోవాల్సిందేనట. ఇంకా నాలుగు నెలల మాత్రం పాలకవర్గం వుంటుండడంతో... దొరికింది దొరికినట్లు దోచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పనులు ఆమోదానికే కాదు.. బిల్లులు చెల్లింపుల్లోనూ కమీషన్లే..

'గ్రేటర్' పరిధిలో వివిధ అభివృద్ధి పనులు ఆమోదానికే కాదు... కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపుల్లోనూ మూడు నుంచి ఐదు శాతం చొప్పున ఆ పీఏ ఇవ్వాల్సిందే అని పలువురు వివరిస్తున్నారు. నగరంలోని అన్ని జోన్లలో టౌన్ ప్లానింగ్ అధికారులపై నిత్యం ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ఫైళ్ళను అప్రూవల్ చేయిస్తూ, అనధికార నిర్మాణాలకు కేంద్ర బిందువుగా మారారనే ఆరోపణలున్నాయి. ఆ అక్రమ నిర్మాణాలకు ఆ పీఏ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాడనే ఆరోపణలున్నాయి. విద్యావంతుల్కైన ఉన్నతాధికారులు, అధికారులను, ఉద్యోగులను హేళన చేస్తూ, చులకన భావంతో పిలుస్తూ .. తమ మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారంటూ వారు వాపోతున్నారు. ఇటీవల స్టాండిరగ్ కమిటీలో 205 అంశాలు ప్రతిపాదించారు. ఆ సమయంలో ఆ పి ఏ లక్షల్లో భారీగా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. వాటాల పంపకంలో తేడాలు రావడంతో ఆ పీఏ వాటాలు తీసుకోవడంపై పలువురు సభ్యులు వ్యతిరేకించినట్లు సమాచారం. 'గ్రేటర్'లో ఉన్న ఆ కీలక నేతకు తెలిసే ఇదంతా ఆ పీఏ చేస్తున్నాడా? లేదా? ఆయన్ని బురిడీ కొట్టించి మరీ.. ఇక్కడ చక్రం తిప్పుతున్నాడా? అన్న ప్రశ్న ఇక్కడ చక్కర్లు కొడుతోంది. ఇదిలావుండగా.. ప్రభుత్వ పీఏలు సైతం అనిగి, మణిగి, ఉంటారన్నది అందరికీ తెలిసిందే. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులను పీఏలుగా పెట్టుకుంటే వారికి అధికారుల హోదాతో పాటు, నియమ, నిబంధనలు, తమ పరిధిని తెలుసుకుంటూ పనిచేస్తారని.. లేదంటే ఉద్యోగం పోతుందన్న భయం వారిలో ఉంటుందని పలువురు అంటున్నారు.

### ప్రజాప్రతినిధులారా తస్మాత్ జాగ్రత్త !

ప్రజాప్రతినిధులు ప్రయివేటు పీఏలతో జాగ్రత్త వహించాల్సి వుంది. ప్రైవేటు పీఏలను నమ్ముకుంటే ఎప్పుడ్కైనా నట్టేట మునగాల్సిందే. ఈ అంశం అనేక మంది నేతలకు ఎదురైన విషయం తెలిసిందే. అధికారంలో ఉండగా ఆ పీఏల పెత్తనంతో ఆయా పార్టీలకే చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తానేది కొత్తగా వివరించాల్సిన అవసరం లేదు. అధికారికంగా జవాబు దారితనం లేకపోవడంతో , ఉన్నన్నాళ్ళు చక్రం తిప్పి కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించుకుంటున్నారన్న అనేకమంది పీఏల పైనే వ్యక్తమవుతున్నాయి. ప్రయివేటు పీఏల వైఖరిపై అనేకమంది ప్రజాప్రతినిధులు ఇప్పటికే తెలుసుకున్నారు. తమకు మచ్చలు తెస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని పలువురు ప్రజాప్రతినిధులు ఆ ప్రయివేటు పీఏలను పక్కన పెట్టేశారు కూడా. గతంలో హోం మంత్రి అనిత పీఏ పై ఇలాంటి ఆరోపణలు వస్తే వెంటనే తొలగించారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పీఏల పై ఆరోపణలు రావడంతో వారిని తీసేశారు. ఇప్పటికైనా నియంత్రించకపోతే.. ఆ ప్రయివేటు పీఏల పెత్తనం పెరిగిపోతుండడంతో పాటు కొన్ని సందర్భాల్లో ఆ ప్రజాప్రతినిధులను కీలుబొమ్మల్లా మార్చే అవకాశాలు లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తునిపాలం గ్రామం వద్ద పల్లెగెడ్డలో బాలిక గల్లంతు


పద్మనాభం, అక్టోబరు 30,ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామ పంచాయతీ మదుర గ్రామమైన తునిపాలం గ్రామం వద్ద ఉన్న పల్లెగెడ్డలో గురువారం బాలిక గల్లంతైనట్లు సి.ఐ.సి హెచ్ శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై సి.ఐ. అందించిన వివరాలు ప్రకారం ఇదే గ్రామానికి చెందిన కాళ్ల శ్రీను, గౌరిల చిన్న కుమార్తె ధనుశ్రీ తన ముగ్గురు స్నేహితురాలలతో గ్రామం పక్కనే తునిపాలం, అనంతవరం రోడ్డు మధ్యలో ఉన్న పల్లెగెడ్డ కాజువే ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని చూడడానికి మధ్యాహ్నం వెళ్ళి నీటిలో కాళ్లు కడుగుకుంటున్నారు. దీంతో ధనుశ్రీ(13) ప్రమాదవశాత్తు గెడ్డలో జారిపడి గల్లంతైంది. ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డప్రవాహంలో ధనుశ్రీ కొట్టుకుపోతుండగా ఏమిచేయలేక నిస్సహాయక స్థితిలో ఉండిపోయామని స్నేహితరాల్లు వాపోయారు.ధనుశ్రీ మద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడువ తరగతి చదువుతుంది. తల్లి దండ్రులు గెడ్డవద్ద కన్నీరమున్నీరయ్యారు. సంఘటనా స్థలం వద్దకు చేరుకున్న ఆర్ డి ఓ సంగీత్ మాదూర్,మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి,తహాశీల్దారు ఆనందరావు అగ్నిమాపక సిబ్బందిని,ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని రప్పించి గాలింపు చర్యలు చేపట్టించారు. చీకటిపడిన వరకు ధనుశ్రీ ఆచూకీ లభ్యం కాలేదని పోలీసులు చెప్పారు.

## ఎల్ఐసి నిధుల మళ్లింపును వ్యతిరేకిస్తూ సీ పీ ఐ ధర్నా

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:




దేశంలో ప్రతిష్టాత్మకమైన జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ సంస్థ నిధులను నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో పెట్టుబడులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ, (సిపిఐ) విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జీవీఎంసీ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ 2023 హిండెన్బర్గ్ నివేదిక 2024 అమెరికా ఇన్వెస్టర్స్ ను మోసం చేసి కాంట్రాక్టులు కాజేయడానికి ప్రయత్నం చేసినటువంటి నేపథ్యంలో అక్కడ న్యాయస్థానాలు నోటీసులు పంపించడం అలాగే 2025లో ఎల్ఐసి పెట్టుబడులు 3.9 బిలియన్ డాలర్లు అంటే అక్షరాల 35 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిని ఎల్ఐసి అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో పెట్టడం చాలా దుర్మార్గమైన చర్యని దీనిలో భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ నీతి అయోగ్ ఎల్ఐసి వీళ్ళ ముగ్గురు కలిపి సంయుక్తంగా అప్పుల ఊబిలో కూరుకుపోయినటువంటి అధానీని నిలబెట్టడం కోసం అంతర్జాతీయ రుణ దాతలు అంతర్జాతీయ బ్యాంకు నుండి అప్పులు పొందడం కోసం ఈరోజు ఎల్ఐసి పెట్టుబడులను పెట్టడం జరిగిందని వాషింగ్టన్ పోస్ట్ స్పష్టమైన వేదిక యంత్రాలతో ప్రచురించడం జరిగిందని అన్నారు ఒకవైపు నరేంద్ర మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మిత్రుడైన ఆదానీ కోసం ఈ దేశంలో సకల సంపదలను అదాని కి కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది ఒకవైపు వాడరేవులు విమానరంగం విద్యుత్తు రైల్వేలు సకల సంపదని ఈరోజు ఆదానికి కట్టబెట్టే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు ఇది ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి తెర లేపడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు వెంటనే ఈ కుంభకోణం పైన సంయుక్త పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ విశాఖ జిల్లా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సత్యాంజనేయ ఎం మన్మధరావు ఆర్ శ్రీనివాసరావు సీఎం క్షేత్రపాలరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్ %ఖుఅంట% జిల్లా కార్యదర్శి యు నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వై రాంబాబు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు వనజాక్షి, మహిళా సమాఖ్య నాయకులు పుష్పలత, పద్మ, రమణమ్మ, పార్టీ సభ్యులు మీసాల శ్రీనివాసరావు, ఆదారి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఒడిశా రాష్టానికి చెందిన మతి స్థిమితం సరిగ్గా లేని వ్యక్తి ఆచూకి కనిపెట్టిన ఎమ్మార్వేట పోలీసులు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

ఇతర రాష్ట్రానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి ఆచూకీ మహారాణిపేట పోలీసులు కనిపెట్టారు.ఒడిశా రాష్ట్రంలో మల్కన్ గిరి ప్రాంతానికి చెందిన మతి స్థిమితం సరిగ్గా లేని ఒక వ్యక్తినీ తన సోదరుడు చికిత్స నిమిత్తం విశాఖపట్నం కు తీసుకురాగా, అకస్మాత్తుగా తన సోదరుడు తప్పిపోవడంతో వెంటనే డయల్ 112 కాల్ చేసి తెలియజేయడంతో, వెంటనే మహారాణి పేట పోలీస్ స్టేషన్ సీఏ దివాకర్ యాదవ్ అప్రమత్తం చేశారు. దీంతో సదరు వ్యక్తి కోసం తీవ్రంగా గాలించి, ఆ వ్యక్తి ఆచూకి కనిపెట్టి, చికిత్స నిమిత్తం నగరంలో మానసిక ఆసుపత్రిలో చేర్చారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మహారాణి పేట పోలీసులను అభినందించారు.

## విధులకు ఆలస్యమైతే వేతనం కట్!

### ఇక కేజీహెచ్‌లో పక్కగా ఎస్ఆర్ఎస్ అమలు -డీఎంఈ ఆదేశాలతో ఉద్యోగులకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ



విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:

సమయపాలన పాటించకుండా, ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న ఉద్యోగులకు ఇరవై జీతం కట్ చేయనున్నారు. ఉదయం 9గంటల నుంచి నాలుగు గంటల వరకు ఆసుపత్రి విధుల్లో ఉండాల్సిన వైద్యులు, నర్సింగ్, ఇతర నాల్గవ తరగతి ఉద్యోగులు సక్రమంగా పనిచేయడం లేదనే ఫిర్యాదులున్నాయి. అలాగే పలువురు మినిస్టీరియల్ సిబ్బంది కూడా సమయానికి రాకుండా కుంటిసాకులు చెబుతూ నచ్చిన సమయానికి డ్యూటికి వస్తున్నారు. ఈక్రమంలోనే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కింగ్ జార్జి ఆసుపత్రి సూపరిండింటెంట్ డాక్టర్ ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ బీవీ రమణలు ప్రత్యేకంగా అన్ని విభాగాలకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఉద్యోగికి వారికి కేటాయించిన విధులకు సకాలంలో హాజరుకావాలని, మూడుసార్లు ఆలస్యమైతే ఇకపై క్యాజువల్ లీవ్లు కొత విధించడంతో పాటు, జీతంలో కూడా కొత, క్రమశిక్షణ చర్యలు తీసుకొనున్నట్టు ఆయా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి ఉద్యోగికి సంబంధించి కూడా మూడు నెలల పాటు (జూలై, ఆగస్టు, సెప్టెంబర్) ఉద్యోగుల ఎస్ఆర్ఎస్ హాజరు వివరాలను డీఎంఈ కార్యాలయాలకు పంపించాలని ఆదేశించారు. ఏ ఉద్యోగి ఎప్పుడు విధులకు హాజరయ్యేరో అనే అంశాలను పరిశీలించి, నేరుగా డీఎంఈ కార్యాలయం నుంచే తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ రాష్ట్రంలో పలు ఆసుపత్రులు సందర్శన సమయంలో ఆయా ఉద్యోగులు, వైద్యుల ఎస్ఆర్ఎస్ ను పరిశీలించి విస్తుపోయారు. అందరి కంటే మందుగా రావడం. నచ్చిన సమయానికి వెళ్లిపోవడం, మరికొంత మంది ఆలస్యంగా వచ్చి... ఆలస్యంగా వెళ్లడం, రోజుకు మూడుసార్లు ఎస్ఆర్ఎస్ వేయాల్సి ఉన్నా కనీసం ఆ నిబంధన పాటించకపోవడంపై సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకున్నారు. ఈక్రమంలోనే రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి నిర్వహించిన సమీక్షలో ఈ ఎస్ఆర్ఎస్ పక్కగా అమలు చేయాలని ఆదేశించారు. దీంతో డీఎంఈ రఘునందన్ ఈనెల 24న నిర్వహించిన జూమ్ సమావేశంలో అన్ని ఆసుపత్రుల సూపరిండింటెంట్లకు, ఎస్ఆర్ఎస్ నోడల్ ఆఫీసర్లుగా ఉన్న అడ్మినిస్ట్రేటర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో అడ్మినిస్ట్రేటర్ బీవీరమణ కేజీహెచ్, ఎఎంసీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ స్కూల్ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పక్కగా ఎస్ఆర్ఎస్ వేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, అవుట్సోర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు కూడా విధిగా ఎస్ఆర్ఎస్అమలు చేయాలని ఆదేశించారు. ఇకపై కేజీహెచ్లో ఉన్నతాధికారి నుంచి దిగువ స్థాయి సిబ్బంది వరకూ విధిగా ఎస్ఆర్ఎస్ వేయాలని, పలువురు వైద్యులకు ఎన్ఎంసీ ఆదేశాల మేరకు బయోమెట్రిక్ అమల్లో ఉండటంతో వారు కూడా పక్కగా అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



గురువారం దక్షిణ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ఎండాడ స్కై పార్క్ లో జరిగిన జన్మదిన వేడుక , వెంకోజి పాలెం వుడా కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుక, అక్కయ్యపాలెం పోర్టు కళావాణి స్టేడియంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

ఇండియన్ బ్యాంక్
పెందుర్తి శాఖ
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891- 2549504

(Appendix IV) **స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీ జనపాల వెంకట రామకృష్ణ (ఋణగ్రహీత)**, తండ్రి: అర్జునరావు, డి.నెం.2–129/9/4, సాయిబుల వీధి, పులగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం–531173, **2) శ్రీమతి సలుపు జ్యోతి (సహ–దరఖాస్తుదారు)**, భర్త: జనపాల వెంకట రామకృష్ణ, డి.నెం.2–129/9/4, సాయిబుల వీధి, పులగాలిపాలెం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం–531173 వారు మా యొక్క **పెందుర్తి బ్రాంచ్‌నకు** చెల్లించవలసిన బకాయి **రూ.28,26,107/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల నూట ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.27.07.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 & 9 ప్రకారము **తేది.27-10-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి **తేది.27.10.2025** నాటికి **రూ.29,04,033/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నాలుగు వేల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

**తనఖా ఆస్తులు:** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి యస్ఆర్ఓ పరిధిలో, జివియంసి, విశాఖపట్నం పరిధిలో, పులగాలిపాలెం గ్రామం, సర్వే నెం.108/10లోని 120.00 చ॥గ॥లు లేదా 100.335 చ॥మీ॥ల విస్తీర్ణంలో 702 చ॥అ॥ల విస్తీర్ణంతో ఆర్‌సిసి స్లాబ్ నివాస ఇల్లు యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : లోకానం పద్మావతి గారి స్థలం, **దక్షిణం** ; మేడిశెట్టి పెదతాత గారి స్థలం, **పడమర** : మేడిశెట్టి కనకరాజు & ఇతరుల స్థలం, **ఉత్తరం** : 30 అ॥ల రోడ్డు.

తేది : 27-10-2025
ప్రదేశం : పెందుర్తి

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## గంటా రవితేజ జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ

ఆనందపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు టీడీపీ యువనాయకుడు గంటా రవితేజ జన్మదినం సందర్భంగా గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఆనందపురం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గంటా రవితేజ జన్మ దినోత్సవాన్ని పురస్కరించు కొని మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆర్థిక సాయంతో 260 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరార్థం వాషింగ్ మిషన్ అందిస్తామని, పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న దృష్ట్యా విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ జి.షీలా, ఆనందపురం సహకారం సంఘం అధ్యక్షుడు పాండ్రంకి అప్పలరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ మంగ అప్పన్న, కో-ఆప్షన్ మెంబర్స్ అక్కిరెడ్డి దేవుడు బాబు, బి. బంగార్రాజు. కోరాడ వైకుంఠం, కాకర సురేష్ కుమార్, మద్ది శేఖర్, సుంకర శివ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్లపాలెం-పేకేరు రోడ్డుకు మరమ్మతులు

ఆనందపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



మండలంలోని సిర్లపాలెం నుంచి పేకేరు వెళ్లే రూట్లో పాడైన కల్వర్ట్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఆ కల్వర్ట్ ను రెండురోజులు క్రితం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. కల్వర్ట్ దెబ్బ తినడంతో రెండు గ్రామాల మధ్య రాక పోకలు బంద్ అయిన విషయాన్ని తెలుకున్న ఎమ్మెల్యే వెంటనే పునరుద్దన పనులు చేపట్టాలని అది కారులను ఆదేశించారు. ఈ మేరకు శిథిలమైన పాత కల్వర్ట్ ను తొలగించి పైపులను అమర్చి రాకపోకలను పునరుద్దరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గాభవాని ఆలయానికి నూతన అభివృద్ధి కమిటి

ఆనందపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఆనందపురంఎస్సీ, బీసి కోలనీలో నెలకొని ఉన్న శ్రీ దుర్గా భవాని ఆల యానికి భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులగా లంకలపల్లి గిరిజ అధ్యక్షులగా కొట్యాడ లక్ష్మణమూర్తి, ఉపాధ్యక్షులుగా లంకల పల్లి కనకాచారి, కార్యదర్శిగా మజ్జి అప్పలరాజు సహాయ కార్యదర్శిగా చందు, కోశాధికారిగా లంకలపల్లి అప్పలరాజు సహాయ కోశాధికారులగా కుప్ప గౌరి, ముడసల దుర్గరావు, ఆర్గనైజర్లగా తాడ్డి ఈశ్వరరావు, కర్రి అచ్చిబాబుని ఎన్నుకున్నారు.

## తుఫాన్ బాధితులకు సాయం అందజేత

ఆనందపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని తర్లువాడలో తుఫాన్ కారణంగా ముంపు బారిన పడిన వారికి గురువారం సాయం అందజేశారు. 13 కుటుంబాల వారు వరద నీటి ముంపుకు గురై నష్ట పోవడంతో ప్రభుత్వం తరపున సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, తహసీల్దార్ శ్రీనుబాబు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, చిక్కాల విజయబాబు, మండలపార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావులు ఆయా కుటుంబాలకు రూ.11,000లను తుఫాన్ సాయం కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీనా గోవింద్, పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ చందన మోహనరావుకు ఘన నివాళులు



గాజువాక,అక్టోబర్ 30,ప్రభాతవార్త

ఇటీవల స్వర్గస్తులైన చందన బ్రదర్స్ వ్యవస్థాపకులు వస్త్ర వ్యాపార దిగ్గజం స్వర్గీయ చందన మోహనరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. నగరంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో షాపింగ్ మాల్స్ అనే ప్రపంచాన్ని పరిచయం చేసిన వ్యాపార వేత్త చందన మోహనరావు అని అన్నారు. తెలుగు రాష్ట్రాలకి 916 హాల్ మార్క్ బంగారు ఆభరణాలను పరిచయం చేసిన వ్యక్తిగా, రిటైల్ పరిశ్రమ సరికొత్త పంథానిక ఆద్యులుగా వస్త్ర బంగారు వ్యాపారములో అనేక ఆవిష్కరణలు తీసుకొచ్చిన ఘనత మోహనరావుకు దక్కుతుందని అన్నారు. నేటివ్యాపార వేత్తలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన మరణం తీరని లోటు అని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో చేనేత పెద్దలు సిఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకట రమణ, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం పెద్దల కమిటీ చైర్మన్ తేడ్లపు వెంకటేశ్వర్లు, విశాఖ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పుల రామ్ కుమార్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సును అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర

గాజువాక,అక్టోబర్ 30,ప్రభాతవార్త



అంతర్జాతీయ స్థాయిలో విశాఖకు పెట్టుబడులు వస్తున్న తరుణంలో ప్రాజెక్టులు అడ్డుకునేందుకు వైకాపా కుట్ర రాజకీయం చేస్తుందని దానికి వామపక్ష పార్టీలు ఒత్తాసు పలుకుతున్నాయని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం గాజువాక టీడీపీ కార్యాలయం లో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆదానీ యాజమాన్యం ప్రతిపాదిస్తున్న అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయమే ఎమ్మెల్యే పల్లా అభిప్రాయమని అన్నారు. మెంథా తుఫాన్ ని ఎదుర్కోవడంలో సమర్ధవం తంగా పనిచేసిన జీవీఎంసీ పోలీస్ రెవిన్యూ ఇతర ప్రభుత్వ సిబ్బందికి గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశార. విపత్తుల నుండి ఈ రాష్ట్రాన్ని పరిరక్షించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

ఆరిలోవ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



జీవిఎంసి 12వ వార్డు బీసీ కాలనీలో మొంథా తుఫాన్ కారణంగా కొండవాలు ప్రాంతంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ నిరాశ్రయులై షెల్టర్లలో ఆశ్రయం పొందిన బాధితులకు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, స్థానిక తహసిల్దార్ పాల్ కిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా 10 కుటుంబాలకు మొత్తం 28 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరిలో ఎనిమిది కుటుంబాలకు 3 వేల రూపాయలు చొప్పున, మరో రెండు కుటుంబాలకు 2 వేల రూపాయలు చొప్పున అందజేశారు.కూటమి ప్రభుత్వంలో ప్రకృతి వైపరీత్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నామని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరు గోవింద్, ముగడ రాజారావు, గాడి సత్యం తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో 2న షిర్డీసాయి ధ్యానమందిరం 15వ వార్షికోత్సవం



పద్మనాభం, అక్టోబరు 30, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో పొట్నూరు గ్రామ రోడ్డులో ఉన్న షిర్డీ సాయిబాబా ధ్యానమందిరం 15 వ వార్షికోత్సవంను నవంబర్ రెండువ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పిల్లి మురళి చెప్పారు. ఆరోజు వేకువ జామునుండి సాయిబాబాకి అభిషేకాలు, పూజలను ఆలయ అర్చకులు ముద్దు రామశర్మ చేస్తారని చెప్పారు. అలాగే మధ్యాహ్నం బారీ అన్న సమారాధన ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు. ఈ వార్షికోత్సవంను విజయవంతం చేయాలని మురళీ కోరారు.

## పల్లెగెడ్డలో గల్లంతైన బాలిక తల్లిదండ్రులను పరామర్శించిన వైసీపీ ఇనచార్జి చిన్నశ్రీను

పద్మనాభం, అక్టోబరు 30, ప్రభాతవార్త



మండలంలో తునిపాలం వద్ద పల్లెగెడ్డలో గురువారం గల్లంతైన కాళ్ల ధనుశ్రీ తల్లిదండ్రులను భీమిలి నియో జకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ధనుశ్రీ గల్లంతైన సంఘటనా స్థలంను ఆయన సందర్శించి జరిగిన ప్రమాదం గురించి ఆయన పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గెడ్డలో జనన బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టడానికి ఇప్పటికే అగ్నిమాపక, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించినట్లు సి.ఐ. శ్రీధర్ చిన్నశ్రీనుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, నాయకులు బుగతశ్రీను, కనకల ప్రకాష్, కనకల శ్రీను, తర్లువాడ వెంకటరావు పాల్గొన్నారు.

## మాధవధార పరిధిలో నవంబర్ 1న పవర్ కట్

మాధవధార, అక్టోబరు 30, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో సీతన్న గార్డెన్స్,కళింగ నగర్,తేన్నేటి నగర్ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు కొట్టివేత,నిర్వహణ పనుల నిమిత్తం నవంబర్ 1 శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార,కళింగ నగర్,తేన్నేటి నగర్,ఎం ఎన్ ఆర్ పార్క్, ఎన్ ఏ డి,కుంచుమాంబ గుడి వీధి,ఈస్ట్ పార్క్,మాధవస్వామి గుడి పరిధిలో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఎక్మోపై భువనేశ్వర్ నుంచి విశాఖ కిమ్స్ ఐకాన్ 500 కి.మీ. రోడ్డు ప్రయాణం!

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఎక్కడో ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో ఉన్న యువకుడికి ఉన్నట్టుండి పలు అవయవాల వైఫల్యం సమస్య వచ్చింది. అక్కడి వైద్యులు ఏమీ చేయలేని పరిస్థితుల్లో కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి విషయం తెలిపారు. దాంతో డాక్టర్ ఎం. రవికృష్ణ నేతృత్వంలోని క్రిటికల్ కేర్ బృందం అక్కడకు వెళ్లి, ఆ 25 ఏళ్ల యువకుడికి ఎక్మో పెట్టి, రోడ్డు మార్గంలో అక్కడి నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న విశాఖకు తీసుకొచ్చారు. ఈ కేసుకు సంబం ధించిన వివరాలను క్రిటికల్ కేర్, ఎక్మో విభాగం అధిపతి డాక్టర్ రవికృష్ణ ఇలా తెలిపారు. “ఈ రోగి ఒక ఇంజినీర్. అతడికి ఉన్నట్టుండి మెదడు, ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిం డాలు, కాలేయం.. ఇలా అన్ని అవయవాలూ విఫలం అయ్యాయి. భువనేశ్వర్‌లోని ఓ ఆస్పత్రి నుంచి కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి కబురు రావడంతో వెంటనే ఇక్కడినుంచి ప్రత్యేక ఎక్మో రిట్రీవల్ బృందం అక్కడకు బయల్దేరింది. వెళ్లగానే ఆ ఆస్పత్రిలోనే ఆ యువకుడికి ఎక్మో పెట్టాం. పోర్టబుల్ ఎక్మో కావడంతో అక్కడినుంచి ఆ మిషన్ ఉంచే 500 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో తీసుకొచ్చాం. మధ్యలో ఒక్కసారి మాత్రం రక్తపరీక్షల కోసం తప్ప, మరెక్కడా ఆగలేదు.

## తుఫాను బాధితులకి ఆర్థిక సాయం అందించిన టీడీపీ నాయకులు

పద్మనాభం, అక్టోబరు 30, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి,పద్మనాభం గ్రామాల తుఫాను బాధితులు రొంగలి ఈశ్వరమ్మ, దుంగ కొండమ్మలకి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలను గురువారం తహాశీల్దారు కార్యాలయంలో తుఫాను ఆర్థిక సాయంగా టీడీపీ నాయకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు చంద్రశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, ఎంపీటీసీ కె.లక్ష్మీనాయుడు, నాయకులు దామోదరరావు, ఎర్రినాయుడు, పైడినాయుడు, సుంకర అచ్చంనాయుడు, రొబ్బి సూర్యనారాయణ,పి ఎ సి ఎస్ చైర్మన్ కె.శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం శిబిరం నవంబర్ 1 నుంచి ప్రారంభం



విశాఖపట్నం, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు నవంబర్ 1 నుంచి 5 వరకు కేరళకు చెందిన ప్రసిద్ధ వైద్యులచే ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ ఐదు రోజుల పాటు తమ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. స్పాండిలైటిస్, మానసిక వత్తిడి, నిద్రలేమి, రుమాటిజం, హైపర్ టెన్షన్ (ఆందోళన), ఆర్థరైటీస్ (కీళ్ళ వ్యాధులు), పక్షవాతం, నడుం నొప్పి వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. 1,2,3 తేదీల్లో మురళినగర్ లోనూ, 4,5 తేదీల్లో రామ్ నగర్ లో వైద్య రాజ్ ఔషధాలయలో డాక్టర్ అందుబాటులో వుంటామన్నారు.

## రోడ్లు, ఫుట్ పాతులపై ఉన్న ఆక్రమణలను యుద్ధ ప్రాతిపదికన తొలగించండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, అక్టోబర్ 30 ప్రభాతవార్త




నగరంలో పలు రోడ్లు, కాలువలు, ఫుత్పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆక్రమణలను తొలగించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన 2వ జోన్, 12వ వార్డు పరిధిలో గల ఆరిలోవ, పెదగదిలి సమీపంలో ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నగరంలో పలుచోట్ల రోడ్లు, ఫుట్పాతులు, కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆరిలోవ పెదగదిలి సమీపంలో ఫుట్పాత్ ను ఆక్రమించి హెూటల్ ను నిర్వహిస్తున్న సూర్య క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారి నుండి అపరాధ రుసుమును వసూలు చేయాలని , ఆ ఆక్రమణను వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో రహదారులు, ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను పూర్తిగా గురువారం సాయంత్రం లోగా తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. తదుపరి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వర్షంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎందుకు రైన్ కోట్లు, గ్లౌజులు వేసుకోలేదని, రైన్ కోట్లు, గ్లౌజులు ఇతర పనిముట్లు సరఫరా జరగలేదా అని కమిషనర్ ఆరా తీయగా, రైన్ కోట్లు, గ్లౌజులు అన్ని అందాయని, ఇకపై అన్ని జాగ్రత్తలతో విధులకు హాజరవుతామని కమిషనర్ కు పారిశుధ్య కార్మికులు తెలిపారు. ఆరోగ్యమే ప్రాధాన్యంగా మొదట మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అందుకు ప్రభుత్వం అందించిన యూనిఫారంలు, పనిముట్లు, ఇతర వ్యక్తిగత రక్షణ పరికరాలు తో జాగ్రత్తలు పాటిస్తూ తప్పనిసరిగా విధులు నిర్వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ సూచించారు. వర్షాలు విరివిగా పడుతున్నందున కాలువలలో వ్యర్థాలు చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలలోని వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ కార్మికులను ఆదేశించారు.

## గాజువాక జోన్‌లో జీవీఎంసీ కమిషనర్ సుడిగాలి పర్యటన

### డోర్ టు డోర్ వ్యర్థాలు సేకరణ జరగాలి.. క్లాప్ వాహనాల పనితీరు మెరుగుపరుచుకోవాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం అక్టోబర్ 30 ప్రభాతవార్త



క్లాప్ వాహనాలు ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా వ్యర్థాల సేకరణ నిత్యం జరపాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 6వ జోన్‌లో 73, 74, 75, 76 వార్డుల పరిధిలోని సన్నత్ నగర్, సమతా నగర్, పెదగంట్యాడ, గంగవరం, బీసీ రోడ్, హెచ్.బి.కాలనీ తదితర ప్రాంతాలలోని సుడిగాలి పర్యటన చేసి క్లాప్ వాహనాల పనితీరును, ప్రధాన గెడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ 6వ జోన్‌లో పనిచేస్తున్న క్లాప్ వాహనాల పనితీరును పరిశీలించి, క్లాప్ వాహనాలు వీధులలో, కాలనీలలో, అంతర్గత రోడ్లలో వ్యర్థాల సేకరణ జరపకుండా ప్రధాన రహదారులపై ఎక్కువగా ఉంటున్నాయని, వాహనాల్లో అమర్చిన మైక్ అనౌన్స్మెంట్ కూడా సరిగా చేయడం లేదని, ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణలో క్లాప్ వాహనాల పనితీరు మెరుగుపరుచుకోవాలని, అలా కానిచో కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లను, వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. వార్డు సచివాలయం కార్యదర్శులతో మాట్లాడుతూ క్లాప్ వాహనాలు ఎన్ని గంటలకు విధులకు వస్తున్నాయని, ఎన్ని ట్రిప్పులు వ్యర్థాలను సేకరించి తరలిస్తున్నాయని, ఒక్కొక్క క్లాప్ వాహనం ఎన్ని నివాసాల నుండి వ్యర్థాలను సేకరిస్తు న్నారని కమిషనర్ ఆరా తీశారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతి క్లాప్ వాహనం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చూడాలని వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం 73, 76 వార్డులలో ఉన్న ప్రధాన గెడ్డలను పరిశీలించి, వర్షాలకు అధికంగా గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడతాయని, వాటిని గుర్తించి వెంటనే తొలగించి, వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రిని ఆదేశించారు. గంగవరం పోర్టు వద్ద ఉన్న ప్రధాన గెడ్డలో అడ్డంకులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి వ్యర్థాలు పేరుకుపోకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాల వలన రోడ్ల పైన చిన్నచిన్న గుంటల్లో నీరు చేరి దోమలు వృద్ధి చెందకుండా వాటిని తొలగించాలని ఎ.ఎమ్.ఓ.హెచ్ కిరణ్ కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు.

## శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి రాట మహెూత్సానికి కలెక్టర్‌కు ఆహ్వానం

విశాఖపట్టణం, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో నవంబర్ 01వ తేదీన జరగనున్న బురుజుపేట శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పందిరి రాట మహెూత్సవ క్రతువుకు విచ్చేయ వల్సిందిగా కోరుతూ ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో కె. శోభారాణి, ఇతర అధికారులు, అర్చకులు కలెక్టర్ను గురువారం సాయంత్రం తన ఛాంబర్లో కలిసి సంప్రదాయ రీతిలో ఆహ్వానం తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకులు, వేద పండితులు అక్షితలు చల్లి ఆశీర్వచనాలు అందజేశారు. కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సన్నిధిలో నవంబర్ 01వ తేదీన మార్గశిర మాసోత్సవాలకు అంకురార్పణ జరగ్గా నవంబర్ 21 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ఇంట్లోకి చొరబడి వస్తువులను విసిరేసి దౌర్జన్యానికి పాల్పడిన వారిపై కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



28 ఏళ్లుగా నివాసముంటున్న వారి ఇంటి తాళాలు పగలగొట్టి బలవంతం గా చొరబడి నివాసితులను బయటకు తోసేసి వస్తువులను విసిరేసి ఆక్రమణ చేస్తూ దౌర్జన్యానికి పాల్పడిన నలు గురిపై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కంచరపాలెం పరిధిలోని కామాక్షి నగర్‌లో ఎర్ర పుష్ప, కుటుంబ సభ్యులతో నివాసం ఉంటుంది. పుష్ప తండ్రి సుబ్రహ్మణ్యం పోర్టులో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బులతో రూ. రెండు లక్షల 50 వేలకు 1997లో ఇల్లు గాని స్థలంగాని కొందామని భావించగా, పుష్ప పిన్ని త్రివేణి కొనడం ఎందు కని త్రివేణి ఇంటిలోని ఓ భాగాన్ని పుష్ప కుటుంబ సభ్యులు ఉండడానికి ఇచ్చినట్టు పుష్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇల్లు కొనడానికి ఇచ్చిన డబ్బులు ఇస్తే స్థలం గాని ఇల్లు గాని కొనుక్కుంటామని ఎన్నిసార్లు పుష్ప తల్లి అడిగిన, ఆమె పిన్ని త్రివేణి ఇచ్చేది కాదని పుష్ప తెలిపారు. పుష్ప తల్లి దండ్రి చనిపోవడంతో, ఆమెతో పాటు కుటుంబ సభ్యులు ప్రస్తుతం నివాసం ఉంటున్నారు. అయితే తమ ఇంటి పోర్షన్ బాగాన్ని ఖాళీ చేయమని పిన్ని త్రివేణి ఒత్తిడి చేయడంతో, 97లో స్థలంగాని ఇల్లు గాని ఇస్తామని తీసుకున్న డబ్బులకు న్యాయం చేయమని పుష్ప కోరింది. ఇదేమీ పట్టించుకోకుండా త్రివేణి, బంధువు జి మీనా, కుమార్తె నిర్మల, కుమారుడు పవన్, మరి కొంతమందితో పుష్ప ఉంటున్న భాగాన్ని బలవంతంగా ఖాళీ చేయడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో ఇంట్లో పుష్ప, ఆమె తమ్ముడు కృష్ణ, ఆడపడుచు శ్రీ తేజ, పిల్లలు ఉండగా మీనా గునపం పట్టుకొని ఇంటి తాళాలు పగలగొట్టి లోపలకు చొరబడి దౌర్జన్యంగా వారిని బయటకు తోసేసి భయభ్రాంతులను సృష్టించి వస్తువులను బయటికి విసిరేయడంతో చేసేదిలేక పుష్ప స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మీనా, త్రివేణి, నిర్మల, పవన్, తదితరులపై కేసు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యర్రబిల్లి ఆకాశ్ అకాల మరణం బాధాకరం

గాజువాక,అక్టోబర్ 30,ప్రభాతవార్త



పెదగంట్యాడ నెల్లిముక్కుకి చెందిన యర్రబిల్లి ఆకాశ్ ఇటీవల ఆటోనగర్ ఒక ప్రైవేటు కంపెనీలో కరెంట్ షాక్ కొట్టి అకాల మరణం చెందారు. వారి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన భాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు. వారి తల్లిదండ్రులకు సోదరికి బిజేపి తరపున అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. సంతాప సభ రెండు నిమిషాలు మౌనం పాటించి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. చేతికి అందివచ్చిన కొడుకు అనంత లోకానికి వెళ్లడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. వారిని కూటమి నేతలు ఓదార్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం...పంచదార పంపిణీ

గాజువాక,అక్టోబర్30,ప్రభాతవార్త:



జీవీఎంసీ 70వ వార్డు ఎల్.వి నగర్ రేషన్ డిపో నంబరు 591 డ్రైవర్స్ కాలనీ రేషన్ డిపో నంబరు 301లో బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు కూటమి నాయకులు ఈ నెల కోటా ముందస్తుగా బియ్యం పంచదార పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ బాధితులకు రాష్ట్రంలో వున్న కూటమి ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతి రేషన్ కార్డు దారునికి ఐదు కేజీల బియ్యం, అర కేజీ పంచదార ఈ నెల కోటా ముందస్తుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశంలో వున్న ఎనభై కోట్ల మందికి ప్రతి నెల ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,బాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/30/2025 11:33 PM Page 1






# కన్నులు పండువగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

**- వేలాదిగా తరలి వచ్చిన భక్త జనం: భక్తులకు తిరుమల లడ్డు పంపిణీ: భారీ అన్న ప్రసాదం: కళ్యాణంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,పీఓ: కలెక్టర్ దినేష్ కుమార్, పీఓ శ్రీ పూజకు టిటిడి ఘన సత్కారం**

**పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశా లమైదానంలో బ్రహ్మ సమాజం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి) ఏర్పాటు చేసిన శ్రీనివాస కళ్యాణ్ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీనివాస కళ్యాణ్ మహోత్సవం సంప్రదాయ పద్ధతిలో వేదపండితుల మంత్రోత్సవాలు మధ్య హోమం నిర్వహిస్తూ శ్రీనివాసుని కళ్యాణం సాక్షాత్తు తిరుమలలో నిర్వహించేలా ఎంతో వైభవంగా కన్నులు పండువుగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం గోవిందుని నామస్మరణతో సభా ప్రాంగణం మారుమ్రోగింది.ఈ శ్రీవాసుని కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ, సహాయ కలెక్టర్ సాహిత్ ముఖ్య అతిథులుగా హాజరు కాగా కల్యాణాన్ని తిలకించడానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ,అయన సతీమణి జికెవీధి జెడ్పీటీసీ శివరత్నం,మాజీ ఎమ్మెల్యే గిడ్డీ ఈశ్వరి,చైర్మన్ గంగులయ్య పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.కళ్యాణం అనంతరం టిటిడి దేవస్థానం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పీఓ శ్రీపూజ తదితరులను శాలువా కప్పి, తిరుపతి కలియుగ శ్రీ వేంకటేశ్వరుని స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం ఈ వేడుకలకు హాజరైన వందలాది మంది భక్తులకు స్వామి వారి దర్శనం దగ్గరుండి కల్పించారు.శ్రీనివాసుని కళ్యాణం తిలకించడానికి వచ్చిన సుమారు రెండువేల మంది భక్తులకు తిరుపతి లడ్డును,ప్రసాదాన్ని, కుంకుమను టిటిడి దేవస్థానం పంపిణీ చేయగా అలాగే కళ్యాణం కు వచ్చిన వేలాది మంది భక్తులకు స్వామి వారి అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో గిరికలాస క్షేత్రం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,రత్నం,పాడేరు శ్రీమొద కొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కీల్లు కోటి బాబు,సభ్యులు కోణతాల సతీష్,ఓం శాంతి ఆశ్రమం నిర్వాహకులు నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## జిల్లాలో గంజాయి రవాణా అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త**



జిల్లాలో గంజాయి రవాణా అరికట్టడానికి పక్కా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీశాఖ, ఉద్యాన, వైద్య, విద్య, ఐ సి డి ఎస్, డిఆర్డిఏ, ట్రైబల్ వెల్ఫేర్, ఎక్సైజ్, బ్యాంక్, సిపిఓ అధికారులతో గంజాయి నిర్మూలన కు వివిధ శాఖల కార్యకలాపాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక అంశాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా నుండి గంజాయి రవాణా చేయడం చాలా కష్టం అనే పరిస్థితి తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా లో ఏ ప్రాంతాల నుండి ఎక్కువ గంజాయి రవాణా అవుతుందా అని ఆరా తీశారు. ప్రతి నెల నిర్వహించే సమావేశానికి పూర్తి కీలక పనితీరు సూచిక డేటాతో రావాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. బ్యాంకులు నిరుద్యోగులకు అతి పెద్ద మొత్తం లో నగదు జమ చేసిన నిఘా పెట్టాలని పేర్కొన్నారు. గంజాయి సాగు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనిఅటవీ శాఖను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్ లీడ్ బ్యాంకు మేనేజర్ మోతు నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, జిల్లా ఉద్యాన అధికారి కే బి కర్ల, పాడేరు రంపచోడవరం చింతూరు ఫారెస్ట్ అధికారులు, ఏపీవో పి టి జి ఎం వెంకటేశ్వర్లు తదితర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో ప్రత్యేకవైద్య శిబిరాలు

**కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మండలంలోని రాజేంద్రపాలెం పిహెచ్సి పరిధిలో రాజేంద్రపాలెం పంచాయతీ సోలాబు, జోగంపేట గురువారం గ్రామాల్లో ప్రత్యేకవైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో డా. జగదీష్ నాయక్ 58 మంది రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో జగదీష్ నాయక్ మాట్లాడుతూ గ్రామపరిసరాలలో నీరునిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామంలో ప్రజలు వేడి నీరు మరిగించుకుని త్రాగాలని గ్రామ ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించారు ఈ శిబిరంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పి హెచ్ ఎన్ భాగ్యవతి హెల్త్ అసిస్టెంట్ కళ్యాణం, ఏఎన్ఎంలు రాజేశ్వరి, గ్రామ సచివాలయం ఏఎన్ఎం సత్య. 104 డీఈవో నాని, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**ఏటపాక: అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పురుషోత్త పట్నం గ్రామ శివారు ప్రాంతం లో రెవెన్యూ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎటువంటి రెవెన్యూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్థానిక తహశీల్దార్ కారం సుబ్బారావు సీజ్ చేసినట్లు గురువారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత వాహనాల యజమాను ల పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మోర్దన్ అప్పన్న కుటుంబానికి పరామర్శించిన జిసిసి చైర్మన్ కిడారి

**అరకు రూరల్, అక్టోబర్ 30; ప్రభాతవార్త**



అరకు లోయ మండలం గన్నెల గ్రామానికి చెందిన మోర్దన్ అప్పన్న అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి ఎస్.కోట ఆసుపత్రిలో కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గురువారం గన్నెల గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధలో తాము ఉన్నామని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే దహన సంస్కారాల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కుటుంబానికి ఎలాంటి సమస్య వచ్చినా తెలియజేయాలని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మీతో ఉంటుంది అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, పార్లమెంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మద్యుగురుస్వామి, దారేల సర్పంచ్ పాండరంగ స్వామి, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, మాజీ సర్పంచ్ పూర్ణ, క్లస్టర్ ఇంఛార్జులు త్రినాథ్, మురళి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, యూనిట్ ఇంఛార్జి దేవిడ్, కళావతి, అప్పలరాజు, ఐటిడిపి కోఆర్డినేటర్ సాగర్, బూత్ ఇంఛార్జి కామేష్, దీనకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నష్టంపై సర్వే చేయించండి : జడ్.పి.టి.సి రంగారెడ్డి

**వి.ఆర్.పురం,అక్టోబర్30,ప్రభాతవార్త**



మండలంలో మొంథా తుఫాన్ నష్టంపై సర్వే చేయించాలని, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ.రంగారెడ్డి ఎంపిడిఒ ఇమ్మానుయేల్ ను కోరారు. గురువారం జడ్.పి.టి.సి రంగారెడ్డి ఎంపిడిఒ తో కలిసి,మొంథా తుఫాన్ కారణంగా జరిగిన నష్టం విషయమై మాట్లాడారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంభందించిన వివరాలను ఎంపిడిఒ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్, మాజీ కో. ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు ముత్యాల.చంద్రశేఖర్ రావు ఉన్నారు.

## ప్రభుత్వం తక్షణమే ఇళ్లు మంజూరు చేసి సహాయం అందించాలి

**పాడేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**




తుపాను ప్రభావానికి పేదల ఇళ్లు ధ్వంసమైన పరిస్థితుల్లో గిరిజన కుటుంబాలు కావాడాడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని తక్షణమే బాధితులకు అందించాలి. ఇళ్లు నష్టపోయినవారికి కొత్త ఇళ్లు మంజూరు చేయాలని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి పి. అప్పల నరస ప్రభుత్వానికి డిమాండ్స్ చేశారు. పాడేరు మండలం డోకూలూరు, జి. ముంచింగ్ పుట్ పంచాయతీ పరిధిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీ.దాస్, మండల నాయకులు సొమెలి చిట్టిబాబు, జి. ముంచింగ్ పుట్ సర్పంచ్ కిల్లో సత్యనారాయణలతో కలిసి బాధిత ప్రాంతాల్లో పర్యటన చేసిన సీపీఎం బృం దం.పాడేరు మండలం డోకూలూరు, జి. ముంచింగ్ పుట్ పంచాయతీ పరిధిలో తుపాను బీభత్సం చేత సుమారు 5 మంది పేదల ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మజ్జి కృష్ణబాబు ఇంటని పరిశీలించిన నాయకులు, గిరిజన కుటుంబాలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా,ఈ విపత్తు వారిని మరింత కష్టాల్లో ముంచిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం, ఇళ్లపునర్నిర్మాణం, ఆర్థిక మొదలుపెట్టుకోవడానికి అవసరమైన సహకారాలు ఇంకా బాధితులకు చేరలేదు.

## పింఛన్లు. పంపిణీకి లబ్ధిదారులు అందుబాటులో ఉండాలి..

**- యం. పి. డి ఓ. యాదగిరేశ్వరరావు**

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త**



ఒకటో తేదీన జరిగే పింఛన్లు పంపిణీ సమయంలో లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. మండలంలో 6,314 మందికి రూ. 2,61,8 500లు పింఛన్ల సొమ్ములను 108 మంది సచివాలయ. ఉద్యోగులు పంపిణీ చేస్తారన్నారు.

## గిరిజన విద్యార్థులు అనారోగ్య సమస్యలు పట్ల నిర్లక్ష్యం వద్దు..

**- డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య**

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త**



గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థులు అనారోగ్య పట్ల నిర్లక్ష్యం చేయవద్దని రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య అన్నారు. గురువారం మండలంలో అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి, బోర్నగూడెం అశ్రమోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. అమీనాబాద్ బాలికల అశ్రమోన్నత పాఠశాలలో జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారి డా. పావని ఆధ్వర్యంలో జరుగుతున్న వైద్యశిబిరాన్ని అయన పరిశీలించారు. ఆరుగురు సికిల్ సెల్ ట్రేడ్ లో ఉన్న విద్యార్థినులు పరిస్థితిని అడగటం జరిగింది. ఆర్వో ప్లాంటు పని చేయడం లేదని గుర్తించారు. వంటశాల, స్టోర్ రూమ్, రికార్డులను తనిఖీ చేసారు. అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో ఉపయోగపడే చాలా భవనాలు నిరుయోగంగా ఉన్నాయని అన్నారు. వాతంగి ఆశ్రమ పాఠశాలలో ఆర్వో ప్లాంటు పని చేయడం లేదని, శిదిలావస్థ స్థితి లో ఉన్న భవనాన్ని గుర్తించారు. విద్యార్థుల బోధనకు ఇబ్బంది లేదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, గూడెం దుర్గాభవాని, రమేష్ బాబు, కాకర సత్యనారాయణ, వార్డెన్లు కుమారి, కన్నయ్యమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**- బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్**

**అరకులోయ, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ గిరిజన వసతి గృహా ల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. అనంతగిరి మండలం బింపోల్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సమారెడ్డి అంజలి అనే గిరిజన విద్యార్థిని అనుమానాస్పద సంస్థితిలో మృతి చెందడం గిరిజన సమాజంలో తీవ్ర కోపాన్ని, కలకలాన్ని రేపిందని, ఈ దారుణ సంఘటనపై సమగ్ర విచారణ నిర్వహించాలని, హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం చూపిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ అధ్యక్షుడు కార్తీక్, జిల్లా కార్యదర్శి జీవన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ లలో సరైన వైద్య సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ లోపాలు వలన ఇటీవల చాలామంది విద్యార్థుల మరణాలకు కారణమవుతున్నాయని చెప్పారు. విద్యార్థిని గీతాంజలి మృతి కేవలం ఒక వ్యక్తిగత దుర్ఘటన కాదని, గిరిజన సంక్షేమ శాఖ లోని వ్యవస్థాగత వైఫల్యానికి ప్రతీకన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్షుడు కార్తీక్, జిల్లా కార్యదర్శి జీవన్ మాట్లాడుతూ బింపోల్ హాస్టల్లో జరిగిన ఈ దుర్ఘటన గిరిజన బాలికల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఈ సంఘటనపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ర్యాలీలు చేపడతామని హెచ్చరించారు. మృతిచెందిన విద్యార్థిని కుటుంబానికి తక్షణమే 10 లక్షల రూపాయల నష్టం పరిహారం, ఒకరికి ఉద్యోగం కల్పించాలని, లేనియెడల గిరిజన సంఘాల తో కలిసి తీవ్ర పోరాటాలకు చేపడతామని తెలిపారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఈ సంఘటనపై ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, గిరిజన వసతి గృహాల్లో వెంటనే సమగ్ర సంస్కరణలు అమలు చేయాలని కోరింది.హాస్టల్‌లలో 24 బై 7 వైద్య సౌకర్యాలు, సీసీటీవీ కెమెరాలు, ప్రత్యేక గిరిజన సంక్షేమ అధికారి నియామకం చేయాలన్నారు.

## పంట నష్టం ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజనులు విజ్ఞప్తి

**అరకు రూరల్, అక్టోబర్,30; ప్రభాతవార్త**



మొంథా తుఫాను ప్రభావం అరకులోయ నియోజకవర్గం పై తీవ్ర ప్రభావం చూపించింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఒకవైపు ఘాట్ రోడ్లో అల్లకల్లోలం సృష్టిస్తే మరోవైపు అపార పంట నష్టం చేకూరింది. ముఖ్యంగా అరకు వ్యవసాయ శాఖ పరిధిలో 160 ఎకరాలలో వరి పంట నీటమునిగింది. డుంబ్రిగూడ మండలం పరిధిలోని మజ్జిపుట్టు గ్రామంలో రేగం రోశయ్య, వి డోంబు , వి సీతారాం, కె శెట్టి భాస్కరరావు, పాంగి లైకోన్, పాంగి రాము, పాంగి చెట్టు అన్న, తదితర గిరిజన రైతులకు చెందిన సుమారు 5 ఎకరాల పంట తుఫాను కారణంగా నీటమునిగింది. దీంతో గిరిజన రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తుఫాను కారణంగా నష్టపోయిన గిరిజన రైతులను ఆదుకోవాలని మజ్జిపుట్టు గ్రామస్తులు కోరుతున్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో భవన నిర్మాణ కార్మికులుఉపాధి కూలీలు పనులులేక ఇళ్ళకే పరిమితమయ్యారని వాళ్ళను ఆదుకోవాలని సి. ఐ టి యు నాయకులు రామరాజు గురువారం అన్నారు.. పంటలు దెబ్బ తిన్న రైతులను ఆదు కోవాలన్నారు.

## మీరు ప్రయోజకులై అమ్మానాన్నల రెక్కల కష్టం రుణం తీర్చాలి : ఎంపిపి

**వి.ఆర్.పురం,అక్టోబర్ 30,ప్రభాతవార్త**



కష్టపడి ఉన్నత చదువులు చదువుకొని, మీరు ప్రయోజకులై అమ్మానాన్నల రెక్కల కష్టం రుణం తీర్చాలని, ఎంపిపి కారం.లక్ష్మి విద్యార్థినిలతో అన్నారు. గురువారం రాత్రి ఎంపిపి లక్ష్మి మండలంలోని సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అదే సమయానికి విద్యార్థినిలు భోజనాలు చేస్తుండటంతో, ఆమె వారితో కొద్దిసేపు ముచ్చటించారు. మెను గురించి ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొనిరావాలని ఆమె వారికి సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసి మీకు ఏ కష్టం రాకుండా చదివస్తున్నందున, ప్రతీ ఒక్కరు క్రమశిక్షణతో చదువుకొని, కన్నవారి కలలు సాకారం చేయాలన్నారు. ఎంపిపి వెంట సోడి.రమాదేవి, దారమ్మ, భద్రమ్మ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## లోకులగాంధీ ట్రస్ట్‌నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ

**కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



తుఫాన్ ప్రభావంతో ఇంటిని కోల్పోయిన బాధిత కుటుంబీకులకు తోడుది లోకుల గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యం లో గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని రావణాపల్లి పంచాయతీ రేవడివీధి గ్రామానికి చెందిన మాదల గంగరాజు తాటాకిల్లు మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. దీంతో నిరాశ్రయులుగా మారిన కుటుంబ సభ్యులను తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ ప్రతినిధులు, బిజెపి నేతలతో కలిసి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను ట్రస్ట్ ప్రతినిధి ఉపాధ్యాయుడు లోకుల కిరణ్ ఆధ్వర్యంలో బిజెపి మండలాధ్యక్షుడు సంపరి శివకుమార్, టిడిపి మండలాధ్యక్షుడు కాకూరు చంద్రరావు చేతుల మీదుగా 25 కేజీలు బియ్యం, రూ. 1000లు, కూరగాయలు, కిరాణా మొదలైన నిత్యావసర పంపిణీ చేశారు. అదేవిధంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబీకులకు దుప్పటి, చీర, పంచె పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చుల మంగతల్లి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి డి.పద్మరాజు, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఎం.శ్రీను, ఎస్.వరలక్ష్మి, వనవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా ప్రతినిధి పొట్టిక జోగిరాజు, వెంకటేశ్వర్లు, అర్చకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు

**పాడేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మొన్థా తుఫాన్ నేపథ్యంలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు,ఈదురు గాలులకు పాడేరు ఘాట్‌లో ఉన్న వంజంగి వ్యూపాయింట్ వద్ద బుదవారం అర్ధరాత్రి కొండచరియలు విరిగిపడి రోడ్డుపైకి పెద్ద పెద్ద బండరాళ్లు,చెట్లు,మట్టి కొట్టుకు వచ్చింది.దీంతో ఆ ప్రాంతంలో ఉన్న అర్ అండ్ బి పాడేరు విశాఖపట్నం వివిధ మైదానం ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి కొట్టుకుపోయింది.అంతేకాకుండా రోడ్డు అంతా ధ్వంసం.. బండ రాళ్ళు..మట్టి,చెట్లతో భయంకరంగా ఉంది.కొండచరియలు విరిగిపడటంతో రహదారి ఇరువైపులా ఎటువంటి వాహనాలు వెళ్ళడానికి అవకాశం లేదు.వ్యూపాంట్ వద్ద కొండచరియలు విరిగిపడిన సమాచారం అర్అండ్ బి,రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం వ్యూపాయింట్ వద్దకు చేరుకొని జేసిబి తో రోడ్డుపై పడిఉన్న బండరాళ్లను,మట్టిని,కొట్టుకు వచ్చిన చెట్లను తొలగించే పనులను ఉదయం రుగంటల నుంచి పనులను యుద్ధ ప్రాతిపదికన పనులను యంత్రాంగం సుమారు 8 గంటలు శ్రమించి క్లియర్ చేసి రోడ్డు పై వాహనాలు నడిచేలా చర్యలు చేపట్టారు.ఐతే తుఫాన్ ప్రభావంతో పాడేరు ఘాట్ రోడ్డులో కొండచరియలు,చెట్లు కూలిపోయే ప్రమాదం ఉగ్గటంతో ఉండటంతో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా పాడేరు ఘాట్ రోడ్డులో వాహనాలు రాకపోకలను అధికార యంత్రాంగం గురువారం పూర్తిగా నిలిపివేశారు.ప్రస్తుతం జీపులు,వ్యాన్లు,ప్రైవేటు వాహనాలు మాత్రం పాడేరు ఘాట్ లో నడుస్తున్నాయి.

## పరిశీలించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు



మెంథా తుపాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాడేరు ఘాట్ హ్యూ పాయింట్ సమీపంలో బండ రాళ్లు విరిగిపడి రోడ్డు కొట్టుకుపోయింది ఘటన స్థలానికి శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేరుకుని పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడి ప్రమాదానికి గురైంది కావున పాడేరు, చోడవరం వెళ్లే రాకపోకలకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ మరియు అటవీ శాఖ వారికి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కోరారు. రోడ్డు మరమ్మతులు చేసేంతవరకు చోడవరం, విశాఖపట్నం వచ్చి వెళ్లే ప్రయాణికులు ప్రయాణించకూడదని కోరారు. అధికారులు సూచనల మేరకు ప్రయాణికులు తూచ తప్పకుండా పాటించి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు.

## తుఫాన్ బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి..

**- పాడేరు ఎమ్మెల్యే ,వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతాల్లో రైతులు చాలా నష్టపోయారని పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఒక ప్రకటనలో తెలిపారు.. తుఫాన్ ప్రభావం వల్ల పంట పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి అలాగే ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.. గిరిజన ప్రాంత మారు మూల గ్రామాల్లో అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు బ్రిడ్జిలు కూలిపోయింది అత్యవసర సేవలకు చాల ఇబ్బందులు పడుతున్నారు కావున అధికారులు తక్షణమే చొరవ తీసుకుని మరమత్తులు చేపట్టాలని తెలిపారు..

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గిరి కైలాస క్షేత్రం

**పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త**



గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం తరపున తిరుమల తిరుపతి దేవస్థానం తరపున నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం కు స్వామివారికి పట్టు వస్త్రములు సమర్పిస్తున్న ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితురాలికి నిత్యావసరసరుకులు అందజేసిన సురేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త**



మూంథ తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా ఇల్లు గోడాలు కూలిపోవడంతో పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ పామిరెల్లి గ్రామానికి చెందిన బొండ కొండమ్మకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పరామర్శించి బియ్యం,నూనె,కాయ గూరలు అందించటం జరిగింది.అలాగే ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు కొంతెలి వెంకట ప్రసాద్,తామర మూర్తిబాబు, (కె ఎస్ ఎస్) వి రమేష్ ,సత్తిబాబు,రాము తదితరులు పాల్గొన్నారు

## మేజిక్ డ్రైనేజీతో మురుగు నీరు నిర్వహణ: ఏపీడీ శ్రీనివాస్ విశ్వనాధ్

**రంపచోడవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మురుగు నీరు నిర్వహణ లో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకురానున్నది దానిలో భాగంగా గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గృహాల సముదాయంలో మేజిక్ డ్రైనేజీలు ఏర్పాటు చేయనున్నామని రంపచోడవరం డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ అన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు రంపచోడవరం మండలానికి పైలట్ ప్రాజెక్ట్ గా రూ. ఒక లక్ష 50 వేల నిధులతో మేజిక్ డ్రైనేజీ మంజురు కాగా వాటికి సంబంధించిన నిర్మాణ పనులు ఐ.పోలవరం గ్రామ పంచాయితీ ఇర్లపల్లి గ్రామంలో రంపచోడవరం మండలం ఉపాధి హామీ సిబ్బంది చేపట్టారన్నారు. దానిలో భాగంగా గురువారం ఏపీడీ శ్రీనివాస్ విశ్వనాధ్ నిర్మాణం జరుగుతున్న మేజిక్ డ్రైనేజీ ప్రాంతాన్ని సందర్శించి సాంకేతిక సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతు నాణ్యతలో రాజీ పడకుండా కొలతలు మేరకు నిబంధనలను దృష్టిలో ఉంచుకొని మేజిక్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ, జూనియర్ ఇంజినీర్ ఏడ్విన్ బాబు సాంకేతిక సహాయకులు సూర్రెడ్డి, శేఖర్, వాకా వీరన్న, క్షేత్ర సహాయకుడు వీరామణి తదితరులు ఉన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాత వార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు గురువారం కోరారు. లోదొడ్డి పంచాయతీలో లోదొడ్డి, పూదేడు, కొత్త పూదేడు, పాకవెల్తి, కేశవరం గ్రామల్లో పంటపోలాలను పరిశీలించారు. లోదొడ్డి పాఠశాల సందర్శించారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. భారీ వర్షాలకు నష్టమేమైనా వాటిల్లిందని రైతులు రామారావుకు తెలిపారు. కేశవరం గ్రామంలో పారిశుధ్య నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. వార్డ్ సభ్యులు జర్తా రాజు మాట్లాడుతూ ఇళ్లకు ఎక్కడా నష్టం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల సహాయ కార్యదర్శి వెలుసూరి సత్యనారాయణ, మణుగుల రాజబాబు, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ,




## చెరువు గండి కొట్టకుండా కాపాడిన రామ్ నరేష్ స్ఫూర్తి

**చోడవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



గతంలో వన చోడవరం మన చోడవరం అనే కార్యక్రమం ద్వారా చోడవరంలో లక్ష మొక్కలు నాటాలనే సంకల్పంతో అప్పటి చోడవరం ఫారెస్ట్ రేంజర్ బిర్లాంగ్ రామ్ నరేష్ కార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థల సహాయంతో ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో గణేష్ డిఫెన్స్ అకాడమీ ద్వారా విస్తృతంగా అనేక ఊర్లలో మొక్కలు నాటడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగానే అన్నవరం గ్రామం కోమటి చెరువు చుట్టూ అన్నవరం గ్రామ యువత సహాయ సహకారాలతో మొక్కలు నాటారు. అప్పటి మొక్కలు నేడు పెద్ద వృక్షాలుగా మారి ఈ విపరీత వర్షాలు ద్వారా చెరువు నిండిపోయి గండి ఏర్పడే ప్రమాద పరిస్థితి నుంచి చాలావరకు ఆ చెట్లే రక్షించాయని అక్కడ ప్రజలు యువతను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ యువత అంతా ఆరోజు ఫారెస్ట్ రేంజర్ ఈ కార్యక్రమం ప్రారంభించక పోయి ఉంటే మాకు ఆలోచన వచ్చేది కాదని ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 1వ తేదీన సత్యనారాయణస్వామి వ్రతాలు

**నర్సీపట్నం,అక్టోబర్ 30,ప్రభాతవార్త**



కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామి దత్తత దేవాలయమైన బలిఘట్టంలోని ఉత్తరవాహిని వద్ద గల శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా నవంబర్ 1వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు, 10 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పూజ సామగ్రి తెచ్చుకోవాలని, ప్రసాదం, దేవుని ప్రతిమ దేవాలయం వద్ద ఏర్పాటు చేస్తారన్నారు. కావున భక్తులు అత్యంత పవిత్రమైన ఈ కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకొని అర్చన, అభిషేక, వ్రతాలలో పాల్గని ఆయురారోగ్య, ఐశ్వర్యాలు పొందాలని కోరారు.

## ముంపు ప్రాంతాలలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు

**చోడవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



తుఫాను కారణంగా గత మూడు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా చోడవరం పంచాయతీలో ద్వారకా నగర్, బాలాజీ నగర్,అన్నవరం, బిటిఐ కాలనీ,బానయ్య కోనేరు, రెల్లి వీధి తదితర ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అధికారులతో కలసి ఆ ప్రాంతంలో పర్యటించి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని చోడవరం గవర్నమెంట్ హై స్కూల్, సూరాబిక కళ్యాణ మండపాలలో పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వారందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రం సూరాబిక కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే రాజు అందరితో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీదేవి, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వీఆర్వో వెంకటలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, ఎంపీపీ గాడికాసులమ్మ, టిడిపి యువ సేన సకురు కోటేశ్వరరావు, వార్డు మెంబర్ బి శ్రీనివాస్, ఎంపీటీసీ కొట్యాపు రూపా దేవి చిన్న, నేమాల హరి, జోగా చైతన్య, బాలి బోయిన దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, అనకాపల్లి మల్లిబాబు, విస్సు, పార్థసారథి,గూనూరు మహాలక్ష్మి, బాలిక ఉన్నత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ పొట్నూరు మనితల్లి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉండేటట్లు ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని అన్ని మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేస్తున్నారు. ఎంపీడీవో వెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు లు కలిసి గురువారం మండలంలోని సిహెచ్ఎల్ పురం తో పాటు అన్ని గ్రామాల్లో పర్యటించి శానిటేషన్ పనులు వేగవంతంగా చేపట్టాలని, ఎక్కడ కూడా వర్షం నీరు నిల్వ ఉండడానికి వీలు లేదని, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని సూచించారు. గ్రామాల్లో ఉన్న వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ శ్యామ్ కుమార్

**గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు ఆరోగ్య శాఖ సిబ్బంది సూచనలతో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. సాలికమల్లవరం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ వేడినీళ్లనే తాగాలని ఏమాత్రం అనారోగ్యం అనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందడానికి ప్రస్తుతం ఉన్న వాతావరణం అనుకూలమని తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు దూరం చేయవచ్చు అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు తగిన మందులను అందజేశారు. జ్వర పీడితులకు రక్తపూతలను సేకరించి వ్యాధినిర్ధారణ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం దోమకాటు అధికంగా ఉండని వాటి నుండి రక్షణ పొందే విధంగా దోమతెరలు ఉపయోగించి పడుకునేటప్పుడు పూర్తిగా దుస్తులు కప్పి ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి సాయిమణి, సూపర్ వైజర్ ఫకీర్ నాయుడు హెచ్ వి. అరుణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించిన వైకాపా రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తుఫాను కారణంగా మూడు రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన మెరక ప్రాంతంలో పరిస్థితులను తెలుసుకునేందుకు గురువారం ఉదయం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామ కృష్ణపర్యటించారు. మండలంలోని జి. జగన్నా థ పురం నుండి గుల్లిపాడు వెళ్లే రోడ్ తుపాన్ కు రెండు చోట్ల కొట్టుకుపోయిన పరిస్థితులను పుంత మార్గంలో వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన పరిస్థితులు రామకృష్ణకు గ్రామస్తులు కరణం ఈశ్వరరావు, కాకర వెంకట్రావులు వివరించారు. ఇదే కాకుండా గోడి చెర్ల నుండి చీడిక గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం మధ్యలో పాడవడం వలన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందని ఆ గ్రామస్తులు రామకృష్ణకు తెలియజేశారు. జి. జగన్నాథపురంతో పాటు పెద్ద దొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం గ్రామాల్లో తుఫాను కారణంగా కూలిపోయిన ఇళ్ల పరిస్థితులను రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడగట్ల పాపారావు, గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు ఉన్నారు.

## నేడు హెటిరో వద్ద అయ్యప్ప మహా అద్భుత పడిపూజ

**నక్కపల్లి,ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేటకు సమీపంలో ఉన్న హెటీరో కంపెనీ ఆవరణలో శుక్రవారం రాత్రి అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ అధ్యక్షులు గురుబిల్లి చంటి గురుస్వామి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన పడిపూజ నిర్వహిస్తున్నారు. అయ్యప్ప దీక్షపరులు, శివ దీక్షాపరులు, భవాని దీక్షపరులు, సత్యదేవదీక్షపరులు, ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని హెట్టిరో కంపెనీ ఆహ్వానించింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ముంపు ప్రాంతాలలో పర్యటించిన కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్

**ఎలమంచిలి ,అక్టోబర్ 30, ప్రభాతవార్త**





ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైవాడ జలాశయం గేట్లు ఎత్తడం అనంతరం రాంబిల్లి మండలం లోని పలు గ్రామాలను ముంపుకు గురవడంతో గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఆర్డీవో అయోషా, డీఎస్పీ విష్ణు స్వరూప్, జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాలు ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయకృష్ణ ప్రజలకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరో భయభ్రాంతుకు గురూ కావాల్సిన అవసరం లేదని, అధికారులకు ఎక్కడ శారదా నది గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఒకవేళ ఎక్కడైనా గండిపడినచో వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాంబిల్లి మండలం కొత్తూరు నారాయణపురం గ్రామాలలో శారదా నీరు చేరడంతో వరదల్లో కొన్ని కుటుంబాలు చిక్కుపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయకుమార్ ఎన్డీఆర్ఎఫ్ బృందం సహాయంతో వారిని రక్షించారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ప్రగడ, పిల్లా రమాకుమారి

**ఎలమంచిలి ,అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని సామలింగపాలెం, కట్టుపాలెం, గ్రామాలలో మైనర్ శారద ముప్పు ప్రాంతాలలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి పర్యటించారు. ఈ సందర్భంగా ముంపుకు గురైన పంటలను పరిశీలించి, రైతులకు గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. తుఫాను వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని బాధితులు ఎవరు నిరాశ చెందవద్దని, రైతులకు ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు గొర్లె నానాజీ, ఆడారి ఆదిమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ ఇంచార్జ్ కరణం రవికుమార్,ఆడారి రమణబాబు,జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ, వార్డు అధ్యక్షులు ఎల్లపు శ్రీను, గొర్లె బాబురావు, బీసెట్టి చిన్నారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, కర్రీ స్వామి, ఎల్లపు గోపి, రాజా మహేష్, పాల్గొన్నారు.

## అవంతి అధ్యాపకునికి "శ్రద్ధ ఆచార్య అవార్డు"

**మాకవరపాలెం అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాల శిక్షణ ఉపాధి కల్పన అధికారి టి.శ్రీనివాసరావు కి సమగ్ర ప్రతిభా పురస్కారం అవార్డు అందుకున్నారు. ఈ మేరకు బ్రెయిన్ ఒ విసిఓన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు2025 విద్యకు సంబంధించి అవంతి కళాశాలకు సమగ్ర ప్రతిభా పురస్కారం వరించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఇంజనీరింగ్ విభాగంలో విద్యారంగంలో కళాశాల చూపించిన పరిశోధన ఆవిష్కరణ నాణ్యమైన విద్యను అందించేందుకు విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ అవార్డు వరించినట్లు ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు తెలిపారు. ఉపాధి కల్పనలో విద్యార్థులకు ప్రముఖ వ్యాపార సంస్థలలో అవకాశం కల్పించేందుకు కృషి చేసినందుకు గాను శిక్షణ అధికారి శ్రీనివాసురావు ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి అవార్డును అందుకోవడం పట్ల మరింత కష్టపడేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రద్ధ ఆచార్య అవార్డు స్వీకరించిన శిక్షణ ఉపాధి కల్పన అధికారి టి. శ్రీనివాసరావును ప్రిన్సిపాల్ మోహన్ రావు అధ్యాపక బృందం అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు తదితరులు అభినందించారు.

## 47వ రోజుకు చేరిన బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ పార్క్ వ్యతిరేకంగా రాజయ్యపేటలో మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ఆందోళన గురువారం నాటికి 47వ రోజుకి చేరుకుంది. తుఫాను పరిస్థితులు ఉన్నప్పటికీ ఉద్యమస్ఫూర్తితో ముందుకు కొనసాగుతున్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ సముద్రం మత్స్యకారులకు ప్రాణమని అలాంటి ప్రాణమైన సముద్రాన్ని కలుషితం చేసే దానికి ఇలాంటి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ఇలాంటి ఫ్యాక్టరీల వలన పూర్తిగా మత్స్యకారుల మనుగడ కనుమరుగవుతుందని, దీనివలన రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సంపద నాశనం అవుతుందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ తోపాటు పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి, మత్యకార నాయకులు గోశల సోము, తాతీలు , సూరిబాబు , జి.స్వామి, కాశి, నానాజీ, కోదండ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళా గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నవంబర్ 5న చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎన్ గోవిందరావు చెప్పారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ పిజి చదువుకొని 18 నుండి 35 ఏళ్ల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. కాబట్టి ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను నైపుణ్యం. ఏపీ. జివో వి. ఐఎన్ వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ తో నమోదు చేసుకోవాలన్నారు.

## గుర్రంపేటలో కూరగాయలు పంపిణీ కార్యక్రమం

**నర్సీపట్నం,అక్టోబర్ 30,ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ బాధితులకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో వర్షాలతో ఇబ్బందులు పడుతున్న నాతవరం మండలం ఏపీ.పురం పంచాయతీ గుర్రంపేట గ్రామంలో తుఫాన్ నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పలువురు బాధితులకు గురువారం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తుఫాన్ నేపథ్యంలో ముందు చూపుతో పకడ్బందీ చర్యలు చేపట్టడంతో తుఫాన్ ముంపు నుండి బయటపడటం జరిగిందన్నారు. గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కష్టాల్లో, ఆపదలో ఉన్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో కూడా పలువురు బాధితులకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, నాతవరం మండల ఉపాధ్యక్షులు గుడివాడ అసేన్ కుమార్, వగ్రే నరసింహ, రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుఫాను పరిస్థితులపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత పర్యటన

**నక్కపల్లి,ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గం యస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో మొంథా తూఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉదయం పరిశీలిస్తారని మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం తెలిపారు.అనంతరం బంగారమ్మపాలెం గ్రామంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ప్రభుత్వం మంజూరు చేసిన,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయనున్నారని బుధవారం ప్రకటనలో తెలిపారు.

## అర్ధరాత్రి ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 30 ,ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం నారాయణపురం కొత్తూరు గ్రామాన్ని శారదా నది ప్రవాహం వరదల్లో చిక్కుకున్న కుటుంబాలను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సాయంతో వారిని బయటికి బయటికి తీసుకొస్తున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం అర్ధరాత్రి నుండి శారదా నది ఆనుకుని ఉన్న గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎక్కడైనా గండి కొట్టే సూచనలుంటే అక్కడ ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వరద ముక్కు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు దగ్గరుండి అధికారులతో సమీక్షిస్తున్నారు. గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా శారదా నది కాలువ గండి కట్టడంతో నారాయణపురం కొత్తూరు ప్రాంతాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు దగ్గరుండి సమీక్షిస్తున్నారు. ఎమ్మెల్యే కు తోడుగా జనసేన ఉత్తరాంధ్ర వ్యవహారాలు ఇన్చార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ అధికారులు కూటమి నాయకులు ఉన్నారు.

## భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు,రైతులు..

**ఎలమంచిలి ,అక్టోబర్ 30, ప్రభాతవార్త**



రవాడ జలాశయం గేట్లు ఎత్తడంతో శారదా నదిలోకి నీరు ప్రవాహం పెరగడంతో రాంబిల్లి మండలం నారాయణపురం తేరువుపల్లి మీదుగా వెళుతున్న శారదా నది కాలువ రెండు చోట్ల గండిపడటంతో నీరు పొలాల్లోకి భారీగా చేరుతుంది. నీటి ప్రవాహం భారీగా పెరగడంతో ప్రజలు రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అనుకోని విధంగా కాలువ గట్లకు గండిపడటం నీటి ప్రవాహం పెరుగుతూ రావడం పొలాల్లోకి నీటి ప్రవాహం భారీగా పెరిగిపోతుంది. అధికారులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అర్ధరాత్రి నుండి ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్న అనుకోని విధంగా గండిపడటంతో కాలువ ఒక గండిని పూర్తి చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఒక్కసారిగా రోడ్డు మీద ప్రవహించిన శేషు గెడ్డ...

**ఎలమంచిలి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



అనకాపల్లి నుండి పట్టణములోకి రావాలన్న పట్టణము నుండి అనకాపల్లి వైపు వెళ్లాలన్న శేషు గడ్డమీద నుండి ప్రయాణం చేయవలసి వస్తుంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం ఉదయం ఒక్కసారిగా శేషు గడ్డమీద నుంచి నీరు ప్రవహించడంతో పట్టణ ఎస్సై సావిత్రి తన సిబ్బందితో ట్రాఫిక్ ను నిలుపుదల చేశారు. శేషు గడ్డపై నుంచి నీరు ప్రవహిస్తున్న అన్న సమాచారంతో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షించారు. పూర్తిస్థాయిలో నీరు రోడ్డుమీద నుంచి ప్రవాహం తగ్గేవరకు ట్రాఫిక్ న నిలుపుదల చేయాలని ఎస్సైను ఆదేశించారు.

## శిథిలావస్థకు చేరుకున్న కల్వర్టు

**- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు**

**ఎలమంచిలి,అక్టోబర్ 30 ,ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణం నుండి రామారాయుడుపాలెం మీదుగా 15 గ్రామాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. ఇక్కడ కల్వర్టు గత ంలో వచ్చిన తుఫానుకే దెబ్బతిండంతో అప్పటినుండి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కల్వర్టును పూర్తిస్థాయిలో నిర్మించలేదని గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ కల్వర్టు కూడా దెబ్బతిందని 24 వ వార్డు టిడిపి అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కనీసం కల్వర్టును పూర్తిస్థాయిలో నిర్మించడానికి ముందుకు రావడంలేదని, దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు తెలిపిన అధికారులను వెంటనే కలవర్తున్న నిర్మించాలని ఆదేశించిన ఇప్పటికీ కలవర్టు నిర్మించలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్తున్న నిర్మించి 15 గ్రామాలకు చెందిన రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలించిన కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్..

**ఎలమంచిలి, అక్టోబర్ 30,ప్రభాతవార్త**



మొంథా తుఫాను ప్రభావంతో రాంబిల్లి మండలం కుమ్మరపల్లి, రజాల, కట్టుబోలు, మొరకాడ, మర్రిపాలెం, గ్రామాలలో వైఎస్ఆర్సిపి ఎలమంచి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంటు వ్యవహారాలు ఇంచార్జ్ బొడ్డేడ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ గ్రామాలలో రైతుల పొలాలు సుమారు 3000 ఎకరాలు పైగా నీటికి ముంపు గురయ్యాయని, వారిని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు

## మొంథా తుఫాన్‌కు ఆవు మృతి

**అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా ఒక ఆవు మృతి చెందింది. అచ్యుతాపురం మండలం, ఎర్రవరం గ్రామంలో ఎడతెగని వర్షాలకు రైతు గంగిరెడ్డి సత్యవతి కుటుంబానికి చెందిన ఎనిమిదో నెల గర్భిణి ఆవు గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఆవు మరణంతో రైతు కుటుంబానికి సుమారు 80 వేల రూపాయల ఆర్థిక నష్టం కలిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత పశుసంవర్ధక శాఖాధికారులకు సమాచారం అందించినట్లు వారు పేర్కొన్నారు.

## కుమ్మరాపల్లి, రజాల ప్రాంతాలలో పర్యటించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**ఎలమంచిలి,అక్టోబర్ 30, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం కుమ్మరాపల్లి, రజాల ప్రాంతాలలో శారదా నదికి గండిపడే గట్లు తెగిపోవడంతో ఒక్కసారిగా వరద నీరు పొలాల్లో ప్రవహించింది. ఆయా గ్రామాల పరిధిలో బడి పంటకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. చేపలు రొయ్యలు చెరువులు కూడా నష్టం వాటిల్లింది. ఈ ప్రాంతాలలో కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పరిస్థితిని పరిశీలించారు. మునిగిపోయిన ప్రాంతాలలో నీటిలోనే కలెక్టర్ ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లి ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/30/2025 11:33 PM Page 1



## ఆ.. గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రేబాక గ్రామంలో బుధవారం ఉదయం నుంచి కొండపై నుంచి వచ్చే గెడ్డ నీరు పొంగి ప్రవహిస్తుంది. గెడ్డ నుంచి వరద నీరు పోటెత్తడంతో గూడుపమ్మ ఆలయం పక్కనుంచి నీరు ప్రవహిస్తోంది. ఆలయం నుంచి రేవల్ల వెళ్లే రహదారి చెరువును తలపిస్తుంది. ఈ రహదారిపై వర్షపునీరు నిలిచిపోయింది. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. రేవెళ్ల, తిరుపతి పాలెం నుంచి రేబాక వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు.

## తుఫాన్ పనులను పర్యవేక్షించిన బుద్ద

**అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



తుఫాన్ కారణంగా అస్తవ్యస్తం అయిన ప్రాంతాలను శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ పరిశీలించి అక్కడ పనులను స్వయంగా పర్యవేక్షించారు. మూడు రోజులుగా కురిసిన వర్షాల వల్ల కొత్తూరు పంచాయతీ రైల్వే అండర్ బ్రిడ్జి దేవినగర్ వద్ద దొంగ గడ్డ నుండి భారీ ప్రవాహం రావడంతో చెట్టుకొమ్మలు చెత్తలు వంటివి చేరుకోవడంతో శారదా నదిలోకి నీటి ప్రవాహం వెళ్లకపోవడంతో సత్యనారాయణపురం మూలపేట గ్రామాలకు వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం బుద్ధ నాగ జగదీశ్వరరావు దృష్టికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఆయన అధికారులతో మాట్లాడి గురువారం ఉదయం శారద నగర్ లో ఉన్న అండర్ బ్రిడ్జి వద్దకు చేరుకొని జెసిబి తో నీటి ప్రవాహం వెళ్లే విధంగా అక్కడ ఉన్న చెట్టుకొమ్మలు చెత్తలు తొలగించి నీటి ప్రవాహం శారదా నదిలోకి వెళ్లే విధంగా ప్రజల సమక్షంలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ గతంలో తుఫానుల వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగేదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తుఫాన్లు ఎదుర్కోవడంలో తనకు ఉన్న పరిజ్ఞానాన్ని సాంకేతికను అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకొని నిరంతరము పర్యవేక్షణ వల్ల ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పరపు ప్రసన్న లక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు మేడిశెట్టి సత్తిబాబు, బర్ల నాగరాజు, మాజీ ఎంపీటీసీ కోన శ్రీనివాసరావు వర్మ, మేడిశెట్టి నూకరాజు, నాగిరెడ్డి శ్రీనివాసరావు గజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యువ నాయకులు లోకేష్ స్ఫూర్తితో నిత్యవసరాలు పంపిణీ

**గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ రాజేష్ ల బాటలోనే కసిమి పంచాయతీ యువత నిత్యవసర సరుకులు పంపిణీ నిర్వహించారు. పంచాయతీలో రోజు కూలిగా పని చేస్తున్న వారిని గుర్తించి తుఫాన్ సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు కావల మహేష్ తెలిపారు. తుఫాన్ సమయంలో కూలి పనులు లేక ఇంటికి పరిమితమైన కుటుంబాలకు అండగా నిలిచేందుకు యువ నాయకుడు స్ఫూర్తితో కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి సాయంగా నిలవాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే తుఫాన్ సమయంలో రోజు కూలీలను ఆదుకునేందుకు మా చిన్న ప్రయత్నంగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ తెలుగు యువత సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మళ్లీ తెగిన కాజ్వే నిలిచిపోయిన రాకపోకలు మరలా స్పందన ఎప్పుడు?

**చోడవరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



చోడవరం వడ్డాది రహదారి మధ్యలో విజయరామరాజుపేట వద్ద తాచెరు నదిపై గల డైవర్షన్ మరలా గండిపడింది. నెల రోజుల క్రితం సుమారు 16 లక్షల రూపాయలతో ఈ కాజ్వే నిర్మించారు. ఇంతలోనే మరలా వరదలు రావడం ఆ పేరుతో గండి కొట్టడం షరా మామూలుగా మారిపోయింది. అప్పట్లోనే సుమారు రెండు మాసాలపాటు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొనడంతో అధికారులు ప్రజాప్రతినిధులు ఎప్పుడు స్పందిస్తారని ప్రశ్నిస్తున్నారు. బి ఎన్ రోడ్డుల గల ఈ ప్రధాన రహదారి మీదుగా మాడుగుల నర్సీపట్నం పాడేరు వంటి ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో ఇదొక ప్రధాన రహదారి. ఈ నేపథ్యంలో ఈ రహదారి నిర్మాణానికి ఎన్నో అవతారాలు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అధికారులు ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదంటూ ప్రజాసంఘాలు ప్రజలు మండిపడుతున్నారూ. తాజాగా సంబంధించిన తుఫాన్ మూలంగా ఈ కాజు వే కోతకు గురైంది ఈ నేపథ్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఉన్న నిర్మాణ పనులు ప్రారంభించాలని ముఖ్యంగా ప్రధాన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## పుత్తడిగైరంపేటలో మరిడమ్మ పండగ జాతర

**గొలుగొండ అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండలంలో పుత్తడిగైరంపేటలో శ్రీ మరిడమ్మ తల్లి పండగ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలంతా ఉదయం అమ్మవారి గుడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర మహోత్సవాన్ని ప్రారంభించారు. గ్రామ పొలిమేరలో ఉన్న అమ్మవారి పండగ మహోత్సవంగా నిర్వహిస్తూ పసుపునీళ్ళు సర్పంచ్ పత్తి రమణ, మాజీ సర్పంచ్ పత్తి సత్తిబాబు తెలిపారు. అమ్మవారికి మొక్కులు సమర్పించి తమ కోర్కెలు నెరవేర్చాలంటూ గ్రామస్తులంతా పండగను నిర్వహించుకుంటారని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణతోపాటు మాజీ సర్పంచ్ పత్తి సత్తిబాబు గ్రామ పెద్దలు పుత్తడి బండి అప్పలనాయుడు పుత్తడి పెంటయ్య రావుల మణికంఠ, సింహాద్రి ఆశోక్,శివాలయం గురుస్వామి పుత్తడి అప్పలనాయుడు తోపాటు భక్తులు గ్రామస్తులంతా పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

## ముంపు గ్రామాలలో కనిపించని అధికారులు

**అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త**



శారదానది పరీవాహక ముంపు గ్రామాలలో అధికారులు కానీ సహాయక చర్యలు కానీ కనిపించలేదని వైసీపీ జిల్లా సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. శారదానది గట్లును పటిష్టపరచడంలో, గండ్లు పడకుండా నివారించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. కనీసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంలో విఫలం కావడం దారుణమని అన్నారు. తాము రాంబిల్లి మండలంలోని కుమ్మరపల్లి, రజాల, అగ్రహారం, కట్టుబోలు, మురకాడ, మర్రిపాలెం, మునగపాక మండలంలోని చూచుకొండ, గణపర్తి, మెలిపాక, యాదగిరి పాలెం గ్రామాలను సందర్శించామని అన్నారు. అక్కడ గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయని, పంటలు దెబ్బతిన్నాయని, గ్రామ ప్రజలు బిక్కు బిక్కుమంటూ ప్రాణ భయంతో ఉన్నారని అన్నారు. వరద సహాయక చర్యలు కోసం వేల కోట్ల రూపాయలను సిద్ధం చేసామని మంత్రులు చెబుతున్నారని, ఇక్కడ పునరావాస ఏర్పాట్లు కూడా లేకపోవడం కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేసారు. తాము రాజకీయాలు చేయడం లేదని, ఎవరైనా ఈ ప్రాంతాలను పరిశీలిస్తే వాస్తవాలు కనిపిస్తాయని, ప్రభుత్వం తక్షణమే ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు పి. స్వామి సత్యనారాయణ, నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కిశోర్ రాజు, జగన్, శంకర్, దొడ్డి వరహా తదితరులు పాల్గొన్నారు.

## పేటలో తుఫాను ప్రభావిత గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల విస్తృత పర్యటన

**పాయకరావుపేట అక్టోబర్ 30,ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను ప్రభావిత గ్రామాల్లో ప్రాంతీయవ్యవసాయ శాస్త్రవేత్తల బృందం మండలంలోని పలు గ్రామాల్లో గల వ్యవసాయ క్షేత్రాల్లో గురువారం విస్తృతపర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కీటక శాస్త్రం,డాక్టర్ బి భవాని ఆధ్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంజీబీసీఎన్ కుమారి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రవి బాబు, టిటిటీకెకె శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద రావు తదితర వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సహా మండల టిడిపి నాయకులతో కలిసి మండలంలోని గుంటపల్లి,మంగ వరం, సత్యవరం,పెద్ద రామభద్రపురం తదితర గ్రామాలలో పర్యటించి ముంపునకు గురైన తమలపాకుల తోటలు సహా వరి పంటను పరిశీలించారు.వరి ఇప్పుడిప్పుడే పొట్ట దశకు వస్తున్నందున తుఫాను ప్రభావంతో వరి పంటకు అంతగా నష్టం కలిగించలేదని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణశాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు పిఎల్ పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు (బాబులు),పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, సీనియర్ తెదేపా నాయకులు మజ్జూరి నారాయణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, రైతులు పాల్గొన్నారు.

## భద్రత కోసం ఆందోళన చేపట్టిన పంచాయతీరాజ్ ,సచివాలయ ఉద్యోగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**






తుఫాను చర్యల్లో భాగంగా విధుల్లో ఉన్న పంచాయతీరాజ్ సచివాలయ ఉద్యోగులపై అమానుషముగా వ్యవహరించిన వారిపై తగు చర్య తీసుకోవాలని గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరుతూ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగుల సంఘం సంయుక్తంగా గురువారం ఆందోళన చేపట్టారు. మండలంలోని రాజయ్యపేట గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి కాకరసత్యం, మహిళా పోలీస్ పావని, సర్వే వివేక్, వెల్ఫేర్ అసిస్టెంట్ శివాజీ లపై తుఫాను కారణంగా నిర్వాసితులకు ఏర్పాటు చేసిన భోజనం సమయంలో గ్రామానికి చెందిన కొంతమంది అమానుషంగా వ్యవహరించడమే కాకుండా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్బంధించి దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తూ తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం ఉదయం ఆందోళన చేపట్టారు. ఉద్యోగులకు భద్రత కల్పించాలని దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని, గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తుఫాను సహాయక చర్యల్లో ఉన్న సిబ్బందిపై ఇటువంటి దారుణాలకు పాల్పడడం అన్యాయమని గ్రామ కార్యదర్శి కాకరసత్యం మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ, ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, సీఐ మురళి, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన గ్రామపంచాయతీ ఉద్యోగులు ,సచివాలయ ఉద్యోగులు ఈ విధంగా దాడులకు పాల్పడి భయాందోళనకు గురి చేయడం వలన గ్రామాల్లో ఏ విధంగా ఉద్యోగాలు చేయగలమని కన్నీరు పెట్టుకున్నారు. సంఘం నాయకులు చిలికి సత్యనారాయణ, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, పివిపి రాజశేఖర్, గాయత్రి, నరసింహారాజు తదితరులు ఆధ్వర్యంలో ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరుతూ దాడికి పాల్పడిన పిక్కి తాతయ్యలు కోటి (రామచరణ్ )లపై చర్య తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి విజయ ,తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి లకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ప్రత్యేక అధికారి విజయ, తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తులు దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోమని పోలీసులకు ఆదేశించడం జరిగిందని, జరిగిన పరిస్థితులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, తక్షణమే తుఫాను వీధుల్లో పాల్గొనాలని కోరారు. వీరితోపాటు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, సిఐ మురళి లు కలిసి పంచాయతీరాజ్ ,సచివాలయ ఉద్యోగులతో జరిగిన పరిస్థితులపై మాట్లాడారు .సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, రెండు రోజుల్లో నిర్బంధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ మురళి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకోకపోతే సోమవారం నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద న్యాయం జరిగేంత వరకు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని ఉద్యోగ సంఘాలు తెలిపారు. అధికారులు మాటకు కట్టుబడిన ఉద్యోగులు తుఫాను సహాయక చర్యలు పాల్గొనేందుకు వెళ్లారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగులపై అమానుషంగా వ్యవహరించిన వారిపై కేసు నమోదు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్య పేట పంచాయతీ పరిధిలో తుఫాను సహాయక చర్యలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ,సచివాలయ ఉద్యోగులపై అమానుషంగా వ్యవహరించిన తీరుపై బుధవారం రాత్రి గ్రామపంచాయతీ కార్యదర్శి కాకర సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని సీఐ మురళి గురువారం రాత్రి స్థానిక విలేకరులకు తెలిపారు. ముంథ తుఫాన్ విధుల్లో రాజయ్యపేట పంచాయతీ కార్యాలయంలో విధుల్లో ఉండగా రాజయ్య పేట గ్రామానికి చెందిన పిక్కి తాతయ్యలు, పిక్కి కోటి(రామ్ చరణ్) తో పాటు మరి కొంతమంది గ్రామస్తులు కలసి తుఫాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన భోజనాలు విషయమై పంచాయతీ కార్యదర్శి తో పాటు సచివాలయం ఉద్యోగులను విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దుర్భాషలాడినట్లు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ తెలిపారు. కార్యదర్శి సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని విలేకరులకు తెలిపారు.

## పేటలో తుఫాన్‌కు దెబ్బతిన్న తమలపాకుల తోటలను పరిశీలించి నఅధికారులు టిడిపి నేతలు

**పాయకరావుపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**





మండలంలో సత్యవరం,మంగ వరం, అరట్లకోట,పెద్ద రామభద్రపురం తదితర గ్రామాల్లో మొంథా తుఫాన్ ప్రభావానికి గురై నధ్వంసమైన తమలపాకుల తోటలను మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పాయకరావుపేటపట్టణశాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు సహాటిడిపి శ్రేణులు మండల ఉద్యానవన శాఖ అధికారిని (హార్టికల్చర్) సాయి ప్రియతో కలసి పరిశీలించారు. రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సహా మండలం టిడిపి నేతల బృందం తుఫాను దాటికి దెబ్బతిన్న తమలపాకుల తోటలను పరిశీలించారు. విపత్తు నిర్వహణ శాఖ ఆదేశం మేరకు తుఫాను ముంపు గ్రామాల్లోని తమలపాకు రైతులకు ఎటువంటి సమస్య తల ఎత్తకుండా ఉండేందుకు వీలుగా తమలపాకుల సాగుకు సంబంధించి త్వరగా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పాయకరావుపేటపట్టణశాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఉద్యానవన విభాగం అధికారికి విజ్ఞప్తి చేశారు. బాదిత తమలపాకుల రైతులకు నష్టం వాటిల్లకుండా న్యాయం చేకూర్చే విధంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వం తరఫున రైతులకు తగిన మేర పరిహారం మంజూరుకు కృషి చేయాలని,ఈ విషయాన్ని హోం మంత్రి అనిత తమ దృష్టికి తీసుకెళ్లమని చెప్పినట్లుమండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణశాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు లు ఆమెకు తెలియజేశారు. తుఫాన్ దాటికి పాడైన తమలపాకు తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినున్నట్లు మండల ఉద్యానవన అధికారిని సాయి ప్రియ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎల్ పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు (బాబులు),పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, సీనియర్ తెదేపా నాయకులు మజ్జూరి నారాయణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, సత్యవరం గ్రామశాఖ అధ్యక్షులు వద్దాది వాసు,ఐటీడీపీ అధ్యక్షులు బోలిశెట్టి నాగేశ్వరరావు అధిక సంఖ్యలో తమలపాకు రైతులు పాల్గొన్నారు.

## పునరావస కేంద్రంలో నిత్యవసర సరుకులు పంపిణీ

### మండలంలో182 వరద బాధిత కుటుంబాలు

**గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త**



తుఫాన్ ప్రభావంతో కరక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రెండు రోజులుగా పునరావాస కేంద్రంలో ఉన్న డెంకాడ గిరిజనులకు ఈ నిత్యవసర సరుకులను మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్ అందజేశారు. ప్రభుత్వం అన్ని వేదాల తుఫాను సమయంలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. పునరావస కేంద్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి 25 కేజీలు చొప్పున బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ తహసిల్దార్ రామారావు మాట్లాడుతూ మండలంలో 182 కుటుంబాలు తుఫాన్ బాధితులుగా గుర్తించామని ప్రస్తుతం పునరావాస్ కేంద్రంలో ఉన్న 45 కుటుంబాలకు బియ్యంతో పాటు పంచదార ఇవ్వడం జరిగిందన్నారు. మరో ఆరు రకాలైన సరుకులు పంపిణీ చేస్తామని బాధితులుగా గుర్తించిన కుటుంబాలకు కూడా శుక్రవారం పంపిణీ జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం నుండి తుఫాన్ సాయంగా 182 కుటుంబాలకు ఎంత మేరకు సహాయం అనేది ప్రకటించిన వెంటనే వారికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు రాంబాబు, డిటి చైన్లు, సివిల్ సప్లై డిటి చందన లేఖ, విఆర్ఓ మణికంఠ స్థానిక పెద్దలు బాధ్యత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులు పెట్టిన అక్రమ కేసు కొట్టివేత, న్యాయమే గెలిచింది

### - టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**పాడేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా కేంద్రంలో హుకుంపేట మండలం ఒంటిపాక గ్రామానికి చెందిన గుజ్జేయ్లి కనక రత్నం 2019లో పాడేరు గ్రామంలో నివాసము ఉంటూ ఒక పురుషుడు చేసిన అన్యాయానికి గురి అయ్యి గిరిజన మహిళ కనకరత్నం మృతి చెందడాన్ని, మృతిపై కారకులైన వారిపై చర్య తీసుకోవాలని న్యాయం చేయాలని కోరినందుకు టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి నాటి వైసిపి ప్రభుత్వాన్ని కోరినందుకు నా పై నాడు పోలీసులు, నాటి వైసిపి నాయకుల ప్రోత్బలంతో అక్రమ కేసు బనయించడంతో అనేకమార్లు పాడేరు కోర్టు చుట్టూ హాజరయ్యారు అయితే ప్రధాన శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు పోలీసులు పెట్టిన కేసును కొట్టేస్తూ తీర్పు ఇచ్చిందని నాపై ఆరోజు వైసిపి నాయకులు కావాలని కుట్రతో మహిళకు న్యాయం చేయాలని వైసిపి కనీసం కోరలేదని మహిళ మృతి పై న్యాయవిచారణ జరిపి న్యాయం చేయాలని కోరినందుకు నాపై అక్రమ కేసు బనయించడానికి నాటి వైసిపి నాయకులే కారణమని అయినా ప్రజా జీవితంలో ప్రజల పక్షాన నేనెప్పుడూ నిలబడతానని నాపై అక్రమ కేసు పెట్టించిన వారికి ఇది ఒక చెంప దెబ్బ అని ఎప్పుడు న్యాయం గెలుస్తుందని అది గుర్తించుకోవాలని ప్రజా సమస్యలపై నేనెప్పుడూ ప్రజల పక్షాన్న పోరాడుతూనే ఉంటానని ఇప్పటికైనా పోలీసులు జోక్యం చేసుకొని గుజ్జేని కనకరత్నం కుటుంబాన్ని న్యాయం చేయాలని కోరుతున్నానని ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు

## పెద్ద గెద్దాడ పీ.హెచ్.సి సందర్శించిన అడిషనల్ డిఎంహెచ్ఓ

**రంపచోడవరం, ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ పి. హెచ్.సి ని గురువారం అడిషనల్ డి.ఎం అండ్ హెచ్ ఓ. డా. సరిత సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. మొంతా తుఫాన్ వచ్చిన అనంతరం వచ్చే వ్యాధుల గురించి ఇంటింటి సర్వే చేయాలని తెలిపారు. అదేవిధంగా గర్భవతులను బర్త్ వెయిటింగ్ హాల్ నందు అడ్మిట్ చేయాలని మాతా శిశు మరణాలు రాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వినోద్ కుమార్, పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్ కౌంటర్‌లో మృతి చెందిన కీర్తిశేషులు మదన్ కృష్ణుడు కుటుంబాన్ని పరామర్శించిన అరకు సిఐ, ఎస్ఐ

**అరకు రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావులు గురువారం ఎన్ కౌంటర్ లో మృతి చెందిన కీర్తిశేషులు మోర్డోన్ కృష్ణుడు ఇంటికి వెళ్ళి అతని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అలాగే కుటుంబం యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఎటువంటి అవసరం ఉన్నా పోలీసు ల నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని బరోసా ఇచ్చారు.

## అభ్యర్థనలు ఇవతల ఒడ్డున.. గిరిజనులు అవతల ఒడ్డున..!

### - మరలా బూడిదగడ్డ వాగు పొంగి ప్రవహించడంతో 25 గ్రామాలకు రాకపోకలు కట్

**కొయ్యూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని యూ. చీడిపాలెం పంచాయతీ గొట్లుపాడు గ్రామంలోని బూడిదగడ్డ వాగు ప్రతి ఏడాది వర్షాలకు పొంగి ప్రవహించడం, పంచాయతీలోని 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడం, ఆ వాగుపై వంతెన నిర్మించాలని ఆ గ్రామాల గిరిజనులు పలువురుని కోరడం పరిపాటిగా మారిపోయింది. వీరు అభ్యర్థించడం తప్పా, ఈ వాగుపై వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోయింది. తాజాగా కురిసిన తుఫాను వర్షాలకు మరలా ఈ వాగు పొంగి ప్రవహించడంతో సుమారు 25గ్రామాల ప్రజలకు రాకపోకలు బంద్ అయ్యాయి. పంచాయతీలోని అన్ని గ్రామాలకు ముఖద్వారమైన ఈ వాగుపై 2021 లోనే అప్పటి ప్రభుత్వం రూ. రెండు కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికీ ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు, బిడ్జి లేక విద్య, వైద్య సిబ్బంది ఈ సమయంలో విధులకు హాజరు కాలేని పరిస్థితి నెలకొంటుంది. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చంటిపిల్లలు మెరుగైన వైద్యం కొరకు, అలాగే ప్రజలు నిత్యావసర సరుకులకై బయటకు వెళ్లాలన్నా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, ఈ విషయంపై స్థానిక సర్పంచ్ దడాల రమేష్ సంబంధిత అధికారులను కలవగా మంజూరైన బ్రిడ్జి క్యాన్సిల్ అయిందని, మళ్లీ కొత్తగా కలెక్టర్ వారిని కలిసి ప్రపోజల్స్ పెట్టించుకోవాలని అధికారులు తెలిపారన్నారు. ఇందులో భాగంగా వాగుపై ఈనెల 14న అడ్డతీగల మండలం చాకిరేవుల గ్రామానికి పల్లెనిద్రకు వచ్చిన జిల్లా కలెక్టర్ ని యు. చీడిపాలెం సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో సంభందిత గ్రామాల ప్రజలు పల్లెనిద్ర గ్రామసభలో కలిసి బిడ్జి గురించి దరఖాస్తు ఇవ్వడం జరిగినది, అలాగే తర్వాత రోజైన 15న కలెక్టర్ ఈ గొట్టెలపాడు లోని బూడిదగడ్డ వాగుని కలెక్టర్ స్వయంగా సందర్శించారన్నారు. సంబంధిత అధికారులతో వంతెన నిర్మాణం చర్చిస్తామన్నారు అన్నారు చర్యల్లో భాగంగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతొ బ్రిడ్జి నిర్మాణం కొరకు అంచనా వేయించి, త్వరలోనే మళ్లీ బ్రిడ్జి మంజూరు చేయిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చినట్టు వారు గుర్తు చేశారు. వంతెనకై ఎదురుచూస్తున్నామని గిరిజనులు తెలిపారు.

## సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు కీలకం..

### - సహాయగిరిజన సంక్షేమాదికారి మోహన్ రావు

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త**



సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు కీలకమని మండల గిరిజన సంక్షేమ సహాయాధికారి మోహనరావు అన్నారు. గురువారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేస్తున్న తీగల నూకరత్నం సన్మాన కార్యక్రమం హెచ్. యం. వారాతి శైలజ అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయులు కె. వినయ సభ నిర్వహణను కొనసాగించారు. ఈసందర్భంగా మోహనరావు ఉపాధ్యాయులుగా ఎందరో గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి బోధన అందించి వారి ద్వారా సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు దోహదపడతారని అన్నారు. తన బోదనతో విద్యార్థి ఉన్నత స్థాయికి చేరి ఉపాధ్యాయులను పలుకరిస్తే ఆ ఆనందం వెలకట్టలేనిదని యం. ఇ. ఓ. 2 సూరయ్యరెడ్డి అన్నారు. హెచ్. యం. లు శైలజ, విక్టోరియారాణి, యు. టి. ఎఫ్ నేతలు కానెం శ్రీనివాస్, దాసరి పైడి మల్లి, మిరియాల రమేష్ బాబు, కోడూరి లోవరాజు, లక్ష్మీ ప్రసన్న, చోడి రాధ, బీరబోయిన వెంకటలక్ష్మి, గణేష్ కుమార్, సి. ఆర్పీలు విష్ణు వర్ధన్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు, శ్రీనివాస్, ఉష, సుజాత, ఏసుబాబు, 100 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరకు,అనంతగిరి ఘాట్ రోడ్లపై వాహనాల రాకపోకలు రద్దు

**పాడేరు,అక్టోబర్30, ప్రభాతవార్త**



తుఫాను ప్రభావం వలన, అరకు, అనంతగిరి ఘాట్ రోడ్ కొండ చరియలు పడడం, నీటి ప్రవాహం వలన ప్రయాణికుల భద్రత దృష్ట్యా అన్ని రకాల వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయనీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో వరద ఉద్రిక్తలు పూర్తిగా తగ్గేవరకు పర్యాటకులు ఎవ్వరు సందర్శనార్థం రాకూడదని అయన తెలియజేసారు.... జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రవాహ పరిస్థితులు కన్పిస్తున్నాయి. ప్రజలందరికీ విజ్ఞప్తి, అప్రమత్తంగా ఉండి, అత్యవసర పరిస్థితులు తప్ప బయట పడకుండా ఇంట్లోనే ఉండాలని ఎస్పీ సూచించారు.

## విద్యార్థినులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి: డా. పావని

**రాజవొమ్మంగి, అక్టోబరు 30, ప్రభాతవార్త**



విద్యార్థినులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని సూచించారు. గురువారం అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమపాఠశాలలో జలుబు, దగ్గు, గైనిక్ సమస్యలను అడిగి తెలుసుకొని వైద్యసేవలను అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఋతుక్రమణలో పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. లోదొడ్డి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, కాకర సత్యనారాయణ, వైద్య సిబ్బంది వెంకటరమణ, లక్ష్మీ, శ్యామ్యూల్, భవాని, కొండమ్మ, శేషారత్నం, కుమారి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ముచ్చర్లవలస డయేరియా బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, ముచ్చర్లవలస గ్రామంలో డయేరియా వలన కొందరు గ్రామస్తులు రామభద్రపురం ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో, పిహెచ్సిలో చికిత్స పొందుతున్న విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), వారందరినీ పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 16 మంది డయేరియా బారిన పడ్డారని, వారిలో కొందరు ఆరోగ్య పరిస్థితి కుదుట పడడంతో నిన్న, ఈరోజు డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. తుఫాను కారణంగా ఏడువొంపుల గెడ్డ పొంగడంతో, కొంతమేర నీరు కలుషితమైనందున కొందరు డయేరియా బారిన పడ్డారని, ప్రజలంతా నీటిని వేడిచేసుకుని తాగాలని సూచించారు. ఎమ్మెల్యే, వెంట మడక తిరుపతి, చింతల రామకృష్ణ, కరణం భాస్కరరావు, ముచ్చర్లవలస సర్పంచ్ శంకరరావు, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు ఉన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు: డిఎల్‌డిఓ హేమ సుందర్

చీపురుపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల వారీగా అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని డిఎల్‌డిఓ హేమ సుందర్ గురువారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోని రాంబద్రపురంలో డయేరియా వ్యాధి ప్రబలీన నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ మేరకు చీపురుపల్లి డివిజన్లో గల అందరూ ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలను జారీచేసి గ్రామాల వారీగా పారి శుద్ధ్య పనులను మెరుగుపరుస్తున్నమన్నారు. చీపురుపల్లి మండలంలోని మెట్టపల్లి కర్లాం గ్రామాలలో నిర్వహి స్తున్న పారిశుద్ధ్య పనులను, వైద్య శిబిరాలను, డిఎల్‌డిఓ హేమసుందర్ తన సిబ్బందితో పరిశీలించారు ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు సదవకాశం.. పాఠశాల హెచ్ఎం ఉమామహేశ్వరి

చీపురుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం టెన్త్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సదవకాశాన్ని కల్పించిందని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉమామహేశ్వరి గురువారం నాడు పత్రికలకు వివరించారు, గతంలో రెగ్యులర్ విధానంలో 10వ తరగతి చదివి కొన్ని సబ్జక్ట్‌లో ఫెయిల్ అయిన వారు రెగ్యులర్గా సప్లమెంటరీ కట్టడానికి అవకాశం లేనందున ఈ సంవత్సరం ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నామమాత్రపు ఫీజు 300 రూపాయలతో పోయిన సబ్జెక్టులు కట్టి పాస్ అవటానికి అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని గతంలో రెగ్యులర్ విధానంలో ఎస్ఎస్సి పోయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారని పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగలరని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కావలసిన సలహాలు సూచనలకు స్థానిక పాఠశాల సిబ్బందిని సంప్రదించాలని ఈ సందర్భంగా ఆమె వివరించారు.

## మొంథా" తుఫానుపై మండల స్థాయి అధికారుల అప్రమత్తంగా ఉండాలి : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట, అక్టోబర్ 30 ప్రభాతవార్త



తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ, ప్రజలపై ఎటు వంటి ప్రభావం పడకుండా చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు. పాచిపెంట తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంపై విడివిడిగా ఒక్కొక్క అధికారులతో వివరాలడిగి వాటి పరిష్కారం దిశగా పనిచేయాలని ఏ ఒక్కరికి నష్టం వాటిల్లకూడదని అన్నారు. గ్రామ స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశించారు.ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ ,మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్, తహసిల్దార్ రవి ఎంపీడీవో బివిజె పాత్రో స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఉమా మహేశ్వరరావు మండల తెలుగు యువత అధ్యక్షులు సిహెచ్ కనక నీటి సంఘం అధ్యక్ష ప్రతినిధి గంగరాజు కేశలి మోసూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.మజ్జరావు, సింహాచలం ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సీఐ..

శృంగవరపుకోట,అక్టోబర్30, ప్రభాతవార్త



మండలంలోని పక్క కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి గిరిజన పంచాయతీకి సంబంధించి 120మందికి ఎస్.కోట సీఐ వీఎన్.మూర్తి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప్రకృష్ణ,ఎంపీడీవో సతీష్ సహకారంతో గురువారం మూల బొడ్డవర పంచాయతీ దబ్బగుంటలో సీఐ మూర్తి గిరిజనులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గిరిజనులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు వచ్చేదెప్పుడు... రోడ్డు నిర్మించేదెప్పుడు... రోడ్డు పొడవునా గుంతలే..

### నరకాన్ని తలపిస్తుంది.. ప్రజలు ఆరోపణలు...

శృంగవరపుకోట,అక్టోబర్30, ప్రభాతవార్త



ఇది మండలంలోని బొడ్డవర నుంచి చిట్టంపాడు,దారపర్తి వెళ్లే రోడ్డు మార్గం.ఈరోడ్డు చెరువును తలపిస్తున్నట్టుంది.రోడ్డు పొడవునా గుంతలే గుంతలు దీంతో నరకాన్ని తలపిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకుంది. అయితే గతంలో ఈరోడ్డును తారు రోడ్డుగా ప్రారంభించారు. రానురాను గుంతల రోడ్డుగా మారిపోయింది. ఈరోడ్డుకు మరమ్మతులు గాని లేదా కొత్తగా మళ్లి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజా ప్రతినిధులు, అధికారులను కొన్నేళ్లుగా మొర పెట్టుకున్నా పట్టించు కోలేదని ఇటు గిరిజన అటు మైదాన ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారు. అయితే ఈరోడ్డుకు కొత్తగా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు జరిగినా అటవీ అనుమతులు రాలేదని అప్పటి వరకు నిర్మాణం జరగడం కష్టమని సంబంధిత అధికారుల నుంచి సమాచారం వినవస్తుంది.తక్షణమే తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గిరిజన మైదాన ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## సఖి సురక్ష ప్రోగ్రాంతో మహిళలకు ఆరోగ్యం

బొబ్బిలి అక్టోబర్ 30 ప్రభాతవార్త

సఖి సురక్ష ప్రోగ్రాంతో పట్టణంలో ఉన్న మహిళల ఆరోగ్యంపై కేంద్ర ఆరోగ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు. కమిషనర్ ఎల్.విజయలక్ష్మి పాల్గొన్నారు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకొని జీవితాంతం సుఖాన్ని అనుభవించాలని అన్నారు. ఈ కార్యక్రమం బొబ్బిలి కళాభారతి ఆడిటోరియంలో వారి ఆధ్వర్యంలో ఎన్ యు హెచ్ ఎం అండ్ ఈ వైద్య ప్రైవేట్ లిమిటెడ్ సురేంద్ర డాక్టర్ అలెక్ టు డాక్టర్ వినేత 12 మంది నర్స్ స్టాఫ్ విసిమిలి మండి ఆధ్వర్యం సహాయకులు వెయ్యి మంది ఎస్ఎస్సి సభ్యులకు స్క్రీనింగ్ చేసి బ్లడ్ శాంపిల్ తీసుకొని వీరికి తదుపరి ఆరోగ్య సేవలు బీమా సౌకర్యం ఇవ్వడానికి డ్వాక్రా ఆర్పీలు కల్పించడమైనది హెల్త్ క్యాంపు నిర్వహించడమైనది.

## తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు : మంత్రి సంధ్యారాణి

సాలూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



మొంథా తుఫాను ప్రభావంతో సురక్షిత ప్రదేశాలకు తరలించిన బాధితులకు సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన పునరావాస చర్యలలో భాగంగా నిత్యావసర సరుకులు మంత్రి సంధ్యారాణి అందజేశారు. గురువారం మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాల్లో కమిషనర్ రత్నకుమార్ ఈ కార్యక్రమం నిర్వహించగా మంత్రి సంధ్యారాణి,సబ్ కలెక్టర్ వైశాలి హాజరయ్యారు.మన్యం జిల్లాలో 179 తుఫాన్ బాధిత కుటుంబాలు కాగ అందులో నియోజకవర్గంలో 79 కుటుంబాలకు బియ్యం,ఆయిల్ నిత్యావసర సరుకులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. పట్టణ ఎమ్మార్వో నిలకంటారావు,ఎంపిడివో పార్వతి, నిమ్మాది చిట్టి,హర్షవర్ధన్, కూనిశెట్టి భీమారావు,కిలారి రవికుమార్ మున్సిపల్,రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం: పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ప్రసాద్

నెల్లిమర్ల, అక్టోబర్ 30, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ అన్నారు. వైసిపి నుంచి పలువురు కార్యకర్తలు బీజేపీ పార్టీలో కలిశారు. మైపాడ స్వగృహం వద్ద గురు వారం జరిగిన కార్యక్రమంలో పార్టీలో కలిసిన వారికి మైపాడ ప్రసాద్, మైపాడ మహేశ్వరీ దంపతులు పార్టీ కండువాలు వేసి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు బిజెపి పైనే ఆధారపడి ఉందన్నారు. బిజెపిలో కలిసిన వారిలో పెదతరిమి, గుషిణి, సతీవాడలకు చెందిన దేబార్కి జయరాజ్,గేదెల రమణ,.చందక శ్రీనివాస రావు, చందక స్వామి నాయుడు మజ్జి కంచె నాయుడు, మీసాల పైడి నాయుడు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైపాడ మహేశ్వరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందక గోవింద్ ఆల్తి నల్లి బాబు, చందక రమణ, సూరాల సూర్యనారాయణ, నడిపేన నారాయణమూర్తి, దోమ కామేశ్వరి, కె.మోహన్ రావు, దోమ నాగార్జున,బూసరి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాష్టమి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జడ్పీచైర్ పర్సన్ చిన్న శ్రీను

విజయనగరం, అక్టోబర్ 30 (ప్రభాతవార్త ప్రతినిధి )



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను ) విజయనగరంలోని తన నివాసంలో కార్తీక మాస గోపాష్టమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు చేశారు. హిందువులకు అత్యంత ప్రీతిపాత్రమైన గోపాష్టమి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం..పంట నష్టాన్ని పరిశీలించిన విప్

కురుపాం, అక్టోబర్30 ప్రభాతవార్త



తుపాను కారణంగా నష్ట పోయాని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం నియోజకవర్గంలో జియ్యమ్మవలస మండలం, డంగభద్ర గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ఆమె వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గ్రామనికి చేరుకొని మొంథా తుఫాన్ వలన నేలకు ఒరిగిన వరి పంట పొలాలను, పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. డంగభద్రలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, మండల కన్వీనర్ జోగి భుజంగరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపీడీవో, ఎంఆర్ఓ, వ్యవసాయ అధికారి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల బృందం పంట నష్టాల పరిశీలన

పాచిపెంట, అక్టోబర్30 ప్రభాతవార్త

మొంత తుఫానుకు జరిగిన నష్టాలను కృషి విజ్ఞాన కేంద్రం రక్తకుంట భాయ్ శాస్త్రవేత్తల బృందం పాచిపెంట మండలంలో మోసూరు, తాడూరు గ్రామాలలో పరిశీలించారు. ఈ బృందంలో సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అమృత వీణ పశుసంవర్ధక శాఖ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అను హోమ్ సైన్స్ శాస్త్రవేత్త వై ఉమాజ్యోతి ఉన్నారు. గింజ మొలకెత్తకుండా రంగు మారకుండా ఉండాలంటే ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ గ్రామ వ్యవసాయ సహాయకులు గోపాలకృష్ణ ప్రకృతి సిద్ధ సిఆర్పి సురేష్ పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బలిజిపేట అక్టోబర్ 30 ప్రభాతవార్త



బలిజిపేట మండలం నూకలవాడ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర పర్యటన చేయగా గ్రామంలో సుమారు 14 మత్స్యకార కుటుంబాలకి ఆహార నిత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. బియ్యము కందిపప్పు వంటనూనె బంగాళ దుంపలు ఉల్లిపాయలు వాగెరా సామాన్లు, కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.3వేలు కుటుంబానికి అందజేశారు. మండల తాసిల్దార్ రంగు ముద్రి బాలమురళీ కృష్ణ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మండల తెలుగుదేశం అధ్యక్షులు పెంకి వేణు నాయుడు అరకు పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు బురాడ రామ్మోహన్, తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు సమన్వ సమావేశం

కురుపాం, అక్టోబర్ 30 ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణా నాటు సారాను అరికట్టు నిమిత్తం కురుపాం పోలీస్ స్టేషన్లో పోలీస్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది కలిసి సమన్వాయం సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన సమావేశంలో భాగంగా ఈ మూడు డిపార్ట్మెంట్ అధికారులు వారి వద్ద ఉన్న సమాచారాన్ని మిగతా డిపార్ట్మెంట్ వారితో పంచుకున్నారు. అదేవిధంగా ఇటువంటి నేరాలను అరికట్టుటకు ఏయే చర్యలు తీసుకోవాలని ప్రణాళికలు రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట,చిన్నమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్లు హరి, తిరుపతి రావు, ఎల్విన్ పేట ఎస్సై ,కురుపాం ఎస్ ఐ నారాయణ రావు, నీలకంఠపురం ఎస్ ఐ నీలకంఠ రావు, చిన్నమేరంగి సర్కిల్ ఎస్సైలు,కురుపాం ఫారెస్ట్ రేంజ అధికారి గంగరాజు సిబ్బంది, ఎక్సైజ్ ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు సరుకులు పంపిణీ చేసిన డీఈవో..

శృంగవరపుకోట,అక్టోబర్30,ప్రభాతవార్త



మండలంలోని మూల బొడ్డవర,దారపర్తి గిరిజన పంచాయతీ లకు సంబంధించి పలు గ్రామాల గిరిజన కుటుంభాలకు డీఈవో మాణిక్యం నాయుడు గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.బొడ్డవర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇందుకూరి అశోక్ రాజు తన మిత్రులు బుద్దా హోమ్స్ అధినేత వాసురాజు, సతీష్‌బాబు, ఆలపాటి బాబి,బుజ్జి సహకారంతో సరుకులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయ నేతలు కె.మోహన్ రాజు, జి.సూరిబాబు, కె.క్రిష్ణ,బంగారు నాయుడు, అప్పారావు,క్రిష్ణ తదితరులు టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట నష్ట నివారణ చర్యలు పాటించాలి:వ్యవసాయ శాఖ అధికారిని సూర్యకుమారి

చీపురుపల్లి అక్టోబర్ 30, ప్రభాతవార్త



మెంతా తుఫాను కారణంగా నేలకొరిగిన వరి పంటలను రక్షించు కొనుటకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని పంట నష్టం నివారణ చర్యలు చేపట్టాలని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని సూర్యకుమారి రైతులకు సూచించారు. గురువారం చీపురుపల్లి మండలం లోని గొల్లలమృగం మెట్టపల్లి చిన్ననాటిపల్లి ప్రాంతాలలో విజయనగరం గాజుల రేగ నుండి వచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందంతో ఆమె పర్యటించారు. శాస్త్రవేత్తలు ఎండి శ్రీనివాస్ కెల్ల లక్ష్మణ, స్వాతి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా పంట నష్టంపై సర్వే

గరివిడి అక్టోబర్,30 ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో ఏ మేరకు పంట నష్టం జరిగిందో వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు చురుకుగా సర్వే చేపట్టారు. మండలంలో 150 ఎకరాలు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు.అయితే క్షేత్ర స్థాయిలో పంటను వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు ఆధ్వర్యంలో 38 రెవెన్యూ గ్రామాల్లో, 16 రైతు సేవా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ,రెవెన్యూ, సిబ్బంది పంట నష్టం పై సర్వే చేపట్టారు. అక్కడికక్కడే యాప్‌లో పంట నష్ట నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు.అక్టోబర్ 31 లోగా పంట నష్టం వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

మెరకముడిదాం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలో గర్భాం పంచాయితీకి చెందిన రెండు తుఫాన్ బాధిత కుటుంబాలకు గురువారం బైరిపురం పునరావాస కేంద్రం లో నిత్యావసర సరుకులు పౌర సరఫరా ద్వారా అందించినట్లు మండల రెవెన్యూ తాహసిల్దార్ ఆకుల సులోచన రాణి తెలిపారు. ఈ రెండు కుటుంబాల ఇల్లు తుఫాను కారణంగా నేలమట్టమవడంతో వీరిని బైరిపురంలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రానికి తరలించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డి శ్రీధర్, కెంగువ ధనంజయ, కెంగువ నరసింహమూర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, తాడ్డి అప్పలనాయుడు, వీఆర్ఏ గర్భాపు అసరయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు రెండు ఆవులు బలి

మెరకముడిదాం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలో కొత్త కర్ర గ్రామానికి చెందిన సబ్బి పైడితల్లికి చెందిన రెండు ఆవులు గర్భాం రెవిన్యూ పరిధిలో ఉన్న భూమిలో మేతకు వెళ్లి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై చనిపోవడం జరిగింది అని మండల రెవెన్యూ తహసిల్దార్ ఆకుల సులోచన రాణి తెలిపారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తమై విద్యుత్తు సరఫరా నిలుపుదల చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. తాహ సిల్దార్‌తో పాటుగా, పశువైద్యాధికారి, విద్యుత్ సిబ్బంది, స్థానిక నాయకులు బూర్లె నరేష్ కుమార్,తాడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు


భోగాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు అన్నారు. మండలం లోని నందిగం పంచాయతీ పరిధిలో ముంపునకు గురైన పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. కౌలు రైతు పోతిన తాతారావు కి చెందిన వరి పంటతో పాటు మరికొందరు పొలాలు కూడా మొంథా తుఫాన్ కారణంగా నీటిలో మునిగిపోయాయి.ఈ విషయాన్ని తెలుసుకున్న ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పొలం వద్దకు వెళ్లి వారి పంటను పరిశీలించి రైతుకు న్యాయం చేయవలసినదిగా అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ , పార్లమెంట్ రెడ్డి సాధికార సంస్థ కన్వీనర్ నీలాపు అప్పల రామిరెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోట రావు ,ఏ ఎం సి డైరెక్టర్ గరి వెంకటరమణ , సర్పంచ్ గరి మురళీ,టీడీపీ నాయకులు ఉత్తాడ అప్పలసూరి, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా కూటమి సమావేశం నిర్వహించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, అక్టోబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి



మంత్రి కొండపల్లిశ్రీనివాస్ గురువారం తన కార్యాలయంలో కూటమి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపా యాల కల్పనపై సమగ్రమైన చర్చ జరిగిందని సమాచారం. జిల్లా అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు అంశాలపై చర్చించారని తెలిసింది. జిల్లాలో పార్టీ కార్యకలాపాలతో పాటు, మొంథా తుఫాన్ ప్రభావిత పరిస్థితులు, పునరుద్ధరణ చర్యలు తదితర అంశాలపై చర్చించారని చెబుతున్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## పలు గ్రామాల్లో నేలమట్టమైన వరి పంటలు... ఆందోళనలో అన్నదాతలు

### ఉద్దవోలులో నీటి ముంపులో కోసిన వరిపంట -సూచనలు సలహాలు అందజేయని వ్యవసాయ శాఖ - వరిపంట నేల మట్టమయిన తెలియజేసిన రైతు జగదీశ్వరరావు

గరుగుబిల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా కురు స్తున్న వర్షాలు మరియు ఈదురు గాలులు కారణంగా ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వరి పంటలు చేతికందే వరకు నమ్మకం లేక పోవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను కారణంగా వీస్తున్న గాలులు, కురు స్తున్న వర్షాలకు ఒకవైపు, మరి కొద్ది రోజుల్లో చేతి కందుతాయన్న వరి పంటలు నేల మట్టమవ్వడం... ఇంకో వైపు పలు గ్రామాల్లో కోసిన వరి పంటలు తడిసి ముద్దవ్వడంతో అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. మరుపెంట, సాంబన్నవలన తదితర గ్రామాల్లో పలువురు రైతుల కు చెందిన వరి పంటలు నేల మట్ట మయ్యాయి. వరి పంట నేలమట్టం అవడంతో ఏమి చేయాలో తెలియ దం లేదని గరుగుబిల్లి గ్రామానికి చెందిన రైతు జాగాన జగదీశ్వరరావు తదితర రైతులు బుధవారం విలేకరులకు తెలిపారు.

## బిల్లలవలసలో పారిశుధ్యం షురూ

మెరకముడిదాం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

మండలంలో బిల్ల వలస గ్రామంలో సర్పంచ్ తిరుమలరాజు పాపయ్యమ్మ ఆధ్వర్యంలో కాలువ పూడికతీతలతో పాటు, కాలువల్లో బ్లీచింగ్ జల్లారు. తుఫాన్ అనంతరము గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఈ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వర్మ రాజు, కార్యదర్శి భాష, పారిశుద్ధ్య కార్మికుడు బంగారి పాల్గొన్నారు.

## "సుగుణాకర్" సేవలు మరువలేనివి..

గజపతినగరం, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)



డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ ఎంపీడీవోగా పదోన్నతిపై వెళ్తున్న చల్లా సుగుణాకర్ రావు సేవలు మరువలేని వని స్థానిక ఎంపీడీవో బి. కళ్యాణి అన్నారు. పదోన్నతి పై వెళ్తున్న సుగుణాకర్రావు ను గురువారం కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డిప్యూటీ ఎండిఓగా గజపతినగరం మండలంలో అంకితభావంతో పనిచేసి, ప్రజలు మన్ననలు పొందరన్నారు. ఏవో పుష్పలత, ఈవో జనార్దన్ రావు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు ,ఏపీఓ కృష్ణవేణి, మంత్రి రమణ, మండల కార్యదర్శులు, ఉపాధి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## "చందర్రావు" మాస్టారుకి గురుదేవోభవ" అవార్డు..

గజపతినగరం , అక్టోబర్ 30(ప్రభాతవార్త)



మండలంలోని మర్రివలస పాఠశాల ఉపాధ్యాయుడు కె.చంద్రరావు మాస్టర్ "గురుదేవోభవ" అవార్డు దక్కించుకున్నారు. తెలంగాణ ప్రగతి ఫౌండేషన్ వారు తెలుగు రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇస్తున్న గురుదేవోభవ పురస్కారానికి, ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాలోని గజపతినగరం మండలం మర్రివలస ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కనకల చంద్రరావును ఎంపిక చేసినట్లు చంద రావు మాస్టారు గురువారం తెలిపారు. ఈ పురష్కారాన్ని నవంబర్ 9న హైదరాబాదులో జరగనున్న సంస్థ ప్రత్యేక కార్యక్రమంలో అందించనున్నట్లు పేర్కొన్నారు. చంద్రరావు మాస్టర్ విద్య, ఆధ్యాత్మిక రంగాలలో చేస్తున్న సేవలకు ఈ అవార్డు దక్కినట్లు తెలిపారు. పలువురు చందర్రావు మాస్టారు అభినందించారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

దత్తిరాజేరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



మొందా తుఫాన్ ప్రభావంతో కూటమిప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా మంత్రి ఆదేశాలతో అన్ని శాఖ అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండి ఎవరికి ఎటువంటి నష్టం అధికారులు పనిచేశారని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ తెలిపారు దత్తి కే కృష్ణాపురం పునరావాస కేంద్రంలోఉన్న బాదిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉండి నిత్యవసర సరుకులు అందజేశారు. తాసిల్దార్ హరి కిరణ్ సిఎస్డి టి సత్య నారాయణ క్లస్టర్ ఇంచార్జీలు బోడసింగి సత్యం నాయుడు మితరెడ్డి ఈశ్వరరావు సర్పంచ్‌లు దుర్గమ్మ వరహాలమ్మ రామకృష్ణ చంటి పాల్గొన్నారు.

## నష్టపోయిన వరిపంటను పరిశీలించిన : సంయుక్త కలెక్టర్

సాలూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త



సాలూరు మండలం పెదపదం గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన వరిపంటను జిల్లా సంయుక్త కలెక్టర్ యశ్వంత్ కుమా ర్ రెడ్డి పరిశీలించారు. గురువారం అక్కడకు చెరుకొని ఎన్నిఎకరాల పంట నష్టం జరిగిందో ఆరాతీసి ఆన్లైన్‌లో అప్లోడ్ చేయమని అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపోయిన పంటలకు పరిహారం అందే విధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. కెవికె రస్తకుంటాబాయ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు అమృత వీణ,అను,ఉమ, ఏఓ శిరీషా పెదపదం పెద్ద బోరబొంద గ్రామాల పొలాలు పరిశీలించారు.

## జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు దోమతెరల పంపిణీ : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



స్థానిక బెలగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి గురువారం దోమతెరలను పంపిణీ చేశారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా దోమతెరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో దోమ తెరలను అందించడానికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ప్రస్తుతానికి 1700 దోమ తెరలను జిల్లాకు రప్పించడం జరిగిందని అన్నారు. త్వరలో మరిన్ని దోమతెరలు జిల్లాకు రానున్నాయని, వీటిని జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా. పి.శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయ శాంతి, జిల్లా మలేరియా అధికారి వై.మణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్థాపర్లు ఏర్పాటు చేసిన పోలీసులు

లక్కవరపుకోట, అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని సంత పేట జంక్షన్‌లో నిరంతరం రద్దీ కారణంగా విశాఖ అరకు వైపు నిత్యం ప్రయాణించే వాహనాలు కారణంగా జరుగుతున్న ప్రమాదాల ను నివారించేందుకు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ చొరవ తీసుకుని స్టాపర్‌లు గురువారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతు నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ఏదో ఒక ప్రమాదం సంభవిస్తుందని ఈ ప్రమాదాలను తగ్గించేందుకు తనవంతు కృషి చేస్తున్నానని దీని కొరకు స్టాపర్లు ఏర్పాటుతోపాటు ప్రమాదాల నివారణ కోసం నిరంతరం రోడ్డుపై సిబ్బందిని ఉంచి అతివేగాని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## అమరవీరులకు కొవ్వొత్తులతో ఘన నివాళి

పార్వతీపురం, అక్టోబర్30, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మనవహారంగా ఏర్పడి, అమర వీరుల చిత్రపటాలు కలిగిన బ్యానర్ వద్ద, జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు కొవ్వొత్తులను వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లా డుతూ దీపం తనని తానూ కాల్చుకుంటూ ఆరిపోతూ వెలుగునిస్తుంది. పోలీస్ అమరవీరుల త్యాగాలు కూడా ప్రాణం పోతున్నా సమాజంలో వెలుగును నింపి అమరులయ్యారని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## తుఫాను వర్షాలకు కొట్టుకు పోయిన మారిక రోడ్డు

వేపాడ, అక్టోబరు 30, ప్రభాతవార్త:



వేపాడ మండలంలోని మారిక రోడ్డు తుఫాను వర్షాలకు కొట్టుకు పోయింది. దీంతో ఈ ప్రాంతీయులు అందరూ తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. ఈ రహదారి నిర్మాణంలో ఇంజ నీరింగ్ అధికా రుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ అవినీతి స్పష్టంగా కనిపిస్తోందని దీనిపై చర్యలు తీసుకోవాలని కరకవలస పంచా యతీ ప్రజల కోరుతు న్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా మారిక గ్రామానికి స్వతంత్ర ఫలాలు అందించండి అన్న డిమాండ్‌తో ఎంపీడీవో కార్యాలయాలు ముట్టడి, వంటావార్పు వంటి సిపిఎం నేతలు పోరాటంతో మూడు విడతలుగా రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం ఈ రోడ్డు కొట్టుకు పోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని తద్వారా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.



## ఫ్లెక్సీల ధ్వంసంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**వీరఘట్టం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మండల కేంద్రం వీరఘట్టంలో ఇటీవల ఫ్లెక్సీలను కొందరు వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారంటూ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో కూటమి నేతలు ఫిర్యాదు చేశారు. అందరి అభిమాన నాయకులు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు పలు రకాలుగా అభినందనలు తెలుపుతూ ఆయన అభిమానులు పలు ఫ్లెక్సీలను కట్టి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అయితే కొందరు వ్యక్తులు వీటిని కావాలనే ధ్వంసం చేస్తున్నారంటూ కూటమి నేతలు మండిపడుతున్నారు. గత నెల రోజులుగా ఫ్లెక్సీలను ఎవరెవరు ధ్వంసం చేస్తున్నారో సీసీ ఫుటేజ్‌లు ఆధారంగా కూటమినేతలు ఎస్సై జి.కళాధర్‌కు వివరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం అయితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఎస్సైకు ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి. లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమా మహేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌరు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు వెలగాడ శ్రీనివాసరావు, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు పారిశెర్ల వెంకటరమణ, జనసేన జానీ, యువ నాయకులు జంపు శేఖర్, జనసేన నేతలు సరిపల్లి అచ్యుతరావు, కర్నేని సాయి తదితరులు ఉన్నారు.

**రెచ్చిపోతే తాటతీస్తా! : ఎస్సై హెచ్చరిక**

ఫ్లెక్సీల ధ్వంసం చేసిన వారిని ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, రెచ్చిపోతే వారి తాటతీస్తానని ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. ఇప్పటికే దీనిపై దర్యాప్తును వేగవంతం చేశామని సీసీ కెమెరాల ఆధారంతోనే కాకుండా ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంటుందన్న అనుమానాలు ఉన్న వారిపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెబుతూ, భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గంజాయి, నాటుసారా వలన యువత చెడు మార్గంలో పయనిస్తుందని దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తున్నామని ఇందుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని కూటమి నాయకులకు ఎస్సై భరోసా ఇచ్చారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవం



**కంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో వేంచేసి ఉన్న మహాలక్ష్మి అమ్మవారి 14వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం ఉదయం ఏడు గంటలకు పూజా కార్యక్రమం హోమ కార్యక్రమం భక్తుల సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా భిన్నల కొత్తూరు గ్రామ వారిచే రాధాకృష్ణ గోష్టి, వందలాది మంది మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన



**ఆమదాలవలస, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)**
అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పొందూరు మండలంలో 35 పనులు గాను రూ.466 లక్షలు, ఆమదాలవలస మండలంలో 36 పనులుకు గాను రూ.626 లక్షలు ఆయా మండలాలలో కాలువలు, సీసీ రహదారులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ రెండు మండలాల్లో సుమారు రూ.11 కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు. నియోజవర్గంలో ఏ గ్రామానికి అయినా వెళ్లడానికి అన్ని గ్రామాలకు కలుపుతూ పక్క సీసీ రహదారులు నిర్మించడం జరుగుతుందని వివరించారు.

## అధ్వాన్నంగా పాలకొండ-సీతంపేట ప్రధాన రహదారి



**సీతంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
రహదారులపై నీరు పారుతుండడంతో సీతంపేట-పాలకొండ ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. నీరు మళ్లించడానికి మధ్యలో కల్వర్టులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్ అండ్ బి శాఖ నిర్వహణ లేకపోవడంతో రహదారులపై నీరు పారుతుండడంతో రోడ్లు గుంతల మయంగా మారాయి. దీనివలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రహదారుల నిర్వహణపై ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక దృష్టి సారించేవారు. ఎప్పటికప్పుడు గుంతలను పూడ్చేవారు. ఇటీవల ఆర్ అండ్ బి శాఖ ఉన్నట్లా లేనట్లా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి రహదారిపై నీరు పారకుండా మళ్ళించాలని పలువురు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



**కవిటి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)**
మొంథా తుఫాన్ బాధితులకు అండగా ఉంటామని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. మండలం రామయ్య పుట్టుగ తన క్యాంప్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా రైతులు, మత్స్యకారులు, సాధారణ ప్రజలు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం మరియు నష్టపరిహారం అందేలా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అధికారులకు తెలియజేశారు. తుఫాన్ ప్రభావిత గ్రామాలను పూర్తిగా పరిశీలించి, నష్టపరిహార వివరాలను సేకరించి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. తహశీల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, ఆర్ఐలు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌కు ఆదాయ వనరులు సమకూర్చుకోవాలి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మండల పరిషత్‌కు ఆదాయ వనరులు సమకూర్చే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి కోరారు. గురువారం మండల పరిషత్ సంబంధించి ఎదురుగా ఉన్న పాత సిబ్బంది గృహాలను ఆయన పరిశీలించారు. దీనికి సంబంధించిన మ్యాప్‌ను తక్షణం అందజేయాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజుకు ఆదేశించారు. అలాగే ప్రస్తుతం ఈ స్థలంలో ఉన్న కార్యాలయాలు ఏమిటని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌కు అడుగగా ఎంఈఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, వెలుగు, గృహనిర్మాణశాఖ కార్యాలయాలు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. పాత బడిన గృహాలలో ఎవ్వరు నివసించడం లేదని ఆయన తెలిపారు. ఈ ఖాళీ స్థలంలో కన్వెన్షన్‌హాల్, వాణిజ్య సముదాయాలు, అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం జరిగితే ఆదాయ వనరులు సమకూర్చుకోవటం జరుగుతుందని ఆ వివరాలన్నీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళతామని ఆయన తెలిపారు. అనంతరం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించి వసతులు గురించి వార్డెన్ సీతారాంను అడిగి తెలుసుకున్నారు. బాలురకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రభుత్వ నిబంధనల మేరకు పౌష్టికాహారం అందించాలని ఆయన అన్నారు. ఖాళీ ప్రదేశంలో కూరగాయ పెంపకం చేపట్టాలన్నారు. అయితే ఇప్పటికే కొంత స్థలంలో కూరగాయల పెంపకం జరుగుతుందని మరికొంత స్థలంలో విద్యార్థులు వాలీబాల్ తదితర క్రీడలను ఆడుకొనేందుకు స్థలం కేటాయించామని ఆయన తెలిపారు.

## మౌళిక వసతులు లేని సరుబుజ్జిలి ఆర్టీసీ బస్ స్టేషన్



**సరుబుజ్జిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలిలో పరిశుభ్రతకు నోచుకోని, సరుబుజ్జిలి ఆర్టీసీ బస్ స్టేషన్ అఘోరిలో ఉందని పలు పురు ప్రయాణికులు చెబుతున్నారు. వర్షం వచ్చే టప్పుడు బస్ స్టేషన్‌లో కూర్చోవాలంటే కుర్చీలు లేవు. సిమెంటు దిమ్మలపై కూర్చోవాలంటే చెత్తతో అపరిశుభ్రంగా ఉంటుంది. ఇక్కడ కూర్చోలేక ఆటోలు, ప్రైవేటు వాహనాలు వస్తే దానిని పట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. కనీసం మౌలిక వసతులు లేవు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్డుకు పోవాలన్న నిరుపయోగంగా పడి ఉన్న మరుగుదొడ్డి. సాయంత్రం 6 గంటల తరువాత విద్యుత్ దీపాలు కూడా ఉండవు. చీకట్లో ఉండాలంటే భయమేస్తుంది. తాగుబోతులకు, దొంగలకు అనుగుణంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఆమదాలవలస, పాలకొండ, హీరమండలం, శ్రీముఖలింగం కు మధ్య స్థానంలో ఉన్న ఈ ఆర్టీసీ బస్టాండ్ ఎలాంటి అభివృద్ధి పనులు లేక అంధకారంలో ఉంటుంది. బస్ స్టేషన్ కు ఆనుకుని ఉన్న షాపుల నుండి అద్దెలు వసూలు చేసిన అధికారులు బస్ కాంప్లెక్స్ పై దృష్టి సారించడం లేదు. బస్ స్టేషన్ అభివృద్ధి కొరకు అనేక వ్యయాన్ని ఖర్చు పెడుతున్నామంటున్నారే గాని కనీసం విద్యుత్ దీపం కూడా ఉండదు. ప్రతిరోజు హెచ్చుగా ప్రయాణికులు ఈ బస్ స్టేషన్ నుండి హిరమండలం, పాలకొండ, ఆమదాలవలస, శ్రీముఖలింగం వెళ్లాలంటే ఈ సరుబుజ్జిలి బస్ స్టేషన్ నుండి బస్సు పట్టుకోవాలి. ఈ మూడు ముఖ్య పట్టణాల నుండి ఈ మార్గంలో అధికంగా శివాలయం కొరకై శ్రీముఖలింగం వెళ్లుటకు భక్తులు సరుబుజ్జిలి నుండే పోవాలి. విద్యార్థులు, ప్రయాణికులు అధిక జనాభాతో ఈ బస్ స్టేషన్ రద్దీగా ఉంటుంది. బస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరడంతో స్లాబ్ నుంచి పెచ్చులూడి తలలపై పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఈ స్టేషన్లో ఉండాలంటే విద్యుత్ దీపాలు లేక భయమేస్తుంది. ఇప్పటికైనా అధికారులు దానిపై దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లి వల చుట్టుకొని మృత్యు ఒడిలోకి...



**సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
సంతబొమ్మాళి మండలం కస్పానౌపడా పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన బత్సల భీమారావు (57) గురువారం ఉదయం చేపల వేటకు వెళ్లి మృతి చెందారు. భీమారావు చేపల వేట చేస్తూ జీవనం సాగించేవారు. బుధవారం రాత్రి సీతానగరం సమీపంలోని పల్లం ఖానా వద్ద చేపల కోసం వలలు వేసి ఇంటికి తిరిగి వచ్చారు. గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో వలలో పడ్డ చేపల కోసం వెళ్లి తన కాళ్లకు వల చుట్టుకోవడం వలన వరద ప్రవాహం కారణంగా తనను తాను రక్షించుకోలేక మృత్యువాత పడ్డారు. ఉదయం వెళ్లిన భీమారావు ఇంటికి ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో తన కుమారులు చేపలు పట్టే స్థలం దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న నౌపడా పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఈయన భార్య గతంలోనే చనిపోగా ఈయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. స్నేహశీలి స్వభావం కలిగిన భీమారావు మృతి చెందడం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై అవగాహన



**మెళియాపుట్టి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మెళియాపుట్టి మండలం ఏకలవ్య స్కూల్లో భూసార పరీక్ష కేంద్రం ఆమదాలవలస వ్యవసాయ సంచాలకులు కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ సాయిల్ శాంపిల్స్ హెల్త్ ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా విద్యార్థులకు భూసార పరీక్షలు, మట్టి నమూనాల సేకరణ, అలాగే రైతులకు అవగాహన, భూసార పరీక్ష తుది జాబితాలో అలాగే భూసార పరీక్షా కేంద్రంలో పరీక్ష చేయు విధానం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో అవగాహన, నైపుణ్యత కల్పించి వారి ద్వారా వాళ్ల తల్లిదండ్రులకు అలాగే రైతులకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని భూసార వ్యవసాయ సహాయసంచాలకులు కృష్ణారావు తెలిపారు. అలాగే నేరుగా స్కూల్లోనే మట్టి నమూనాలతో పరీక్ష జరిపే కిట్టు ద్వారా మట్టి నమూనాలు పరీక్ష చేయు విధానం గురించి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలో ఏకలవ్య మోడల్ స్కూల్ మెళియాపుట్టి, జవహర్ నవోదయ సరుబుజ్జిలి, కేంద్రీయ విద్యాలయం శ్రీకాకుళం ఈ మూడు స్కూల్స్ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు రవికుమార్, పద్మనాభం, సుజాత, లతాశ్రీ, ఏకలవ్య స్కూల్ అధ్యాపక సిబ్బంది, వ్యవసాయ విస్తరణాధికారి ప్రభావతి, కృషి విజ్ఞాన కేంద్రం టెక్నీషియన్ కిషోర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్త దాతలే ప్రాణదాతలు

### పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించాలి -జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
జిల్లాలో కొనసాగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా, శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని లాంఛనప్రాయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రక్తదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి రక్త దానం చేసి సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ మెగా ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవి, ఒత్తిడితో కూడుకున్నవి కావున ప్రతి సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అత్యవసరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొని రక్తదానం చేశారు. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య బృందం ద్వారా రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. రెడ్ క్రాస్ మరియు జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది. రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించి, రెడ్ క్రాస్ వారి ప్రశంస, పతకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో భాగంగా జిల్లా పోలీస్ మెడికల్ యూనిట్, రెడ్ క్రాస్ సమితి, మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందాలకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కెవి రమణ, పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, శేషాద్రి, రెడ్ క్రాస్ చైర్మెన్ జగన్మోహన్, పోలీసు యూనిట్ డాక్టర్ పోలీసు యూనిట్ డాక్టర్ సి.హెచ్.విజయ కుమార్, పలువురు వైద్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళ పోలీసులు, హోంగార్డులు, పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నేల మట్టమైన వరి చేను

### గగ్గోలు పెడుతున్న రైతులు



**బూర్జ, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ కారణంగా మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరి పంట పూర్తిగా నేలమట్టం అయ్యింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆరుగాలం ఇంటిల్లిపాది శ్రమించి పండించిన వరి పంట చేతికందకుండా తీవ్ర నష్టం వాటిల్లడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. ఏడాది ప్రారంభం నుంచి సాగునీరు, విత్తనాలు, ఎరువుల కోసం పడిగాపులు కాసి అష్ట కష్టాలు పడి రాత్రి పగలు కుటుంబమంతా పొలంలోనే గడిపినప్పటికీ ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట నష్టాన్ని అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అడ్వెంచర్ పార్కులో 1న హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

**సీతంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్‌లో నవంబర్ 1న సరికొత్త టూరిజం ఈవెంట్ కార్యక్రమంలో భాగంగా ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవర్ స్వప్నల్ జగన్నాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టూరిజం సీజన్ స్పోర్ట్స్‌లో భాగంగా బెలూన్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జన జాతీయ గౌరవ దివస కార్యక్రమానికి మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి. ఇన్‌చార్జ్ మంత్రి కింజిరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హాజరు కానున్నట్లు తెలిపారు. టీటీడీ దేవాలయం నుంచి మెట్టుగూడ జలపాతం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## భీంసముద్రం గెడ్డలో రత్తకన్న రైతుల శ్రమదానం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భీంసముద్రం గెడ్డకు పెద్దఎత్తున వరదనీరు వచ్చి చేరింది. రత్తకన్న, తేలుకుంచి రోడ్డులో గుర్రపుడెక్క అడ్డుపడడంతో వరదనీరు పంట పొలాల్లోకి ముంపునకు గురి చేసింది. సుమారు 500 ఎకరాలు ముంపునకు గురి కావడంతో రత్తకన్న రైతులు శ్రమదానంతో గుర్రపుడెక్క తొలగించారు. జేసీబీ సహాయంతో గుర్రపుడెక్కను తీసి నీరును మళ్లించడంతో ముంపు తప్పింది. ఇదిలా ఉండగా బూర్జపాడులో రెండు వంతెనలు నిర్మాణదశలో ఉండడంతో కాజ్‌వే దగ్గర రోడ్డు మరమ్మతులకు గురైంది. అక్కడే ఉన్న ప్రొక్లయినర్ సహాయంతో రహదారి శుభ్రం చేస్తుండగా రోడ్డు కుంగిపోవడంతో ఒక్కసారిగా ప్రొక్లయినర్ కింద పడింది. దీంతో అందులో ఉన్న డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు రక్షించారు.


## జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో రవీంద్రభారతి విద్యార్థిని ప్రథమస్థానం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
ఎస్‌జిఎఫ్ఐ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో రవీంద్రభారతి పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచింది. 48 కిలోల విభాగంలో పిట్ట వర్షిణి విజేతగా నిలిచింది. ఏలూరులో నవంబర్ 1 నుంచి 3 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు, కోచ్ దుర్గాప్రసాద్, భువనేశ్వరి, నందిని, తదితరులు అభినందించారు.

## జాన్పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జాన్పూర్ జాతీయ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాధంలో కోటబొమ్మాళి గ్రామానికి చెందిన బోయిన ముత్యాలరావు, అతని భార్య ఉషారాణి, జామి కిషోర్లు గాయపడ్డారు. వీరు కొత్తపేట, బ్రాహ్మణతర్ల, పలాస, పార్వతిపురం గ్రామాల్లో ఉన్న తన బంధువులతో కలిసి 70 మంది అందులో మండలం కొత్తపేట, కొటబొమ్మాళికి చెందిన 40 మంది ఈయాత్రకు ట్రైన్లో వెళ్ళారు. కాశీలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి అక్కడ నుంచి గురువారం ఉదయం మూడు బస్సుల్లో అయోధ్యకు యాత్రలకు బస్సుల్లో వెళ్ళారు. ఇందులో 16 మందిలో వెలుతున్న ఒక బస్సుకు లారీ ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 15 మందికి స్వల్ప గాయాలు కాగా బ్రాహ్మణతర్లకు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని వీరితో యాత్రకు వెళ్ళిన కోటబొమ్మాళికి చెందిన లాడి వెంకటేశ్వరరావు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## చట్టాలపై ప్రజలు అవగాహనతో మెలగాలి



**వీరఘట్టం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
ప్రజలకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై జి.కళాధర్ అన్నారు. గురువారం మండలంలోని చిట్టపులివలస గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడు చట్టాలను గౌరవించాలని, చట్టాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. అలాగే ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని దీనిపై ప్రజలు అవగాహనతో మెలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తుల నుండి ఓటీపీలు చెప్పమని వచ్చిన లేదా ఏదో మభ్యపెట్టి మీ వివరాలను రాబెట్టడానికి ప్రయత్నించిన తక్షణమే గ్రహించి తిరస్కరించాలని ఆయన అన్నారు. ఎవరికైనా అనుమానం వస్తే తక్షణమే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను నష్టాలపై డెప్యూటీ ఎంపీడీవో సమీక్ష



**కవిటి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)**
మండలంలోని లండారిపుట్టుగ, సహలాలపుట్టుగ గ్రామ సచివాలయాలను డెప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా గ్రామాల్లో జరిగిన నష్టాలను సమీక్షించి, సచివాలయ కార్యకలాపాలను పరిశీలించారు. ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థంగా అందించాలంటూ సూచనలు ఇచ్చారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## సామూహిక కార్తీక దీపోత్సవం 5వ తేదీకి మార్పు

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో నవంబర్ 1న నిర్వహించనున్న సామూహిక కార్తీక దీపోత్సవం మొంథా తుఫాన్ కారణంగా వాయిదా పడినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఈ నెల 5న కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సామూహిక కార్తీక దీపోత్సవం ఉంటుందని చెప్పారు. భక్తులు పది రూపాయలు చెల్లించి కార్తీక దీపంను పొందాలని కోరారు.

## మా భూమి మాకు ఇప్పించండి



**బూర్జ, అక్టోబర్ 30 ప్రభాతవార్త**
మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని కొల్లివలస గ్రామానికి చెందిన జిరాయితీ దారులు తహసిల్దార్ వై.వి.పద్మావతికి గురువారం వినతిపత్రాన్ని అందించారు. బూర్జ మండలం తోటవాడ రెవెన్యూ పరిధిలో గల 380 సర్వే నెంబరు జిరాయితీ భూమిని తోటవాడ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు ఆక్రమించేందుకు సన్నాహాలు చేయటం సరి కాదన్నారు. పూర్వం నుంచి వస్తున్నటువంటి మా భూమి ఆక్రమించుకున్నట్లయితే సహించేది లేదని, వారికి రెవిన్యూ యంత్రాంగం సహకరిస్తున్నారని సమాచారం అందిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలని తహశీల్దార్‌ను కోరారు.

## ముస్లిం కాలనీల్లో సౌకర్యాలు కల్పనకు కృషి : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గీత



**ఆమదలవలస, అక్టోబర్ 30 (ప్రభాతవార్త)**
ముస్లిం కాలనీల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించుటకు ఎమ్మెల్యే రవికుమార్ కృషి చేస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. గురువారం ముస్లిం కాలనీలో పర్యటించి అనంతరం కాలనీలో ఉన్న గౌస్ బాబా జెండాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత మాట్లాడుతూ ముస్లిం కాలనీలో సీసీ రహదారులు, మురికి కాలువలతో పాటు త్రాగునీరు సౌకర్యం ఎమ్మెల్యే రవికుమార్ కల్పించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ముస్లిం కాలనీలో నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారని తమ్మినేని గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, బోర గోవిందరావు, బోయిన సునీత, నాగళ్ళ మురళి, ఎస్ ఎస్ మాలిక్, ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యుని ఔదార్యం ..విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**వీరఘట్టం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
సేవ చేయాలనే దృక్పథం ఉండాలే కాని అది ఏ రూపంలో అయినా చేయొచ్చు. గిరిజన విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు వీరఘట్టంకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భోగి సంపత్ కుమార్. గురువారం మండలంలోని చినగోర మోడల్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడి నీరు తాగాలనే ఉద్దేశంతో వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 52 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. గిరిజన విద్యార్థుల పట్ల డాక్టర్ సంపత్ కుమార్‌కు ఉన్న ఔదార్యాన్ని మెచ్చుకుంటూ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పీవో వేధింపులకు అంగన్వాడీ కార్యకర్తకు అస్వస్థత



**కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
మండలం కొత్తపేట అంగన్వాడీ2 కేంద్రం కార్యకర్త దాట్ల నీలవేణి స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వేధింపులు భరించలేక గురువారం తీవ్ర అస్వస్థత గురై పడిపోవడంతో స్థానికులు స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. నీలవేణి తెలిపిన వివరాలు ప్రకారం సంబంధిత పీవో ఎలాంటి తప్పు చేయకుండా నన్ను మే నెలలో తొలగించిందని, దీంతో నేను హైకోర్టుకు ఆశ్రయించటంతో నన్ను మరల విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు రావడంతో మళ్లీ నేను అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళి విధులు నిర్వహిస్తున్నాను. అయితే నాపైనే హైకోర్టులో కేసు వేస్తావా అంటూ, వెంటనే ఆ కేసును వెనుక్కు తీసుకోవాలని పీవో నన్ను గడిచిన మూడు రోజులుగా నువ్వు ఎలా విధులు నిర్వర్తిస్తావో చూస్తానని వేదింపులకు గురిచేస్తుందని, దీంతో అస్వస్థత గురై కిందపడిపోవడంతో నన్ను స్థానిక ఆసుపత్రికి తరలించటంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారని అమె తెలిపారు. వారు మాట్లాడుతూ నీలవేణిపై వేధింపులు ఆపకపోతే అమెపై న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. దీనిపై స్థానిక ఐసీడీఎస్ పీవో సీహెచ్.హైమావతికు వివరణ కోరగా కొత్తపేట2, భావాజీపేట అంగన్వాడీ కేంద్రాలకు సంబందించిన కార్యకర స్త్రీలు విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో మా పై అధికారులు సూచనలు మేరకు వారిని తొలగించామని, అయితే వీరు హైకోర్టుకు ఆశ్రయించి తిరిగి జాయినింగ్ ఉత్తర్వులు తీసుకురావడంతో వారికి విధులోకి తీసుకోవడం జరిగింది. అయితే తమపై వేసిన రిట్ పిటేషన్ ఉపసంహరించుకోవాలని కోరుతూ జిల్లా ప్రాజెక్టు కార్యాలయంకు వీరికి హజరు కావాలని కోరడంతో వీరు నిరాకరించారని అమె తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వీరఘట్టం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 31వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ) కె.విష్ణు మూర్తి గురువారం విలేకరులకు తెలి పారు. శుక్రవారం 11కేవీ కడకెల్ల ఫీడెర్ నందు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వ హణతో పాటు చెట్లు తొలగించుట నిమి త్తం విద్యుత్తు సరఫ రాకు అంతరా యం కలుగుతుందన్నారు. కడకెల్ల ఫీడర్ పరిధి లో పనులు చేయుట వలన నడుకూరు, కిమ్మి, విక్రమపురం, చిట్టి పులివలస, నడ మికెల్ల, కడకెల్ల, కంబర, కంబర వలస గ్రామాలకు విద్యుత్ అంత రాయం కలుగు తుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు తమకు సహ రించాలని ఆయన కోరారు.

**CLASSIFIEDS**

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, Rayavalasa Yamuna W/O Rayavalasa Venkataramana R/O 1-156, Pedda Veedhi, Bodda padu, Srikakulam, Andhra Pradesh-532222 have changed name of my minor son Rayavalasa Jai Saianish aged 11 years to Rayavalasa Anish.
(Ro.No. 27989)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.